ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి  fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 209, పేజీలు : 12 వెల : 8.00

రాష్ట్రానికి ఇఎస్ఐ ఆసుపత్రి త్వరలో... 3లో

180 కి.మీ వేగంతో 'వందేభారత్' ట్రయల్ రన్ 9లో



శనివారం న్యూఢిల్లీలో సుప్రీం కోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్‌తో పదవీ ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## 'సుప్రీం' చీఫ్ జస్టిస్‌గా లలిత్ ప్రమాణం



### 49వ సిజెఐగా నియామకం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** జస్టిస్ ఉమేష్ ఉదయ్ లలిత్ శనివారం 49వ భారతప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేసారు. రాష్ట్రపతిభవన్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనచేత ప్రమాణం చేయించారు. జస్టిస్ లలిత్‌ను తన తదుపరి న్యాయమూర్తిగా ఇప్పటి వరకూ పనిచేసిన చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ ≫2

## గ్రామ సచివాలయ వ్యవస్థలో కొత్త సేవలు



### గ్రామ, వార్డు సచివాలయాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలి

### కలెక్టర్లు, అధికారులు పర్యవేక్షించాలి: సీఎం జగన్

**విజయవాడ, ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం పాలన ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో గ్రామ సచివాలయ వ్యవస్థలో కొత్తగా పలు సేవలను అందు బాటులోకి తీసుకుని వచ్చేదిశలో ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.ఇందులో భాగంగా ప్రతి గ్రామ సచివాలయాన్ని విధిగా సందర్శించి, సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించే దిశలో జిల్లా కలెక్టరు నుంచి క్షేత్ర స్థాయి వరకు ఉద్యోగుల నివేదికలు ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశించారు.ఆ క్రమంలో ఆయన ప్రజా ప్రతినిధులు విధిగా సచివాలయాలను సందర్శించాలని ఆదేశించారు. గ్రామీణ స్వరాజ్యస్థాపన,పేదరిక నిర్మూలన దిశలో అమలు చేస్తున్న ఈ వ్యవస్థ మరింత ఆదర్శనీయంగా మారాలని సీఎం జగన్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేసారు. గ్రామ సచివాలయాల ఉద్యోగులు,గ్రామ,వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.సచివాలయ వ్యవస్థలో ఇప్పటికి అందుబాటులో వున్న 500లకుపైగా పౌరసేవలకు తోడుగా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గ దర్శకాలు జారీ చేసారు.ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు.ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం, లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు.ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు.అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు.అక్కడక్కడ సిబ్బందిలో అలసత్వం చోటుచేసుకుంటున్నట్లు సమాచారాన్ని,కొందరు సిబ బందిపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.పలు ప్రాంతాల్లో గ్రామ వార్డు సచివాలయ వాలంటీరుల పనితీరుపై వస్తున్న ఆరోపణల విషయంలోను అధికారులు స్పందించాలన్నారు.ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక అడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలనా న్నరు.ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు,ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు.అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు.ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీల కమన్నారు. ప్రతి రోజు సచివాలయాల్లో స్పందన ≫2

## పాత పెన్షన్ల కోసం ఆందోళనకు సిద్ధం

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయోజనకరమైన రీతిలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జీపీఎస్)ను అమలులోకి తీసుకుని వస్తామన్న ఏపీ ప్రభుత్వం వాగ్దానంపై ఉద్యోగులు స్పందించడం లేదు. సీఎం జగన్ ఎన్నికల ప్రచారంలోను,పాదయాత్రలోను ఇచ్చిన హామీకి అనుగుణంగా సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకుని రావాలని కోరుతున్నాయి.సెప్టెంబరు1 చలో అసెంబ్లీ,సీఎంవో ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కొన్ని ఉద్యోగ సంఘాలు ఆలోచన చేస్తున్నాయి.ఆ రోజున బ్లాక్‌డేగా పాటించాలని పిలుపును పలు ఉద్యోగుల సంఘాలు ఇచ్చాయి. ప్రస్తుతం అమలులో వున్న కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ≫2

## 60 నైపుణ్యాభివృద్ధి హబ్‌లు

### నిరుద్యోగులకు భారీగా శిక్షణ కార్యక్రమాలు

### ఆయా జిల్లాలలో భవనాల ఎంపిక

**రాజంపేట అర్బన్, ఆగస్టు 27 ప్రభాతవార్త :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాది కల్పించేదిశగా కసరత్తు ప్రారంభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) రాష్ట్రవ్యాప్తంగా 60 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. జిల్లాల వారిగా అందుబాటులో ఉన్న భవనాలను సద్వినియోగం చేసుకొనేందుకు నిర్ణయించి ఇప్పటికే కేంద్రాలను కూడ ఎంపిక చేశారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో పనులు చేపట్టేందుకు నిధులు కూడ కేటాయించారు. ఎంపిక చేసిన కోర్సును బట్టి ఆయా కేంద్రాల్లో పనులు చేపట్టేందుకు జిల్లాల వారిగా నిధులు మంజూరు చేశారు. ఈ పనులను అటు ఎపిఎస్ఎస్‌డిసితో పాటు ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆర్ అండ్ బి అధికారులు ఆయా కేంద్రాలను పరిశీలించి మంజూరు చేసిన నిధులు ఏ మేరకు సరిపోతాయి, సరిపోకపోతే అధనంగా ఏ మేరకు నిధులు అవసరమన్న ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రతిపాదనలు సిద్ధమై ఎపిఎస్ఎస్‌డిసికి చేరినట్లు తెలుస్తోంది. పాలిటెక్నిక్ కళాశాలలు, జూనియర్ కళాశాలల్లో, ప్రభుత్వ ఐటిఐలు జిల్లా స్థాయి ట్రైనింగ్ సెంటర్లలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జూనియర్ సాఫ్ట్‌వేర్ డె వలఫర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్ తదితర కోర్సులను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాల వారిగా స్కిల్‌డెవలప్‌మెంట్ హబ్‌లు ఏర్పాటు చేయనున్న కేంద్రాల వివరాలిలా ఉన్నాయి. ఒక్కో కేంద్రానికి 7.20 లక్షల నుంచి అవసరాన్ని బట్టి 18 లక్షల వరకు ఇప్పటికే నిధులు కేటాయించారు. అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ రంగం సిద్ధం చేసింది. సిఎం సొంత జిల్లాలో కడప జిల్లా స్థాయి ట్రైనింగ్ సెంటర్‌లో 2 కేంద్రాలు, వేముల, అన్నమయ్య జిల్లాలో మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాజంపేట పాలిటెక్నికల్ కళాశాలల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. తిరుపతి జిల్లాలోని ఎస్‌విజిపిటిలో 2 కేంద్రాలు, చంద్రగిరి, తిరుపతిలో 1, వెంకటగిరి 2 కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పలమనేరు, కుప్పం, పుంగనూరులలో, నంద్యాల జిల్లాలో డోన్‌లో 2, నంద్యాల, నందికొట్కూర్, డోన్ ట్రైనింగ్ సెంటర్‌లో మరొకటి ఏర్పాటు చేస్తారు. అలాగే కర్నూలు, ఎమ్మిగనూరు, అనంతపురం జిల్లాలో రాయదుర్గం, అనంతపురం, సత్యసాయి జిల్లాలో హిందూపురం, విశాఖ పట్టణంలో 5 కేంద్రాలు, బీబిలి, పెందుర్తి, గాజువాకలో 1 కేంద్రం, అనకాపల్లి జిల్లాలో లేబాక, నర్సీపట్టణం, శ్రీకాకుళం, ఎచెర్ల, విజయనగరం జిల్లాలో బొబ్బిలి, రాజరాం, విటి అగ్రహారం, చీపురుపల్లె, స్రుంగవరపుకోట, మన్యం జిల్లాలో పార్వతిపురం, జె.ఎల్.పురం, పాలకొండల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. అలాగే విజయవాడ, తెనాలి, చీబ్రోలు, గుంటూరు ఈస్ట్‌లలో కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలులో 2, ఏలూరు జిల్లాలో దెందులూరు, ఏలూరు, చింతలపుడి, న్యూజివీడు, నెల్లూరు జిల్లాలో నెల్లూరు, కందుకూరు, కృష్ణాజిల్లాలో అవనిగడ్డ, గన్నవరం, గుడివాడ, వెస్ట్ గోదావరి జిల్లాలో బీమవరంలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వచ్చే నెలాఖరులోగా ఎంపిక చేసిన కేంద్రాల్లో నిరుద్యోగులకు శిక్షణ ప్రారంభించేదిశగా ఎపిఎస్ఎస్‌డిసి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసింది.



కోర్టు నుంచి బయటకు వస్తున్న వెంగళరావు

## టిడిపి కార్యకర్త వెంగళరావు విడుదల


### పోలీసుల రిమాండ్ వినతికి తిరస్కరణ

**గుంటూరు లీగల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** సీఎం జగన్,ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలు ప్రసారం చేస్తున్నారని ఆరోపిస్తూ అరెస్టుచేసిన టిడిపి సోషల్ మీడియా కార్యకర్త బొబ్బూరి వెంగళరావుకు రిమాండ్ విధించడం వీలు పడదని, అతనిని విడుదల చేయాలని గుంటూరు సిబిసిఐడి కేసుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయాధికారి కె.శ్రుతావింద శనివారం మధ్యాహ్నం ఆదేశించారు.గురువారం అర్ధరాత్రి సిఐడి అధికారులు అతన్ని అరెస్టు చేసి, గుంటూరు సిఐడి రీజనల్ కార్యాలయానికి తరలించి ఆ రోజు రాత్రంతా, శుక్రవారం అర్ధరాత్రి వరకు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. వారి దెబ్బలకు అరికాళ్ళు కమిలి నడవలేని పరిస్థితికి వెంగళరావు చేరుకున్నారు.నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం ఏరుకొల్లుకు చెందిన వెంగళరావు కుటుంబం ప్రకాశంజిల్లా కంభంలో నివాసం ఉంటుంది.టిడిపి కార్యకర్త అయిన ≫2



ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో 'వినాయక వ్రతకల్పం' అందుకోండి

- సర్క్యులేషన్ మేనేజర్



**కరోనా సమాచారం**

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 60.52 కోట్లు |
| మరణాలు-64.86లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 9,520 |
| మరణాలు - 41 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 255 |
| మృతులు -0 |



## జార్ఖండ్‌లో ముదిరిన సంక్షోభం

### ఎమ్మెల్యేలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న సిఎం సోరెన్

**రాంచీ, ఆగస్టు 27:** ఝార్ఖండ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఊగిసలాటలో ఉంది. కుప్పకూలిపోకుండా తదుపరి ప్రభుత్వం ఏర్పాటుకోసం రిసార్టు రాజకీయాలు ఊపందుకున్నాయి. సిఎం శాసనసభ్యత్వంపై అనర్హత వేటుకు గవర్నర్ నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వం కూలకుండా ఉండేందుకు సోరెన్ వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యర్థుల బేరసారాల నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు వారిని ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఎమ్మెల్యేలంతా బ్యాగులు సర్దుకుని సోరేన్ నివాసం చేరుకున్నారు. సంకీర్ణ ఎమ్మెల్యేలు మూడు బస్సుల్లో సోరెన్ ఇంటి నుంచి బయల్దేరారు. వీరిని కుంతీ జిల్లాలోని రిసార్టుకు తరలిస్తున్నట్లు సమాచారం. అక్కడి నుంచి చత్తీస్‌గఢ్ లేదా బెంగాల్‌కు ఎమ్మెల్యేలను పంపించే అవకాశాలున్నట్లు ≫2

## వైఎస్సార్సీలో భగ్గుమన్న వర్గపోరు

### ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ డొక్కా అనుచరుల బాహాబాహీ, పోలీసుల రంగ ప్రవేశం



తాడికొండలో బాహాబాహీకి దిగిన ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ డొక్కా అనుచరులు

**తుళ్లూరు, ఆగస్టు27, ప్రభాతవార్త:** నియోజకవర్గ వైకాపా అదనపు సమన్వయకర్త పదవి తాడికొండ నియోజకవర్గంలో అగ్గిరాజేస్తోంది. వారం క్రితం వైఎస్సార్ సీపీ అదిష్టానం తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్తగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను నియమించింది. అయితే అప్పటినుంచి ఎమ్మెల్యే శ్రీదేవి వర్గీయులు పలు రకాలుగా నిరసనలు చేస్తున్నారు. నియామకం జరిగిన అర్ధరాత్రే ఎమ్మెల్యే శ్రీదేవి ఆమె అనుచరులతో కలిసి గుంటూరుజిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు మేకతోటి సుచరిత ఇంటి వద్ద అర్ధరాత్రి 4 గంటల వరకు నిరసన చేశారు. అప్పటి నుంచి ఎమ్మెల్యే వర్గీయులు నియోజకవర్గంలో నిరసనలు తెలుపుతూ డొక్కాకు వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తున్నారు. మరో వైపు డొక్కా అనచరులు సైతం డొక్కాకు జై కొడుతూ మీడియా సమావేశాలు నిర్వహించారు. గత సోమవారం డొక్కా వెంకటపాలెంలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవితో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. గురువారం ఎమ్మెల్యే శ్రీదేవి వర్గీయులు వైఎస్సార్ సీపీ ముఖ్యనేత, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారు. టీడీపీనుంచి వచ్చిన డొక్కాతో తాము పనిచేయలేమని, 2019లో వైఎస్సార్ సీపీకి ఓటు వేయొద్దని ప్రచారం చేసిన వ్యక్తితో తాము ఇమడలేమని చెప్పారు. పవర్ ఉంటేనే పార్టీలో ఉండే వ్యక్తిత్వం డొక్కాదని సజ్జలకు తెలిపారు.అదనపు సమన్వయకర్త పదవి ఉద్దేశ్యం పార్టీలో గ్రూపులు లేకుండా ≫2

## రూ.5,500 కోట్లు ఖర్చు పెట్టి ఎమ్మెల్యేలను కొంటున్నారు: బిజెపిపై కేజ్రీవాల్ ఆరోపణ 9లో



## రాజీనామాల నడుమ నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** పార్టీకి రాజీనామాచేసి భవిష్యత్తును నిర్దేశించుకుంటున్న నాయకుల సంఖ్య కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకూ పెరుగుతోంది. 50సంవత్సరాలపాటు పార్టీలో కొనసాగిన జమ్ముకాశ్మీర్ సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి గులామ్‌నబీ ఆజాద్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు అన్ని పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఓపక్క రాజీనామాల పర్వం కొనసాగుతున్నా అసమ్మతిగ్రూపు జి23 డిమాండ్‌చేసిన విధంగానే పార్టీ అధినేత్రిసోనియా గాంధీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిర్ణీత తేదీల్లోనే పార్టీ తదుపరి అధ్యక్షుడి నియామకం జరుగుతుందని ఎన్నికద్వారానే జరుగుతుందని సోనియా ప్రకటించారు. ఎన్నికల షెడ్యూలుకు ఆమోదం తెలపడంతోపాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు సోనియా, రాహుల్‌గాంధీలపై తమ పూర్తి విశ్వాసం ≫2

# లలిత్ ప్రమాణం

>> కేంద్రానికి సిఫారసుచేసారు. సీనియారిటీ ప్రకారం ఆయనకే రావాలని రమణ అభిప్రాయపడ్డారు. అయితే జస్టిస్ లలిత్ అతికొద్దికాలం మాత్రమే పదవిలో ఉంటారు. కేవలం 74 రోజులు మాత్రమే ఆయన సర్వీస్‌కాలం మిగిలి ఉంది. నవంబరు 8వ తేదీ ఆయన రిటైర్ అవుతారు. ముందురోజు జస్టిస్ రమణ వీడ్కోలు సభలో లలిత్‌మాట్లాడుతూ తాను మూడు కీలక అంశాలకు ప్రాధాన్యతనిస్తానని, సరళీకృత కేసుల లిస్టింగ్, పారదర్శకతకు ఎక్కువప్రాధాన్యత ఉంటుంద న్నారు. అలాగే అత్యవసర విచారణ చేయాల్సి ఉన్న కేసులనుసుప్రీంకోర్టుల్లోని ఆయా బెంచ్‌లవద్ద స్పష్టంగా స్వేచ్ఛగా తెలియజెప్పేందుకు అనుమతిస్తామని చెప్పారు. అలాగే ఏడాదిపొడవునా ఒక రాజ్యాంగధర్మాసనం కొనసాగేటట్లు చూస్తామని జస్టిస్ లలిత్ హామీ ఇచ్చారు. 2014 ఆగస్టు 13వ తేదీ లలిత్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణం చేసారు. బార్ అసోసియేషన్‌నుంచి నేరుగా సుప్రీం కోర్టుకు పదోన్నతి పొందిన న్యాయమూర్తుల్లో జస్టిస్ లలిత్ రెండో ప్రముఖులు. అంతకుముందు జస్టిస్ ఎస్ఎం సిక్రీ 1971 జనవరిలో 13వ చీఫ్ జస్టిస్‌గా నేరుగా సుప్రీంన్యాయవాదినుంచి న్యాయ మూర్తి అయి ఆ తర్వాత చీఫ్‌జస్టిస్ కాగలిగారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో 1957 నవంబరు తొమ్మిదవ తేదీ జన్మించిన లలిత్ ఆయన తండ్రి యుఆర్ లలిత్‌కూడా బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు న్యాయమూర్తిగా పనిచేసారు. సుప్రీం కోర్టులో సీనియర్ న్యాయవాదిగా వ్యవహరించారు. 1978 3లోనే జస్టిస్ లలిత్ న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 1983 నుంచి 1985వరకూ ఆయన క్రిమినల్‌లాపై మంచి పట్టుసాధించారు. 1986లోనే తన ప్రాక్టీస్‌ను ఢిల్లీకి మార్చారు. 2004 ఏప్రిల్‌లో ఆయనకు సీనియర్ న్యాయవాదిగా సుప్రీం గుర్తింపునిచ్చింది. ఆ తర్వాత సిబిఐకి ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేసారు. 2జిస్పెక్ట్రమ్ కేటాయింపుల కేసులో ఎస్‌పిపిగా వ్యవహరించారు. నవంబరు 8వ తేదీ జస్టిస్ లలిత్ రిటైర్మెంట్ కాగానే తర్వాత సీనియారిటీ ప్రకారం జస్టిస్ డివై చంద్రచూడ్ 50వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులు కావాల్సి ఉంటుంది.

# కొత్త సేవలు

>> కార్యక్రమం నిర్వహించాలన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగపడుతుందన్నారు. గ్రామ సచివాలయంలోనే సబ్ రిజిస్ట్రార్ విధులు కూడా నిర్వహించాల్సి ఉన్నందున అందుకు తగిన విధంగా సన్నాహాలు చేయాలన్నారు. దీనివల్ల ఆ గ్రామ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలందుతాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంటులకు శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత శాఖాపరమైన పరీక్ష నిర్వహించాలన్నారు. ఇందులో క్వాలిఫై అయితేనే వారికి ప్రొబేషనరీ పిరియడ్ పూర్తవుతుంది. ఇందుకోసం ప్రతి 3 నెలలకొక మారు పరీక్ష నిర్వహించేలా చూడాలి విలేజ్ లెవెల్ అగ్రికల్చర్ కమిటీలు కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అగ్రికల్చర్ కమిటీలు ఉన్నందున వాటితో సమన్వయం చేసుకునే వెసులుబాటు వుంటుంది. సిఎం వైఎస్ జగన్ స్పష్టీకరించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పనితీరు వారి బాధ్యతలపై అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం 3.95 లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందన్న అధికారులు, కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు రాష్ట్రాలు కూడా గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థపై ఆరా తీశారని సీఎం జగన్ తెలిపారు. దేశంలో సంచల నాత్మకంగా పేద ప్రజలకు నిర్మిస్తున్న ఇళ్ళ తొలివిడుత పనులు వేగవంతం కావాలన్నారు. కీలకంగా జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులుండాలన్నారు. కాలనీల్లో అంతర్గత వ్యవస్థ, డిజిటల్ లైబ్రరీలతో పాటుగా అందరికి అందుబాటులో మంచినీటి సదుపాయం, విలేజీక్లినిక్‌లు ఉండాలన్నారు. బస్‌బేలు ఉండాల న్నారు. దీనితో పాటుగా ప్రతి కాలనీలో మురుగునీటి వ్యవస్థ, వీధిలైట్లు ఉండాలన్నారు. ఇందుకు సంబంధించిన కార్యచరణ రూపకల్పనలో గ్రామ సచివాలయాల. వార్డు సచివాలయాల సిబ్బంది వ్యవహరించాలన్నారు.



శనివారం బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాను కలుసుకున్న మహిళల మాజీ క్రికెట్ కెప్టెన్ మిథాలిరాజ్

# కమిటీ భేటీ

>> విధేయతను ప్రకటించారు. ఆజాద్ రాజీనామా తర్వాత పార్టీపరంగా జరిగిన తొలి సమావేశంలోనే పార్టీ నేతలు గాంధీ కుటుంబానికి తమ విధేయతను ప్రకటించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవలికాలంలో ఉన్నతస్థాయి నాయకుల రాజీనామాలుపెరిగాయి. ఆజాద్ డిఎన్ఎ 'మోడీపై' అయిందని మరోపక్క రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ కూడా వ్యాఖ్యలుచేసారు. ఆదివారం మధ్యాహ్నం జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం పార్టీపరంగా ఇపుడు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవలికాలంలో పార్టీపరంగాపెరిగిన రాజీనామాలను ఈ సమావేశంలో ప్రస్తావిస్తారని అంచనా. ప్రత్యేకించి ఎన్నికల షెడ్యూలు, పార్టీ తదుపరి అధ్యక్షుడి ఎన్నికపైనే దృష్టి ఉన్నప్పటికీ పార్టీ పరంగా కొనసాగుతున్న పరిణామాలపైనా చర్చించే అవకాశం ఉంది. గత ఏడాది అక్టోబరులోనే కొత్త పార్టీ అధ్యక్షుడి ఎన్నికను ప్రకటించింది. ఆగస్టు 21 లేదా సెప్టెంబరు 20వ తేదీ మధ్యలో ఎన్నిక జరుగుతుందని ప్రకటించింది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహించ తలపెట్టిన భారత్‌జోడో యాత్రదృష్ట్యా అధ్యక్ష ఎన్నిక వాయిదాపడే అవకాశాలు కూడా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో కొందరునేతలు చెపుతున్నారు. కొన్ని రాష్ట్ర యూనిట్లు ఇప్పటికీ ఈ యాత్రపై ఏర్పాట్లుచేయాల్సి ఉన్నందున ఎన్నిక వాయిదా పడుతుందనే చెపుతున్నారు. అలాగే సోనియా గాంధీ విదేశాల్లో వైద్య చెకప్‌లు, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ఆమెతో వెళ్లాల్సి రావడంతో వారు సమావేశంలో వర్చువల్‌గా పాల్గొంటారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ అయితే రాహుల్‌గాంధీ తక్షణమే పార్టీ చీఫ్‌గా తిరిగి రావాలనికోరారు.

పార్టీలోకొనసాగుతున్న అనిశ్చితి పోవాలంటే రాహుల్ బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. అయితే పార్టీ వర్గాలు మాత్రం ఇప్పటికీ రాహుల్ అధ్యక్ష పదవిపై విముఖంగా ఉన్నారని చెపుతున్నారు. మరోపక్క పార్టీసీనియర్‌నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గే కూడా పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని రాహుల్‌పై ఒత్తిడి తెస్తామని ప్రకటించారు. గాంధీ కుటుంబేతరుల పాలనలో పార్టీ మరింత అధ్వాన్నంఅవుతుందని, గాంధీ కుటుంబ ప్రతినిధు లకే అధ్యక్షపదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయ పడుతున్నట్లు పార్టీలోని సీనియర్లు చెపుతున్నారు.

# వెంగళరావు విడుదల

>> వెంగళరావు కొంతకాలంగా ఘర్షణ మీడియా పేరుతో యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, తప్పిదాలను బయటపెడుతుండడంతో సిఐడి అధి కారులు కన్నేశారు. అయితే అతని ఆచూకి వారికి దొరకలేదు. ఈ క్రమంలో కుప్పంలో చంద్రబాబుపై వైసీపీ కార్యకర్తల దాడిని నిరసిస్తూ గురువారం మంగళగిరిలోని డిజిపి కార్యాలయం ఎదుట టిడిపి శ్రేణులు జరిపిన ధర్నాలో వెంగళరావు పాల్గొన్నారు. సిఐడి అధికారులు ఆరోజంతా వెంగళరావు కదలికలపై నిఘా ఉంచారు. వెంగళరావు హైదరాబాద్ వెళుతుండగా కోదాడ సమీపంలో అదుపులోనికి తీసుకొని గుంటూరు లోని కార్యాలయానికి తరలించారు. విషయం తెలుసుకొని టిడిపి కార్యకర్తలు సిఐడి కార్యాలయానికి చేరుకున్నారు. వెంగళరావును కలిసేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదు, నిరసనగా వారు ధర్నా నిర్వహించగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యాలయంలో వెంగళరావును కలుసుకునేందుకు టిడిపి లీగల్ సెల్ నాయకులు శ్రీరామ్ రాజీవ్ ఆనంద్, చుక్కపల్లి రమేష్‌లను పోలీసులు అనుమతించారు. వారికి ఆయన రాత్రంతా కొట్టిన విషయాన్ని చెప్పి కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరిచేందుకు వైద్య పరీక్షల నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ కలిసిన టిడిపి నాయకులకు తనకు అయిన గాయాలను చూపించారు. నడవలేక పోతున్న వెంగళరావును స్ట్రెక్చర్‌పై తీసుకెళ్ళాలని టిడిపి నాయకులు పట్టుబట్టినా, పోలీసులు నిరాకరించి నడిపించుకొని తీసుకెళ్ళారు. వైద్య పరీక్షల అనంతరం తిరిగి సిఐడి కార్యాలయానికి తీసుకెళ్ళారు. కొట్టిన విషయం బయటకు చెప్పవద్దు అని గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చి... శుక్రవారం అర్ధరాత్రి దాటాక సిఐడి కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పెట్టారు. ఈ నెల 25న తాడేపల్లికి చెందిన గాండ్లపర్తి భరత్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 153(ఎ) 505(2), 506, 386, 120(బి), సెక్షన్ 67(ఎ), ఐటి యాక్టు 2000సెక్షన్ల కింద కేసు నమోదుచేసినట్లు సిఐడి అధికారులు తెలిపారు. సిఐటి అధికారులు తనను వేధించినట్లు జడ్జి ఎదుట వెంగళరావు విలపించారు. శుక్రవారం రాత్రి జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరులోని సిఐడి కోర్టు న్యాయాధికారి శ్రుతావింద వద్ద హాజరు పరిచారు. సిఐడి అధికారులు తనను కొట్టారంటూ వారి కస్టడిలో జరిగిన అంశాలను జడ్జికి వివరించారు. కొట్టినట్లు జడ్జికి విషయం చెబితే రెండేళ్ళ కొడుకును చంపేస్తామని బెదిరించారని వాపోయారు. నిన్ను ఏలా కొట్టారని జడ్జి ప్రశ్నించగా, రెండు చేతులు పైకి కట్టేసి చేతిమధ్యలో కర్రపెట్టి అరికాళ్ళపై కొట్టారని, బల్లమీద పడుకోబెట్టి నడుంపై కూర్చొని కాళ్ళు పైకెత్తి కొట్టారన్నారు. కర్ర తీసుకొని వృషణాల్లో పొడిచే ప్రయత్నం చేశారని వెంగళరావు వాపోయారు. రాత్రి 10గంటల నుంచి 10.40గంటల వరకు జడ్జి వెంగళరావును విచారించి స్టేట్‌మెంట్ రికార్డుచేశారు. అనంతరం మెడికల్ ఎగ్జామినేషన్‌కు ఆదేశించారు. వెంగళరావును సిఐడి పోలీసులు అక్కడి నుంచి జీజిహెచ్‌కు తరలించారు.

**ఎటువంటి పరీక్షలు చేయలేదు:** పరీక్షల అనంతరం శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు మరోసారి న్యాయాధికారి శ్రుతావింద వద్ద సిఐడి పోలీసులు వెంగళరావును రిమాండ్‌కోసం హాజరుపరిచారు. ఈ సందర్భంగా వెంగళరావును న్యాయాధికారి ప్రశ్నించగా, తనకు ఆస్పత్రిలో ఎటువంటి పరీక్షలు చేయలేదని, ట్రీట్‌మెంట్ ఇవ్వలేదని, ఆర్థోపెడిక్స్ జూనియర్ వైద్యాధికారి వద్ద పోలీసులు ఏదోచెప్పటంతో, తనను అక్కడ నుండి పంపించి వేశారని తెలిపారు. రాత్రంతా నిద్ర పోనివ్వకుండా వంద కేసులు పెడతామని హెచ్చరిస్తూ బెదిరించారని వెంగళరావు ఆరోపించారు. అనంతరం చట్టప్రకారం వెంగళరావుకు ఎటువంటి రిమాండ్ విధించే అవకాశం లేదని విజయవాడకు చెందిన సీనియర్ న్యాయవాది చుక్కపల్లి భాను ప్రసాద్‌తోపాటు, గుంటూరు న్యాయవాదులు కావూరి గోపినాథ్, సరిపూడి నాగేశ్వరరావు, శ్రీరామ్ రాజీవ్ ఆనంద్‌లు పలు తీర్పులను ప్రస్తావిస్తూ తమ వాదనలు వినిపించారు. పరిశీలించిన న్యాయాధికారి శ్రుతావింద ఈ కేసులో రిమాండ్ విధించే అవకాశం లేదని, వెంగళరావును విడుదల చేయాలని, పోలీసులు కోరిన పక్షంలో వారి ఎదుట వెంగళరావు హాజరు కావాలని తీర్పు చెబుతూ విడుదలకు ఆదేశించారు.

**ఫోన్ చేసిన చంద్రబాబు:** వెంగళరావు రిమాండ్ నిరాకరణ అనంతరం బయటకు వచ్చిన నేపథ్యంలో మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్‌చేసి పరామర్శించారు. వెంగళరావుతో మాట్లాడుతూ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, చట్టాలు బాగా పనిచేస్తున్నాయని, న్యాయం తప్పక గెలుస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఉద్యోగులు బానిసలుగా ఉండరాదని, ప్రభుత్వాలు మారినప్పటికీ వారు ఉద్యోగులుగా కొనాసాగాల్సి ఉంటుందని గుర్తుచేశారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిని చిట్టిబాబు, నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, రావిపాటి సాయికృష్ణ, పిల్లి మాణిక్యం, వేములకొండ శ్రీనివాస్, మాజీ జెడ్పిటీసీ దామా మహేష్ తదితరులు వెంగళరావుకు బాసటగా నిలిచారు.

# వైఎస్సార్సీలో భగ్గుమన్న వర్గపోరు

>>పార్టీని బలోపేతం చేయడం కోసమని సజ్జల తెలిపారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని సజ్జలతెలిపినట్టుపార్టీనేతలు తెలిపారు.

**ఇరువర్గాల బాహాబాహీ, పోటాపోటీగా ర్యాలీలు**

శనివారం ఎమ్మెల్యే శ్రీదేవి వర్గం తాడికొండలో డొక్కాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీకి సిద్ధమయ్యారు. ఇంతలో డొక్కా వర్గీయులు అక్కడకు చేరుకుని వారు కూడ ఎమ్మెల్యే శ్రీదేవికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఒకానొక సమయంలో ఇరువర్గాలు తొడలు కొడుతూ, పరస్పర దూషణలు చేసుకొని దాడులు చేసుకునే పరిస్థితి వచ్చింది. ఇంతలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెల్లాచెదురు చేసి పరిస్థితిని సద్దుమణిగించారు. అయితే అదనపు సమన్వయకర్త పదవి నియామకం జరినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యే శ్రీదేవి మీడియా ముందుకు వచ్చి నోరుమెదపలేదు. మరి అదిష్టానం కలుగజేసుకుని తాడికొండలో వర్గ పోరుకు ఎలా ఫుల్‌స్టాప్ పెడుతుందో?. ఇరు వర్గాలను శాంతింపజేసేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# పాత పెన్షన్ల కోసం ఆందోళనకు సిద్ధం

>> కోరుతున్నాయి. దీనిపై తాజాగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నాయకులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేం ద్రనాధ్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ చర్చలు జరిపారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామని తమ ప్రభుత్వ వాగ్దానం చేసిన మాట వాస్తవమేనని వారు ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, ఇతర సమస్యలు కారణంగా ఓపీఎస్‌కు ప్రత్యామ్నయం ఆలోచించాలని సూచన చేసాయి. ఓపీఎస్ అమలుకు కేంద్ర నిబంధనలు అడ్డంకిగా ఉన్నాయని తెలిపారు. ఈ నిబంధనల వలన అది సాధ్యం కావడం లేదన్నారు. అందువలన జీపీఎస్ అమలులోకి తీసుకుని వస్తామని వెల్లడించారు. ఇది ప్రభుత్వ పరమైన ప్రత్యామ్నయమని వివరించారు. ఈ విధానం వద్దంటే ఓపీఎస్‌లో సవరణలు చెప్పాలని మంత్రులు ఉద్యోగులను కోరినట్లు సమాచారం. కేంద్రం నుంచి నిధుల పరంగా ఎదురయ్యే ఇబ్బందుల దృష్ట్యా ఓపీఎస్‌కు బదులుగా జీపీఎస్‌ను ప్రతిపాధిస్తున్నామని మంత్రులు తెలిపారు. ఇది ఉద్యోగులకు అత్యంత ప్రయోజనకరమని సర్దిచెప్పే ప్రయత్నం చేసారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వారు తెలిపారు. అయితే ప్రభుత్వ ఉద్యోగసంఘాలు జీపీఎస్‌ను అంగీకరించడం లేదు. ఎటువంటి మార్పులు లేకుండా ఓటీఎస్‌ను అమలు చేయాలని వారు కోరుతున్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని నమ్మకంగా చెప్పి మోసగించడం సరికాదని ఉద్యోగులు మంత్రులతో వాదించారు. దీనిపై తాము వెనక్కితగ్గమని తెల్చిచెప్పారు. ఈ అంశంపై ఆందోళన తలపెట్టాలని నిర్ణయించుకున్నారు. జీపీఎస్ పేరిట తమను చర్చలకు పిలిచి ఇబ్బంది పెట్టడం సరికాదంటున్నారు. గత ఆరు నెలలుగా సీపీఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన కంట్రిబ్యూషన్‌ను చెల్లించకపోవడం పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబరు1న కచ్చితంగా ఆందోళనచేసి తీరు తామని ఉద్యోగసంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

# జార్ఖండ్‌లో ముదిరిన సంక్షోభం

>> తెలుస్తున్నది. 81 మంది సభ్యులున్న ఝార్ఖండ్ అసెంబ్లీలో సోరెన్ సర్కారుకు 49 మంది సంఖ్యాబలం ఉంది. సంకీర్ణ ప్రభుత్వంలో 30 మంది ఎమ్మెల్యేలతో ఝార్ఖండ్ ముక్తి మోర్చా అతిపెద్ద పార్టీగా ఉండగా కాంగ్రెస్‌కు 18 మంది, ఆర్జేడికీ ఒక ఎమ్మెల్యే ఉన్నారు. బిజెపికి 26 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒకవేళ సోరేన్‌పై అనర్హత వేటు పడితే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. అయితే మధ్యంతర ఎన్నికలు పెట్టాలని బిజెపి నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సంకీర్ణ ప్రభుత్వం ఎమ్మెల్యేలను కాపాడుకునే పనిలో పడింది. సిఎంగా ఉంటూ గనుల లీజును సోరెన్ తనకు తానే కేటాయించుకోవడం, తన సన్నిహితులు, తన భార్యపేరిట గనులు లీజును కేటాయించిన విధానం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఇది ప్రజాప్రాతినిథ్య చట్టంలోని సెక్షన్ 9ఎకు విరుద్ధమంటూ ప్రతిపక్ష బిజెపి రాజ్‌భవన్‌కు ఫిర్యాదు చేసింది.

దీనిపై గవర్నర్ రమేష్‌బైస్ ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని కోరారు. ఇసి కూడా తన అభిప్రాయాన్ని గవర్నర్‌కు పంపింది. దీనిపై గవర్నర్ శనివారం నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రస్తుతం వైద్యపరీక్షలనిమిత్తం ఎయిమ్స్‌లో ఉన్న బైస్ రాగానే పరిశీలన చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎన్నికల సంఘం అభిప్రాయం సిఫారసులు కూడా రాజ్‌భవన్‌కు చేరడంతో ఇకసోరెన్ రాజీనామా అయినా చేయాలని లేదా అనర్హత వేటు ఎదుర్కోనాలని చెపుతున్నారు. అయితే సోరెన్ ఏపరిస్థితిని అయినాసరే ఎదుర్కోనేందుకు సిద్ధం అవుతున్నారు. మధ్యంతర ఎన్నికలు లేదా కేబినెట్‌ను రద్దుచేసి తాను రాజీనామాచేసి మళ్లీ ఎన్నికల్లో పోటీచేయడం, లేదా తన వారసుడు మరొకరిని సిఎంగా ఎంపికచేసి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటుచేయడం ఈ రెండింటిపైనా ఆయన ఆసక్తిచూపిస్తున్నారు. ఇందుకు సంబంధించి రాజ్యాంగనిపుణులతోకూడా సంప్రదింపులు జరుపుతున్నారు. మరోపక్క న్యాయపరంగా ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా ప్రముఖ న్యాయవాదులతోకూడా సంప్రదింపులు జరుపుతున్నారు. శనివారం రాత్రి కూడా ముఖ్య మంత్రి సోరెన్ తన నివాసంలో మరోసారి లెజిస్లేచర్‌పార్టీ సమావేశం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి అవినాష్ పాండే కూడా రాంచికి చేరుకున్నారు. మొత్తం ఎమ్మెల్యేలంతా కూడా సిఎం అధికార నివాసంలో చేరి అక్కడ కీలక చర్చలుజరిపిన అనంతరమే మూడు బస్సుల్లో బయలుదేరి వెళ్లినట్లు బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.



శనివారం హైదరాబాద్‌లో నడ్డాతో భేటీ అయిన నటుడు నితిన్. చిత్రంలో లక్ష్మణ్ ఉన్నారు

## వారం - వర్జ్యం

**28-8-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
పాడ్యమి మ.1-34; పుబ్బ రా.10-02
శేష వర్జ్యం ఉ.6-44;
తిరిగి వర్జ్యం తె.5-32 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వాహన యోగం.

**సింహం:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. ప్రముఖులతో పరిచయం.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి. గృహ యోగం.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. చిరు వ్యాపారులకు లాభం.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. వృధా ఖర్చులుంటాయి.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచన. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:27/08/22

| DAY - SINGAM SERIES Dr No:149 | DAY - KUIL SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 636478 | 1st Prize Rs.100000/- 245791 |
| 2nd Prize Rs.7000/- 93448 | 2nd Prize Rs.7000/- 07088 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01654 02026 11481 13995 21100 | 10854 22384 28382 38636 42820 |
| 26570 54371 70829 76215 90287 | 54308 54711 90354 91462 94918 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0226 2314 2410 2482 3517 5953 7889 | 1459 1599 2262 2525 3158 5012 7912 |
| 8296 8346 9020 | 8351 8576 9239 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1753 2948 4631 5478 7553 7663 7682 | 0425 2876 4343 4934 5718 5763 7291 |
| 8443 8843 8948 | 7331 8621 8926 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1787 3255 4821 6158 7106 8738 | 0142 1759 3300 4632 5784 7241 8746 |
| 0047 1863 3544 4830 6255 7117 8768 | 0184 1851 3340 4653 6003 7272 8915 |
| 0158 2247 3597 4874 6299 7185 9112 | 0185 1876 3342 4684 6167 7277 9100 |
| 0316 2274 3827 4969 6309 7413 9330 | 0233 1916 3432 4703 6268 7394 9211 |
| 0536 2447 3841 4974 6357 7439 9544 | 0235 1943 3475 4942 6310 7561 9221 |
| 0637 2496 3869 5131 6539 7547 9552 | 0406 2123 3476 4969 6366 7698 9362 |
| 0884 2599 4024 5133 6575 7662 9576 | 0471 2125 3600 4991 6414 7777 9423 |
| 0966 2604 4061 5227 6676 7923 9733 | 0766 2226 3734 5024 6422 7810 9424 |
| 1254 2632 4316 5558 6781 8040 9893 | 0841 2379 4003 5109 6453 7910 9598 |
| 1319 2749 4345 5591 6833 8249 9944 | 0872 2453 4014 5224 6706 8286 9885 |
| 1498 2870 4366 5620 6850 8299 | 0999 2593 4119 5326 6811 8323 |
| 1507 2927 4517 5647 6917 8320 | 1043 2676 4270 5358 6940 8509 |
| 1616 3078 4524 5681 6929 8453 | 1402 3043 4293 5446 7049 8534 |
| 1641 3134 4545 5785 7005 8676 | 1499 3146 4319 5456 7136 8602 |
| 1742 3163 4645 5939 7089 8723 | 1573 3169 4398 5616 7147 8612 |

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:27/08/22

| DAY - ROSA SERIES Dr No:149 | DAY - DEER SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 351280 | 1st Prize Rs.100000/- 583269 |
| 2nd Prize Rs.7000/- 31640 | 2nd Prize Rs.7000/- 21088 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09588 14312 14792 20259 28415 | 14038 17798 18633 19445 37700 |
| 40827 41831 43970 83277 83373 | 40898 42105 46940 60461 73793 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0531 1100 1367 2903 3462 5087 5190 | 0278 0532 1097 2476 3709 5104 5686 |
| 5429 6593 8927 | 6228 8038 8837 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1375 1616 2747 2875 4987 5209 5231 | 0258 1162 1447 2379 2620 4201 4338 |
| 6824 7736 8286 | 6889 7685 9590 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1817 3053 3715 4802 6485 8461 | 0119 1334 3286 4832 6356 7837 9008 |
| 0142 1942 3129 3800 4843 6608 8570 | 0196 1342 3385 4882 6461 7853 9245 |
| 0328 2028 3131 3900 4886 6617 8795 | 0373 1438 3494 5017 6554 7903 9284 |
| 0373 2049 3366 3998 4963 6645 8843 | 0377 1849 3676 5063 6663 8100 9644 |
| 0539 2171 3372 4022 5413 6746 8869 | 0405 1987 3721 5294 6768 8267 9672 |
| 0591 2270 3387 4121 5480 7065 9100 | 0413 1997 3764 5431 6839 8305 9722 |
| 0643 2394 3393 4174 5494 7104 9204 | 0525 2020 3792 5523 6852 8461 9805 |
| 0708 2513 3396 4406 5661 7226 9349 | 0794 2150 3817 5822 6865 8476 9877 |
| 0808 2583 3436 4447 5725 7486 9553 | 0839 2223 4028 5861 6874 8533 9937 |
| 1040 2769 3485 4518 5763 7685 9874 | 0855 2470 4053 5925 7266 8623 9954 |
| 1185 2770 3491 4552 5867 7993 | 0932 2966 4152 6047 7392 8677 |
| 1551 2832 3572 4590 6116 8172 | 1034 3006 4216 6123 7436 8679 |
| 1638 2925 3591 4751 6186 8260 | 1141 3083 4228 6220 7459 8784 |
| 1652 2962 3642 4776 6249 8266 | 1170 3118 4438 6325 7572 8901 |
| 1676 2972 3666 4789 6480 8349 | 1277 3250 4734 6345 7660 8971 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:27/08/22

| DAY - THANGAM SERIES Dr No:149 | DAY - VAIRAM SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.100000/- 123560 | 1st Prize Rs.50000/- 927353 |
| 2nd Prize Rs.7000/- 31137 | 2nd Prize Rs.7000/- 03801 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10756 26821 29302 31504 37575 | 04173 26551 42389 64586 73957 |
| 41405 47236 52911 99307 99963 | 75774 81485 92498 94597 96128 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3192 3669 4344 4849 6871 8546 8826 | 2179 3928 5292 5645 6068 6824 7066 |
| 8951 9275 9773 | 7086 7202 9709 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0525 0589 1465 1519 3736 4707 5242 | 0634 1333 3776 4172 4524 5873 5913 |
| 5698 6727 7721 | 7217 7657 8488 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0097 1337 3577 4610 5715 7525 8839 | 0018 1871 3417 5025 6911 8306 9076 |
| 0204 1416 3642 4640 5817 7551 9147 | 0232 1949 3610 5082 6990 8348 9222 |
| 0289 1655 3666 4730 5840 7566 9216 | 0349 2273 3693 5225 7015 8393 9268 |
| 0443 1728 3718 4759 5903 7946 9358 | 0451 2357 3749 5305 7062 8532 9313 |
| 0613 1889 3739 4796 5989 7970 9662 | 0834 2386 3884 5336 7109 8555 9450 |
| 0664 1977 3745 4901 6081 7991 9663 | 0902 2643 4044 5401 7179 8619 9598 |
| 0743 2003 3833 4968 6135 8065 9670 | 0931 2763 4075 5542 7360 8641 9612 |
| 0821 2061 3920 5011 6318 8133 9780 | 1014 3002 4423 5843 7495 8654 9688 |
| 0888 2417 4103 5046 6471 8335 9955 | 1087 3063 4509 5887 8038 8656 9773 |
| 0934 2607 4189 5224 6576 8458 9966 | 1260 3085 4568 5978 8089 8662 9823 |
| 1085 2646 4317 5246 6611 8493 | 1437 3112 4570 6061 8147 8773 |
| 1088 2652 4346 5481 6898 8533 | 1696 3266 4745 6189 8185 8920 |
| 1122 3037 4350 5553 7009 8690 | 1814 3268 4764 6277 8191 8987 |
| 1215 3280 4359 5683 7080 8773 | 1820 3346 4927 6420 8262 9012 |
| 1324 3290 4367 5699 7130 8808 | 1868 3390 4947 6827 8278 9039 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:27/08/22

| DAY - NALLANERAM SERIES Dr No:149 | DAY - MANI SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 791448 | 1st Prize Rs.50000/- 613793 |
| 2nd Prize Rs.7000/- 80237 | 2nd Prize Rs.7000/- 96674 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07947 10100 15938 27707 35301 | 05459 10719 26590 27221 38916 |
| 36199 37367 57359 86105 98093 | 55100 66749 75276 89485 97971 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0975 2040 4293 4597 5763 6558 8480 | 1363 1809 2843 2980 5340 7679 8496 |
| 9283 9937 9961 | 9431 9763 9991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2046 2400 3262 3391 3641 4821 5440 | 0907 1259 1774 3308 3613 6094 6373 |
| 6870 6890 8694 | 6706 6876 9372 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0347 1870 3481 4933 6418 8011 9607 | 0019 1532 3021 4251 6267 7420 8655 |
| 0463 1871 3549 5081 6544 8147 9637 | 0391 1593 3026 4337 6290 7520 8749 |
| 0497 2163 3579 5124 6666 8274 9679 | 0432 1622 3126 4550 6336 7525 8919 |
| 0498 2227 3635 5196 6834 8612 9745 | 0457 1855 3136 4661 6374 7647 8930 |
| 0655 2281 3787 5236 6840 8628 9760 | 0608 1875 3188 4689 6562 7649 9139 |
| 0697 2447 3941 5242 7021 8734 9861 | 0638 1897 3333 4771 6625 7672 9450 |
| 0788 2549 3983 5248 7043 8841 9871 | 0753 2049 3484 4824 6703 7682 9663 |
| 1014 2591 4151 5370 7112 8892 9966 | 0805 2322 3606 5128 6869 7700 9812 |
| 1024 2630 4168 5650 7238 8922 9986 | 0811 2460 3660 5243 6870 7840 9896 |
| 1272 2738 4316 5704 7432 8982 9996 | 0826 2647 3739 5478 6887 7900 9992 |
| 1276 2834 4484 5754 7619 9049 | 1017 2737 3806 5486 6932 7953 |
| 1490 2914 4515 5931 7681 9328 | 1226 2865 3974 5654 7064 8330 |
| 1497 2951 4536 5949 7696 9338 | 1269 2932 4086 5875 7150 8542 |
| 1684 3094 4580 6226 7807 9486 | 1431 2979 4154 6060 7219 8559 |
| 1852 3465 4585 6329 7962 9589 | 1480 3018 4171 6175 7300 8642 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:27/08/22

| DAY - KUMARAN SERIES Dr No:149 | DAY - VISHNU SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.50000/- 147297 | 1st Prize Rs.50000/- 838835 |
| 2nd Prize Rs.7000/- 33688 | 2nd Prize Rs.7000/- 56273 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04243 42654 50567 56573 59003 | 10990 17042 19959 39534 48697 |
| 60313 66867 67477 78804 93708 | 50773 56310 67760 90936 93090 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1893 2173 2949 3173 4842 5893 6530 | 0432 1921 2523 4243 5556 6126 6535 |
| 6554 6775 7029 | 6683 7185 8057 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1038 3282 3779 6473 7282 7545 7771 | 2050 3721 4920 4998 5358 6527 7426 |
| 7794 9349 9395 | 7608 9734 9819 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 0812 2416 3400 5481 7642 8740 | 0255 1447 2868 4074 5030 6896 8243 |
| 0063 0918 2446 3561 5491 7648 8755 | 0372 1799 2873 4159 5049 7078 8482 |
| 0121 0940 2574 3875 5546 7707 8814 | 0518 1853 2953 4288 5381 7133 8545 |
| 0170 1086 2742 4132 5616 7897 8843 | 0551 1886 3060 4309 5491 7268 8714 |
| 0196 1196 2828 4163 5718 7951 8887 | 0674 1914 3088 4325 5626 7286 8844 |
| 0236 1299 2895 4172 5912 7962 8989 | 0687 1967 3308 4333 5688 7360 8962 |
| 0326 1341 2915 4224 5995 8255 9282 | 0859 1994 3407 4437 5728 7471 9178 |
| 0348 1496 2942 4318 6086 8436 9541 | 0863 2035 3416 4485 5956 7718 9517 |
| 0467 1649 3010 4363 6180 8460 9685 | 0885 2178 3425 4763 6114 7779 9726 |
| 0502 1740 3029 4546 6702 8463 9806 | 0973 2258 3451 4772 6233 7854 9747 |
| 0542 1780 3055 4708 7092 8475 | 0987 2402 3502 4854 6412 7877 |
| 0625 1838 3189 4777 7215 8550 | 1097 2480 3665 4883 6597 7987 |
| 0713 1989 3237 4984 7300 8554 | 1308 2661 3774 4890 6624 8147 |
| 0785 2303 3351 5032 7542 8568 | 1368 2701 3838 4918 6637 8208 |
| 0802 2312 3392 5033 7581 8623 | 1416 2719 3936 4996 6814 8233 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:27/08/22

| SWARNALAXMI SERIES Dr No:149 | DAY - LION SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 657224 | 1st Prize Rs.50000/- 256329 |
| 2nd Prize Rs.7000/- 35956 | 2nd Prize Rs.7000/- 67256 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13382 24686 35424 46662 57121 | 12603 23231 23960 34549 45735 |
| 68134 68895 79973 81806 92535 | 56515 67791 78486 89407 91552 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0028 0826 1130 2599 5068 5902 7063 | 0126 1135 1292 3386 4139 5409 5414 |
| 9559 9849 9931 | 6569 6891 8026 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0237 1689 2954 3575 5787 7189 7577 | 0835 2199 2996 3920 5734 5744 6258 |
| 8370 9642 9661 | 7242 7374 8374 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1939 3415 5101 6777 7822 9063 | 0038 0739 2388 3909 5661 7194 8637 |
| 0206 1952 3746 5315 6940 7849 9188 | 0069 0768 2522 3923 5807 7265 8662 |
| 0378 2007 3788 5521 7138 7858 9193 | 0071 1033 2540 4252 5883 7321 8720 |
| 0409 2227 4006 5586 7174 8133 9273 | 0288 1206 2617 4434 5944 7379 8934 |
| 1051 2324 4049 5783 7235 8155 9334 | 0296 1258 2776 4558 5952 7604 9047 |
| 1144 2347 4207 5908 7253 8242 9465 | 0324 1352 2924 4691 5962 7704 9436 |
| 1274 2388 4333 6005 7304 8295 9503 | 0369 1518 2931 4758 5988 7724 9558 |
| 1344 2415 4740 6012 7338 8338 9561 | 0376 1583 3004 4767 6464 7733 9681 |
| 1392 2520 4751 6203 7440 8390 9678 | 0404 1722 3482 4836 6544 8123 9686 |
| 1431 2582 4804 6206 7467 8580 9925 | 0410 1776 3523 4863 6550 8138 9696 |
| 1484 2808 4912 6394 7563 8680 | 0449 1837 3535 4945 6682 8150 |
| 1489 3062 4915 6563 7576 8689 | 0467 1933 3566 5029 6895 8239 |
| 1530 3147 4955 6644 7644 8741 | 0543 2110 3631 5276 6963 8477 |
| 1640 3386 4998 6727 7782 8841 | 0639 2221 3719 5545 7065 8577 |
| 1742 3398 5067 6770 7796 9001 | 0666 2261 3827 5550 7158 8621 |



## భక్తుల మధ్య భగవంతుని బ్రహ్మోత్సవాలు

### సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వరకు వాహనసేవలు

**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** సరిగ్గా నెలరోజులకు ఏడుకొండల్లో కన్నులపండువగా మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది భక్తుల మధ్య జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. గత రెండేళ్ళు కరోనా వైరస్ కారణంగా ఆలయంలోపల ఏకాంతంగా బ్రహ్మోత్సవాల వాహనసేవలు జరిపించిన టిటిడి పెద్దలు ఈ ఏడాది అందుకు భిన్నంగా భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహించనుంది. ఇందుకు బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారు చేసింది. రానున్న నెలరోజుల్లో జరిగే పండుగవాతావరణంలో తొమ్మిదిరోజులపాటు స్వామివారి వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించనుండటం,అశేష సంఖ్యలో విచ్చేయనున్న శ్రీవారి భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాలు కల్పించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజుల వాహనసేవలు, సామాన్యభక్తులకు మూలవిరాట్టు దర్శనం తదితర ఏర్పాట్లపై స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ ఏడాది వాహనసేవలు వేళలు కూడా మార్పుచేశారు. ఉదయం జరిగే స్వామివారి వాహనసేవలు ఉదయం 8గంటలకే మొదలుకానున్నాయి. రాత్రి వాహనసేవలు 7గంటలకే ప్రారంభమవుతాయి. ఈ సమయం వేళల్లో మార్పు భక్తులకు వీలుగా నిర్ణయించారు. రెండేళ్ల తరువాత మాఢవీధుల్లో వాహనసేవలు ప్రదక్షణ జరగనుండటంతో ఈ ఏడాది పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేయడం జరిగింది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ ఈ ఏడాది అక్టోబర్ 1వతేదీ పెరటాసిమాసం(తిరుమల శనివారాలు)మూడవ శనివారం జరగనుందని, భక్తులు అశేషసంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టేలా అధికారయంత్రాంగం నిమగ్నమైంది. బ్రహ్మోత్సవాల్లో తొలివాహనంగా పెద్దశేషవాహనం, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణరథం, 3వతేదీ రథోత్సవం, 5న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఆరంభానికి ముందు సెప్టెంబర్ 26న అంకురార్పణ, 27వతేదీ సాయంత్రం ధ్వజారోహణంతో శ్రీకారం చుడతారు.

## విజయం సాధించేవరకు విశ్రమించొద్దు

### శ్రీవారి దయతో 16 యేళ్ల తరువాత పతకంతో దేశానికి వచ్చా: తిరుపతిలో హాకీ క్రీడాకారిణి రజని



**తిరుపతి, ఆగస్టు 27 ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు తమకిష్టమైన ఏ రంగంలోఅయినా లక్ష్యాన్ని నిర్ధేశించుకుని విజయం సాధించే వరకు విరామం ఇవ్వరాదని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని విద్యార్థినులకు పిలుపు నిచ్చారు. టిటిడి విద్యా సంస్థల క్రీడా సలహా దారులుగా నియమితులైన ఆమె శనివారం సాయంత్రం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కుమారి రజని శ్రీప ద్మావతి మహిళ డిగ్రీ,పిజి కళాశాల విద్యా ర్థినులతో మాట్లాడుతూ తాను తిరుపతిలోనే చదివి నిరంతర శ్రమతో అనేక పరాజయాల నడుమ అంతర్జాతీయ క్రీడాకారిణిగా విజ యం సాధించానని చెప్పారు. తన జీవిత అనుభవాలను విద్యార్థినులకు వివరించారు. శ్రీవేంకటేశ్వరస్వామి దయతో తాను ఈ రోజు ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగం ఏదైనా అందులో వెంటనే ఫలితాలు రాకపోవచ్చుననే విషయం గుర్తించాలన్నారు. జీవితంలో సమస్యలు ఎన్ని వచ్చినా వెనుకంజవేయకుండా లక్ష్యసాధన దిశగా దూసుకుపోవాలని ఆమె పిలుపు నిచ్చారు. ముఖ్యంగా మహిళలు మానసికంగా అత్యంత ధైర్యంగా ఉండి సమస్యలను ఎదు రించాలని అన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, పాఠశాల దశలో పిఈటి తనకు హాకీని పరిచయం చేశారని, ఆమె తన పాఠశాల స్మృతులను విద్యార్థి నుల కు వివరించారు. 2008లోనే తాను ఇండి యన్ హాకీ క్యాంప్‌కు ఎంపికైనప్పటికీ ఆడే అవకాశం దక్కలేదని చెప్పారు. భాషా పరమైన ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటి గురిం చి ఆలోచనచేయకుండా తాను లక్ష్య సాధన దిశగా నిరంతరం శ్రమ చేశానన్నారు. 2009 లో భారత హాకీ జట్టుకు ఎంపికై, అంతర్జా తీయ స్థాయిలో తొలిసారి న్యూజిలాండ్‌లో తాను ఆడానని తెలిపారు. ఆంధ్ర నుంచి చరిత్ర సృష్టించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాలన్న తన పట్టుదలే తనను ఈ రోజు ఈ స్థాయికి చేర్చగలిగిందని గర్వంగా తెలి పారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ లక్ష్యసాధనకోసం చివరి నిమిషం దాకా పోరాడాలని సూచిం చారు. 2022 కామన్వెల్త్ క్రీడల్లో హాకీలో పతకం సాధించాలనుకున్న తన కోరిక నెరవేరి 16 సంవత్సరాల తరువాత భారతదేశానికి పతకంతో తిరిగి వచ్చానని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి తనను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, ఆయన నేతృత్వంలో క్రీడారంగం మరింత అభివృద్ధి చెందగలదని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహదేవమ్మ ఆధ్వర్యంలో అధ్యా పకులు విద్యుల్లత, భువనేశ్వరి, ఉష, ఉమా రాణి క్రీడాకారిణి రజనిని ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులూ..అనుభవ జ్ఞానాన్ని ఆర్జించండి

### శ్రీసిటీ ట్రిపుల్ ఐటి స్నాతకోత్సవంలో కేంద్రమంత్రి సుభాష్ సర్కార్, 218 మందికి డిగ్రీలు ప్రదానం



శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

**తడ, ఆగస్టు 27 ప్రభాతవార్త:** విద్యార్థులు డిగ్రీలు సాధించడంతో పాటు మంచి అనుభవ జ్ఞానాన్ని సంపాదించాలని, ఆ అనుభవం జీవితాంతం మీ ఎదుగుదలకు సహకరిస్తుందని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్ పేర్కొ న్నారు. తడకు సమీపంలోని శ్రీసిటీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 5వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. శనివారం కేంద్ర సహాయ మంత్రి 218మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉపాధి సృష్టికర్తలుగా ఎది గేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రీఆదిశంకరాచార్యుల భజగోవిందం సూక్తిని ప్రస్తావిస్తూ జ్ఞానశక్తితో జ్ఞానోదయం పొందండి అంటూ పిలుపుని చ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో స్టార్టప్‌ల స్వర్ణయుగం ప్రారంభమైందని, విద్యా ర్థులు ప్రతిభను ప్రదర్శించడం ద్వారా వారి ఊహలకు అనుగుణంగా ప్రోత్సా హం ఇవ్వాలని సూచించారు. యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని చెబుతూ ఉన్నత్ భారత్ అభియాన్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సమస్యలను పరి ష్కరించడానికి విద్యార్థులు చొరవ చూపించాలని చెప్పారు. కేంద్రమంత్రి తన ప్రసంగంలో తెలుగు కవి కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి మాట లను పేర్కొంటూ విద్యార్థులు కరుణను అలవరచుకొని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ గవర్నింగ్ బోర్డు ఛైర్మన్ ఎం.బాలసుబ్రహ్మణ్యం, గవ ర్నింగ్ బోర్డు సభ్యుడు, శ్రీసిటీ ఛైర్మన్ సి.శ్రీని వాస రాజు, క్యాటర్ పిల్లర్ టెక్నాలజీ సెంటర్ డైరెక్టర్ భువన్ ఆనందకృష్ణన్, ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.కన్నభి రామ్, సెనేట్‌సభ్యులు,విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

2013లో స్థాపించిన శ్రీసిటీలోని ట్రిపుల్ ఐటీ ఎంఎస్ మరి యు పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టిన ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్య విధానంలోని మొదటి ట్రిపుల్ ఐటీగా ప్రత్యేక గుర్తింపు పొందిందని నిర్వా హకులు తెలిపారు. తొమ్మిదేళ్ల స్వల్ప వ్యవ ధిలో విద్యా ర్థులు, అధ్యాపకులు పలు విజయాల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ కళాశాలగా ఎదిగిందన్నారు.

## చంద్రబాబు 30యేళ్ల చరిత్రకు చరమగీతం

### కుప్పంలో ఇక గెలుపు కలే: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త:** సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ళ పాలనలో మాజీ సీం నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ళ రాజకీయ చరిత్రకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారని, కుప్పంలో ఇక చంద్రబాబు గెలుపు కలేనని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మారుతీనగర్ తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడారు. 14 ఏళ్ళు సీఎంగా, 19 ఏళ్ళు క్యాబినెట్ హోదాలో ఉండి చంద్రబాబు నాయుడు ఏనాడు కుప్పం అభివృద్ధిని గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గాలేరు-నగరి, కుప్పం బ్రాంచి కెనాల్‌ను ఎందుకు పూర్తి చేయలేదో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కుప్పంలో 33 ఏళ్ళగా దౌర్జన్యాలతో చంద్రబాబు గెలుస్తున్నాడని తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రం, ప్రధానంగా కుప్పంలో జరుగుతున్న అభివృద్ధిని చూచి చంద్రబాబు ఓర్వలేక ఈ మూడేళ్ళ కాలంలో 15 రోజులు పర్యటించారని, వచ్చిన ప్రతి పర్యటనలో కుప్పం ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కుప్పం ప్రజలను, ప్రధానంగా వైఎస్ఆర్‌సిపి నేతలు, కార్యకర్తలను, మహిళా నేతలు, చివరికి చిన్నారులను భయ బ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. తాజా మూడు రోజుల పర్యటనలో జగన్, పెద్దిరెడ్డి, డీజీపీలు కుప్పానికి రండి మీ అంతు చూస్తాం అంటూ విచక్షణ కోల్పోయి చంద్రబాబు సవాళ్ళు విసరడం విడ్డూరంగా ఉందన్నారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు మానసిక పరిస్థితి బాగాలేదని తెలుస్తోందని చెప్పారు. కుప్పంలో వైసీపీ జెండాను పీకేస్తామన్న చంద్రబాబు, అదే స్థానిక, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ జెండాను కుప్పం ప్రజలు పీకేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తించుకోవాలన్నారు. తన పర్యటనలో తొలిరోజు కొల్లుపల్లి గ్రామంలో వైసీపీ నేతలు సురేష్‌రెడ్డి, ఆయన సోదరుడు బయ్యారెడ్డిలతో పాటు ఆరేళ్ళ చిన్నారిపై కూడా టీడీపీ నేతలు, కార్యకర్తలు రాళ్ళు రువ్వి గాయపరిచిన వీడియోలను విలేకరుల సమావేశంలో ప్రజల ముందు చూపారు. బయట నుంచి తీసుకుని వచ్చిన రౌడీలతో కొల్లుపల్లిలో వైసీపీ జెండాలను, బాగ్యనర్లను బలవంతంగా తొలగించడం, వైసీపీ వారిపై రాళ్ళు రువ్వాలని రెచ్చగొట్టడాన్ని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని బాధపడ్డారు. జగన్ హయాంలో హంద్రీనీవా, కుప్పం బ్రాంచి కెనాల్ నిర్మాణంతో పాటు కుప్పం ప్రజలకు వేమనూరు రిజర్వాయర్‌ను నిర్మించి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చబోతున్నామని స్పష్టం చేశారు. దౌర్జన్యాలతో ప్రతి సారి కుప్పంలో గెలిచినట్లు కాదని, ఇక్కడ ప్రజల కోసం పనిచేసే భరత్ వంటి నాయకుడిని ఎమ్మెల్యేగా నిలబెడతామని జగన్ ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. భరత్ గెలిస్తే మంత్రి పదవి కూడా ఇస్తానని, కుప్పం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సీఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భరత్‌ను బలహీన పరిచేందుకే ఇలాంటి చిల్లర చేష్టలు చంద్రబాబు నాయుడు చేస్తున్నాడని మంత్రిపెద్దిరెడ్డి విమర్శించారు.

## అనుమానాస్పద రీతిలో చిరుత మృతి

### వి.కోట సరిహద్దు తమిళనాడు సారేకల్‌లో ఘటన!



**కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త:** ఓ నిమ్మ తోటలో అనుమానాస్పద రీతిలో చిరుతపులి మృతి చెంది ఉన్న సంఘటన శనివారం వెలుగు చూసింది. ఈసంఘటన వి.కోట సరిహద్దు తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్ వద్దగల సారేకల్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన నిమ్మ తోటలో చిరుతపులి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి తమిళ అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. చిరుత మృతదేహంను తమిళ అటవీ అధికారులు పంచనామాకు తరలించి కేసు నమోదు చేశారు.



## సంప్రదాయ భజనలతో హోరెత్తిన సప్తగిరులు

### వైభవంగా త్రైమాసిక మెట్లోత్సవం

**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి విశ్వాసం, సంప్రదాయభజనలతో, హరిదాస సంకీర్తనల్లో అంత్యాక్షరి, దాస సాహిత్యంలో రసప్రశ్నల స్పర్థ, సంగీత విభావరితో సప్తగిరులు హోరెత్తాయి. త్రైమా సిక మెట్లోత్సవంలో భాగంగా మూడవరోజు శనివారం వేకువజామున టిటిడి దాస సాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద నుంచి దాస సాహిత్యకళాకారులు, భక్తులు మెట్లపూజ చేశారు. అక్కడ నుంచి బ్రహ్మ ముహూర్తంలో మెట్లను అధిరోహిస్తూ తిరుమల స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేసేలా భజనలు చేస్తూ కొండకు చేరుకున్నారు. అందరూ దేవదేవుని కృపకు పాత్రులు కావాలని దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచా ర్యులు తెలిపారు. వివిధప్రాంతాల నుంచి విచ్చేసిన భజనం డళ్ళ సభ్యులు సాం ప్రదాయ భజనలు చేసుకుంటూ సప్తగిరులు అదిరోహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక,తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 3వేలమంది కళాకారులు,భజన మండళ్ళు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు.

## రాష్ట్రంలో అలజడులకు చంద్రబాబు కుట్ర

### కుప్పం ఘటనే నిదర్శనం: ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఆగస్టు 27, ప్రభాతవార్తబ్యూరో:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిడిరెడ్డి అన్నారు. కుప్పంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని 44వ డివిజన్‌లో కార్పోరేటర్ శాంతి సుధతో కలసి ఎమ్మెల్యే అనంత, ఎంపి తలారి రంగయ్యలు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామ న్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుండడంతో ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. రోజురోజుకు చంద్రబాబు ఉనికి కోల్పోయే పరిస్థితి వస్తోందని, ఈ క్రమంలో రాజకీయ లబ్ధి పొందడానికి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మంది పడ్డారు. కుప్పం నుండి 30 యేళ్ళుగా గెలుస్తున్న చంద్రబాబు, ఆ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. కుప్పం నుండి గెలవడమే గానీ, గతంలో ఏనాడూ అటువైపు చూడలేదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి శర వేగంగా సాగుతుండడంతో స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి విజయం సాధించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకోవడంతో తరచూ కుప్పం పర్యటనకు చంద్రబాబు వెళుతు న్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, కానీ ప్రతిపక్షాలు మాత్రం కేవలం జగన్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. చంద్రబాబుతో సహా ప్రతిపక్ష నేతలు ఎక్కడ ప్రసంగించినా అందరూ ఏకమవుదాం...జగన్‌ను గద్దె దింపుదాం అన్నమాటలే వస్తున్నాయని, ప్రజలకు మం చి జరగాలన్న తలంపు వారికి లేదన్నారు.ఇది వారి దిగ జారుడు రాజకీయాలకు నిదర్శనమని, జగన్ నాయక త్వంపై ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. ఎన్నికల్లో వచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ప్రజా సంక్షేమం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి,సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి, పలువురు కార్పోరేటర్లు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సంక్షేమపథకాలే ప్రజలు గుర్తుపెట్టుకుని మళ్లీ ఆదరిస్తారు

### తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే మళ్లీ మాకు విజయం చేకూరుస్తాయని ఆ రాష్ట్రమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగురాష్ట్రాలు పరస్పరం అవ గాహనతో ప్రజలకు మంచిచేయాలనే ఉద్దేశ్యంతోనే పనిచేస్తున్నాయన్నారు. చేసిన అభివృద్ధి,మంచిని ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. తెలుగురాష్ట్రాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు మంత్రి పువ్వాడ తెలిపారు. కరోనా తరువాత తిరుమలకు రావడం జరిగిందని, టిటిడి అధికా రు లు అటుసామాన్యభక్తులకు, ఇటు ప్రముఖులకు దర్శనాలు విధానం అమలు చేస్తుండటం బావున్నాయని అభినందించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కుటుం బంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిపిఎస్ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

### పాత పెన్షన్ విధానం కొనసాగింపునకు డిమాండ్
### ఎమ్మెల్సీ ఎన్నికలపై త్వరలో నిర్ణయం
### రాష్ట్ర ఎస్టీయు అధ్యక్షుడు సాయి శ్రీనివాస్

**చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 1న జరు గనున్న పిపిఎస్ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటి స్తున్నామని రాష్ట్ర ఎస్టీయు అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ ప్రకటించారు. చిత్తూరులోని ఎస్టీయు కార్యాలయంలో శని వారం జరిగిన ఎస్టీయు కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్య క్షుడు సాయి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ పునరుద్ధరించాలని శాంతియుతంగా నిర్వహిస్తున్న ఉద్యమాలకు హాజరు అయ్యే ఉద్యోగ సంఘ నాయకులను పోలీసులు ఇబ్బంది పెట్టడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో ముఖ ఆధారిత హాజరు విధానం ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. నాణ్యమైన బయోమెట్రిక్ యంత్రాలు అందజేస్తే ఈ విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. బోధనేతర పనులతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాఠశాలల విలీన ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులను నివారించాలని ఆయన కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి పొదుపు చేసుకొన్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ ఖాతాల నుండి సకాలంలో రుణాలు అందకపోవడం దారుణమన్నారు. అలాగే మెడికల్ బిల్లుల మంజూరులో జరుగుతున్న జాప్యంను నివారించాలని డిమాండ్ చేశారు. అలాగే స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదో న్నతులు కల్పించాలన్నారు. అలాగే పురపాలిక ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లా ఎస్టీయు పరిశీలకులు బాలగంగిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి ఉపాధ్యాయ



సంఘాల అభిప్రాయాలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలను గౌరవించాలన్నారు. ఈ సమా వేశంలో జిల్లా ఎస్టీయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్దిరెడ్డి దేవరాజులురెడ్డి, బోడే మోహన్, అన్నమయ్య జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్టీయు నాయకులు గంటామోహన్, పురుషోత్తం, లోకనాథరెడ్డి, హేమచంద్రారెడ్డి, ఆర్థిక కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ శ్రీదేవి, రాధాకుమారి, జనార్ధర్‌రెడ్డి, అమరనాథరెడ్డి, నాయకులు శంకర్, సుబ్రమణ్యం, రమేష్, కుమార్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మురళి, చంద్రన్, అయూబ్, లింగయ్య, ప్రభాకర్, అమరనాథరెడ్డి, దేవేంద్ర, బుడ్డప్ప, గుణశేఖర్, గురుప్రసాద్, ప్రభాకర్, వెంకట్‌లు పాల్గొన్నారు.

## పశువుల కొట్టంకు నిప్పు మూడు పాడి ఆవులు మృతి



**బంగారుపాళ్యం, ఆగస్టు 27 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వెంకటగిరి గ్రామానికి చెందిన రైతు రఘునాధశెట్టి పశువుల కొట్టంకు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్థరాత్రి నిప్పు పెట్టారు. ఈ ప్రమాదంలో పశువుల కొట్టంలో వున్న రెండు పాడి ఆవులు, ఒక లేగ దూడ మృతి చెందాయి. వీటి విలువ సుమారు 2 లక్షల రూపాయల వరకు వుంటుందని అధికారులు అంచనా వేశారు. ఇంటికి సమీపంలో పశువుల కొట్టంలో ఆరు ఆవులను కట్టేసి ఇంట్లో రఘునాధశెట్టి నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఈ పశువుల కొట్టానికి నిప్పు పెట్టారు. మంటలు ఎగిసి పడుతుండగా మేల్కొన్న రఘునాధశెట్టి మంటలను అర్పడానికి ప్రయత్నించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. చిత్తూరు నుండి అగ్నిమాపక కేంద్ర వాహనాలు గ్రామానికి చేరుకొని మండుతున్న పశువుల కొట్టంను ఆర్పివేశాయి. అప్పటికే కొట్టంలో వున్న మూడు ఆవులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ విషయంను బాధితుడు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహసిల్దారు బెన్నురాజ్, ఆర్ఐ ఇబ్రహీం, ఎస్ఐ మల్లికార్జునరెడ్డిలు గ్రామానికి చేరుకొని జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ దీప్తిరెడ్డి, మాజీ సమితి ఉపాధ్యక్షుడు తులసీరామకృష్ణారెడ్డి తదితరులు పశువుల కొట్టంను పరిశీలించారు.



## రాష్ట్రానికి ఇఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి

### తిరుమలలో మంత్రి జయరామ్

**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో కార్మికుల కోసం,వారి కుటుంబాలకు మెరుగైన నాణ్యమైన వైద్యసేవలందించేందుకు ఇఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి లేదని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో సూపర్‌స్పె షాలిటీ ఆస్పత్రిని ఏర్పాటుచేసే దిశగా చూడాలని కేంద్రమంత్రికి విన్న వించడం జరిగిందన్నారు. తిరుపతిలో రెండురోజులు జరిగిన జాతీయ కార్మిక సదస్సు అందరి సహకారంతో విజయవంతమైందన్నారు. ఈ సదస్సుకు కేంద్రకా ర్మికమంత్రి, ఇతరరాష్ట్రాల కార్మిక శాఖమంత్రులు హాజరై, వారి వారి రాష్ట్రాల్లో కార్మికుల సంక్షేమం, కార్మికులకు అవసరమైన వైద్యం. వారి కుటుంబాల సంక్షేమంపై చర్చించడం జరిగిందన్నారు. కార్మికులకు అన్ని విధాలా మెరుగైన సేవ లందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా కృషి చేస్తున్నా రన్నారు.శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మంత్రి గుమ్మనూరుజయరామ్ కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.


CSB Bank

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 02nd, September, 2022 at 03:00 p.m . The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 25-08-2022 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | Vijayawada | HAZARAT ALI | 4099907 | 3 | 320947.95 | 79.8 |
| 2 | Vijayawada | MADDA DHANALAKSHMI | 4130657 | 2 | 572060.96 | 140.6 |
| 3 | Vijayawada | POTNURI DEVARAJ KUMAR | 4319756 | 1 | 65559.95 | 16.4 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

Vijayawada | 27th August 2022

వ్యవసాయ రంగంలో ఎరువుల వినియోగం మితిమీరుతోంది. స్వల్పకాలికలాభాల ఆశతోనే సాగులో ఎడాపెడా రసాయన ఎరువులు ఉపయోగిస్తుండడంతో భూమిలో అసమతుల్యం ఏర్పడిపంటల్లో పోషకలోపాలు ఏర్పడుతున్నాయి. దీంతో వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయనిక అవశేషాలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. అంతేకాకుండా పొలాల్లో భాస్వరం నిల్వలుభారీగా పేరుకుపోతున్నాయి. వ్యవసాయంలో కొత్త పంటల రకాలు, వాటిలో అధిక దిగుబడి నిచ్చే సంకరాలు సాగులోకి రావడం, పంటలకు వచ్చేతెగుళ్ల నివారణకు వివిధ రసాయనాల వినియోగం మొదలైంది. సాగు విధానంలో కొత్త పద్ధతులు, పోకడలతోపాటే, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంకూడా విపరీతంగా పెరుగుతోంది. అధిగ దిగుబడుల ఆశతో రైతులు వాటికివచ్చే చీడపీడల నివారణకు ఎరువులు, క్రిమిసంహారక పురుగుమందుల వాడకం గత పదేళ్లలో విపరీతంగా పెరిగింది. అదే సమయంలో రైతులకు పెట్టుబడిఖర్చు కూడా ఏటా పెరుగుతూ భారంగా పరిణమిస్తోంది. ఫలితంగా పెట్టుబడికి, దిగుబడులకు మధ్య దూరం పెరిగి రైతులకు నష్టాలురాక తప్పడం లేదు. అంతేకాకుండా విచ్చలవిడిగా ఎరువుల వినియోగం జరుగుతుండటంతో డిమాండ్‌ను తమకు అనుకూలం మలచుకుని కృత్రిమ కొరత సృష్టించి వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముతున్నారు. దీంతో రైతులకు మరింత ఆర్థిక భారం అవుతోంది. ఈ విధంగా రసాయనిక ఎరువుల వినియోగం భారీగా పెరుగుతున్న నేపథ్యంలో అటు భూమినిస్సత్తువుగా మారుతుండగా, మరోవైపు పర్యావరణం దెబ్బ తింటోంది. రసాయనిక ఎరువులను చల్లు కునే స్వేచ్ఛ కల్పిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చీడ పీడల నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపైమాత్రం ఎప్పటికప్పుడు రైతులకు తగిన సూచనలు ఇవ్వడంలేదు. వ్యవసాయశాఖ భూసారపరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించడం, రసాయనిక ఎరువుల వాడకంపై రైతుల్లో అవగాహన కల్పించడం వంటి వాటిని విస్మరిస్తోంది.

# మితిమీరిన ఎరువుల వినియోగం

**సిహెచ్ వి వి రఘుబాబు**

వ్యవసాయ పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగం తీరు ఏటాభారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పర్యావరణానికి పెనుముప్పు అని తెలిసి కూడా పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో అధికశాతం మంది రైతులు విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. ఫలితంగా పంటల భూముల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయాయి. దిగుబడుల కోసం రైతులు ఎక్కువ మొత్తంలో రసాయన ఎరువుల మీదే ఆధారపడుతున్నారు. దేశంలోని పంట పొలాల్లో అత్యధికంగా రసాయనాలను వినియోగించే రాష్ట్రాల్లో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉన్నాయి. 2019-20 ఏడాదిలో జాతీయ స్థాయిలో హెక్టారు పంటకు సగటున 133.44 కిలోల రసాయనిక ఎరువులు వాడారు. అయితే జాతీయ సగటు మించి బీహార్‌లో 245 కిలోలు, తెలంగాణలో 206 కిలోలు, ఆంధ్రప్రదేశ్‌లో 196 కిలోల చొప్పున రసాయనిక ఎరువులు వాడారు. నత్రజని పోషకంతో ఉండే యూరియా రసాయన ఎరువు వేస్తే పైరు ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందనే అపోహ రైతుల్లో బాగా ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఏటా వానాకాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) సీజన్లలో కలిపి యూరియా ఒక్కటే 20లక్షల టన్నుల వరకూ వినియోగిస్తున్నారు. ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణకు యూరియా ఒక్కటే 10 లక్షల టన్నులకు పైగా అవసరం అవుతుందని అంచనా. సాధారణంగా పంటలకు 4:2:1 నిష్పత్తిలో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషకాలను అందించాల్సి ఉండగా, అత్యధిక దిగుబడి ఆశతో దేశ వ్యాప్తంగా 8:2:9 నిష్పత్తిలో వాడుతున్నారు. దేశంలో 2015-16 సంవత్సరంలో 5.16 కోట్ల టన్నుల రసాయనిక ఎరువులు చల్లితే 2020-21 నాటికి అది 6.10 కోట్ల టన్నులకు పెరిగింది. 2007-08లో ఎరువు తయారీ పద్దు కింద కేంద్రం 32,400 కోట్ల రూపాయను కేటాయిస్తే 2021-22 ఆర్థిక సంవత్సరంలో అది 1.8 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. 2015-21 మధ్యకాలంలో రసాయన ఎరువుల వాడకం దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల్లో పెరగ్గా, కశ్మీర్‌లో 61 శాతం, కేరళలో 58 శాతం తగ్గింది. సిక్కిం రాష్ట్రం సేంద్రీయ సేద్యంలో ముందుకు వెళుతోంది. అయితే తెలంగాణలో భారీగా భాస్వరం వినియోగం పెరిగింది. భాస్వరం పోషకాన్ని పంటలకు ఇచ్చేందు డై అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) పేరుతో మార్కెట్‌లో రసాయన ఎరువును విక్రయిస్తున్నాయి. తెలంగాణలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడుతున్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైంది. కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. 2014-21 మధ్యకాలంలో భాస్వరం రసాయన ఎరువు వినియోగం ఏకంగా 36 శాతం పెరిగినట్లు



అధ్యయనంలో గుర్తించారు. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగం పెరిగింది. అయినా రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రతీ ఏటా 5లక్షల టన్నులకు పైగా డై అమ్మోనియం ఫాస్ఫేట్‌ను పొలాల్లో చల్లుతున్నారు. దీంతోఆయా ప్రాంతాల్లో సాగునీరు, నేల మాత్రమే కాకుండా పర్యావరణంలోకి సైతం కాలుష్యం విడుదలై పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అధికారులు గుర్తించారు. రాష్ట్రంలో 2020లో 14.11 లక్షల టన్నుల యూరియా వినియోగిస్తే అది 2021 నాటికి 17.54 లక్షల టన్నులకు, కాంప్లెక్స్ ఎరువులు 10.05 లక్షలటన్నులు ఉండగా, 15.16 లక్షల టన్నులు, డీఏపీ 1.10 లక్షల టన్నుల నుండి 3.16 లక్షల టన్నులు, 2020లో పొటాష్ 1.05 లక్షలటన్నుల వినియోగం జరగ్గా 2021 సంవత్సరానికి2.49 లక్షల టన్నులకు వినియోగం చేరింది. తెలంగాణలో ప్రతీఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్కయూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది వానాకాలంలో రాష్ట్రానికి యూరియా ఒక్కటే 10 లక్షల టన్నులకు పైగా అవసరం ఉంటుందని తెలంగాణ వ్యవసాయ శాఖ అంచనా వేయడం విశేషం. గత రెండేళ్ల క్రితంచేసిన పరీక్షల ప్రకారం అత్యధికంగా తెలంగాణలోనే 11 జిల్లాల పరిధిలో207 మండలాల్లో నేలల్లో భాస్వరం పరిమితికి మించి ఉంది. మరే రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జిల్లా, ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పరిధిలోని నేలల్లో మాత్రమే తెలంగాణ స్థాయిలో భాస్వరం ఉంది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని చాలా జిల్లాలోని భూముల్లో మోతాదు కన్నా తక్కువగా ఉంది. అక్కడి రైతులు డై అమ్మోనియం ఫాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులను పెద్దగా వాడకపోవడం వల్లనే ఆపరిస్థితినెలకొంది. ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణ వ్యాప్తంగా అన్ని ఎరువులూ కలిపి మొత్తం 25.50 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోప్రస్తుత ఖరీఫ్ సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 19.02 లక్షల టన్నుల ఎరువులు అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ అంచనావేసింది. వీటిలో ఇప్పటివరకూ 8.54లక్షల టన్నుల ఎరువుల అమ్మకాలు జరిగాయి. గత ఖరీఫ్‌లో 1.26 లక్షల టన్నుల డీఏపీని వినియోగించగా, ఈ సీజనులో 2.25 లక్షల టన్నులకు చేరుకుంటుందని అంచనా. ఈ విధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విచక్షణా రహితంగా రసాయనిక ఎరువుల వినియోగం జరుగుతోంది. ఈపరిస్థితుల్లో వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతోందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. దీన్ని నియంత్రించాలని సూచించింది. మితిమీరిన ఎరువుల వాడకాన్ని అవకాశంగా చేసుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొందరు వ్యవసాయ అధికారులు, డీలర్లు, సహకార సంఘాలు, రిటైలర్లు కుమ్మక్కు కావడంతో ఎరువుల బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. ప్రధానంగా యూరియా, పొటాష్, డీఏపీ, నైట్రేట్ వంటి ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. అవసరం లేకపోయినా పంటలు ఏపుగా పెరుగుతాయని భావిస్తున్న రైతులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. డీఏపీ ఎరువులు బస్తా 1,350 రూపాయలకు ఇవ్వాల్సి ఉండగా, 1,850 రూపాయలకు, యూరియా 50 కిలోల బస్తా 266 రూపాయలకు అమ్మాల్సి ఉండగా, డిమాండ్ ఏర్పడినప్పుడు కొందరు రిటైలర్లు బ్లాక్ చేసి 400 రూపాయల వరకూ అమ్ముతున్నారు. మరికొన్ని చోట్ల వేరే ఎరువులు, ఇంకొన్ని చోట్ల జింక్ వంటి వాటిని కొంటేనే యూరియా, డీఏపీ తదితర ఎరువులను ఇస్తామంటూ షరతులు పెడుతున్నారు. అలాగే రైతు ఆధార్‌కార్డు తీసుకుని బయోమెట్రిక్ ద్వారా ఎరువులను అమ్మాల్సి ఉన్నా కొందరు ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారు. మరోపక్క బయో ఫెర్టిలైజర్ ఎరువులను ప్రభుత్వం బ్యాన్ చేసినప్పటికీ వివిధ జిల్లాల్లో గుట్టు చప్పుడుకాకుండా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. 3,17,319 బయో ఫెర్టిలైజర్‌లను, మిక్చర్ ఎరువులను ప్రభుత్వం బ్యాన్ చేసింది. అయినప్పటికీ ఓ ఫామ్, ఇన్‌వాయిస్ లేకుండా అక్రమంగా వీటిని తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. లారీల కొద్దీ బయో ఫెర్టిలైజర్‌లను తీసుకొచ్చి కొందరు డీలర్లు వాటిని సీక్రెట్‌గా ఇండ్ల వద్ద, రహస్య ప్రదేశాల్లో డంప్ చేసి అమ్ముతున్నారు. ఈ విధంగా మితిమీరిన రసాయన ఎరువుల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని పొంచి ఉన్న ముప్పును అధిగమించేందుకు వాటి వాడకాన్ని క్రమబద్ధీకరించుకుంటూ ప్రకృతి, సహజ, సేంద్రీయ పద్ధతుల్లో సేద్యం చేసినట్లయితే ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సాహన్ని కల్పించినట్లయితే నేల స్వభావాన్ని రక్షణ, పర్యావరణ పరిరక్షణతోపాటు, రైతులకు పెట్టుబడులు తగ్గడమే కాకుండా నాణ్యమైన, ఆరోగ్యకర, విషరహిత ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలను అందిచవచ్చు. ●

జమ్ము-కాశ్మీర్

# తెగని వివాదం

**ఎ.వి.వి ప్రసాద్**

ఎప్పుడూ అల్లకల్లోలంగా కనిపించే జమ్ము-కాశ్మీర్‌లో క్రమంగా పరిస్థితులు మెరుగుపడుతున్నట్లు కనిపిస్తున్నాయి గాని, దానివల్ల రాష్ట్రం ఎన్నికలకు సిద్ధమైందని గట్టిగా చెప్పలేని పరిస్థితే నెలకొని ఉంది. ఎన్నికలు ఎలా నిర్వహించాలి? ఎప్పుడు నిర్వహించాలి?అనే రెండు ప్రాథమిక ప్రశ్నలకు కూడా రాష్ట్రంలోని పార్టీలు గాని, కేంద్రప్రభుత్వం గాని స్పష్టంగా సమాధానం చెప్పలేకపోతున్నాయి. జమ్ము-కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లును 2019 ఆగస్టులో ప్రవేశపెట్టి రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించినప్పుడే కాశ్మీర్‌కు నవోదయం కానున్నదని అంతా భావించారు. తర్వాత జమ్ము-కాశ్మీర్‌గా విభజన చేయడం, 370వ అధికరణాన్ని రద్దుచేయడం జరిగాయిగాని, మూడు సంవత్సరాలు గడచినా రాష్ట్రాన్ని ఎన్నికలకు సిద్ధం చేయలేకపోతున్నారు. 2018 నవంబర్‌లోనే జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీ రద్దయింది. అంతకు ముందు ఎన్నికలు 2014 నవంబర్‌లో జరిగాయి. ఆ ఎన్నికల్లో పిడిపి (పీపుల్స్ డెమొక్రటిక్‌పార్టీ), బిజెపి ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ముఫ్తిమహమ్మద్ సయీద్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన 2016లో ఆకస్మిక మరణం చెందడంతో కొద్ది కాలం గవర్నర్ పాలనలోకి రాష్ట్రం వెళ్లింది. ఆ తర్వాత మెహబూబాముఫ్తి ముఖ్యమంత్రి కావడం, ఆమె హయాం తర్వాత అసెంబ్లీ రద్దుకావడం జరిగాయి. ఈ మధ్యలో సంభవించిన రాజకీయ పరిణామాలలో బిజెపి ముఫ్తి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో కొత్త మార్పులకు దారితీసింది. బిజెపి మద్దతు ఉపసంహరణతో 2018 నవంబర్‌లో అసెంబ్లీని రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించారు. తర్వాత వరుసగా సంభించిన పరిణామాలలో రాష్ట్రంపరిస్థితే పూర్తిగా మారిపోయిందిా భావించారు. అయితే ఓటర్ల జాబితాల సమస్య ఇప్పుడు పెనుభూతంలా మారడంతో జమ్ము-కాశ్మీర్‌కు ఇప్పట్లోఎన్నికలుజరుగుతాయా? అనే అనుమానం అందరిలో కలుగుతోంది. 2019 తర్వాత మొదటి సారిగా ఇటీవల ఓటర్ల జాబితాల సవరణ ప్రారంభించారు గాని అది ఆదిలోనే వివాదా స్పదం కావడంతో ఎన్నికలు మరింతదూరం కావచ్చనే అభిప్రాయం వినబడు తోంది. కొత్త జాబితాలో 25లక్షల మంది అదనపు ఓటర్లను చూపడం, వారిలో అధికశాతం స్థానికేత రులు కావడంతో ఓటర్ల జాబితాల సవరణపై నీలి నీడలు ముసురుకొంటున్నాయి. స్థానికులెవరు? స్థానికేతరులెవరు? అనే వివాదం మొదలు కావడంతో రాజకీయపార్టీలు ఎవరి భాష్యం వారు చెబుతూ వివాదాన్ని మరింత జటిలం చేస్తున్నాయి. ఈ నెల 17వ తేదీన కాశ్మీర్ ఎన్నికల ప్రధానాధికారి ఒక ప్రకటన చేస్తూ 'సాధారణంగా నివసిస్తున్నవారు' సైతం ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. దీనిని కొన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా వ్యతిరేకించడంతో ఎన్నికల ప్రక్రియజాబితాల వద్దే నిలిచిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఓటర్ల జాబితాలో స్థానికేతరుల పేర్లను చేర్చుతూ నిర్ణయం తీసుకుంటే సహించబోమని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా ఇప్పటికే హెచ్చరించారు. కోర్టుకు వెళ్లయినా సరే కచ్చితంగా అడ్డుకుంటామని తేల్చిచెప్పారు. జమ్ముకాశ్మీర్ ప్రత్యేకతను, గుర్తింపును దెబ్బతీసే ఎలాంటి చర్యలను తాము కొనసాగనీయబోమంటూ ప్రకటించారు. జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీని స్థానికేతరుల చేతుల్లోకి వెళ్లడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని ఆయన అనడంతో ఈ వివాదం పక్కదారి పట్టగలదనే అంతాభావిస్తున్నారు. రోహింగ్యాశరణార్థుల వివాదం కూడా ముదరడంతో దాని ప్రభావం ఓటర్ల జాబితాల సవరణపై కనపడవచ్చని కూడా భావిస్తున్నారు. స్థానికేతరులను ఓటర్లుగా చేర్చే ప్రక్రియలో రోహింగ్యాలకు చోటు దొరికినట్లయితే వివాదం మరింతగా పక్కదారి పడుతుందనేదివారిఅభిప్రాయం. స్థానికేతరులను ఓటర్లగా చేయడం మొదలుపెడితే స్థానికులు మైనారిటీలవుతారనేది పలు పార్టీల అభిప్రాయం. నేషనల్ కాన్ఫరెన్స్‌తోపాటు పిడిపి, సిపిఎం కూడా ఇదేవాదన వినిపిస్తున్నాయి. 370వ అధికరణం రద్దు వివాదం కంటె ఓటర్ల జాబితాను సవరణ పెద్ద వివాదంగా మారుతుండడంతో ఎన్నికల ప్రక్రియ మరింతగా వాయిదా పడడానికి కేంద్రం ఈ వ్యూహం పన్నుతున్నదని కూడా విపక్షాలు ఆరోపిస్తున్నాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా స్థానికేతరులనుఓటర్లు చేయడమేమిటని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఓటింగ్ వయసు వచ్చిన యువతసంఖ్య పెరిగినమాట వాస్తవమే అయినా, అంతకుమించి స్థానికేతరులను జాబితాల్లోకి తీసుకోవడంవల్ల రాష్ట్రంలో సమస్యలు మరింతగా పెరిగిపోతాయని విపక్షాలంటున్నాయి. అయితే ప్రభుత్వ వాదన భిన్నంగా ఉంది. 370 అధికరణం రద్దుతో 1951నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం ఈ కేంద్ర పాలిత ప్రాంతానికీ వర్తిస్తున్నందున, ఇక్కడ సాధారణంగా నివసిస్తున్నవారు కూడా ఓటర్లుగా నమోదు చేయించుకోవచ్చని ఎన్నికల అధికారులుఅంటున్నారు. బయటి వారిని ఓటర్లుగా చేర్చి, అసలు సిసలు కాశ్మీరీలను మైనారిటీలుగా చేస్తే బిజెపికి లాభమనీ, అందుకే ఈ విధానాన్ని ప్రతిపాదించిందనీ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా విమర్శించడంతో మొత్తం తేనెతుట్టె కదిలింది. అయితే ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటి ఉంది. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి నిచ్చే 370వ అధికరణం ఇప్పుడు లేనందున, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టమే జమ్ము-కాశ్మీర్‌లోనూ వర్తిస్తుంది. అది రాజకీయ పార్టీలకు తెలియని విషయం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం విపక్షాలు ఒక అవగాహనకు వస్తేగాని సమస్య పరిష్కారం కాదుగనుక ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి చర్చించడం చాలా అవసరం. లేకుంటే ఎంత కాలమైనా వివాదాలతోనే గడచిపోతుంది. ●



ఓటు వేస్తున్న ఓటర్లు

ఉక్రెయిన్

# యుద్ధకాంక్షకు సమిధలవుతున్న ప్రజలు!

**గన్ని మోహన్**

ఉక్రెయిన్‌పై దండయాత్రను ఆరంభించి నేటికి ఆరునెలలు గడుస్తున్నా ఉక్రెయిన్‌పై రష్యా పట్టు వీడలేదు. నగరాలకు నగరాలే నేలమట్టం చేసిన రష్యా తన సమైక్యరష్యా కూటమిని మళ్లీ పునరుద్ధరించుకునేందుకు ఉక్రెయిన్ నుంచే పావులు కదుపుతోంది. నాటోలో సభ్యత్వం కోసం ఉక్రెయిన్ కోరడమే ఆదేశం చేసిన అతిపెద్ద తప్పు అన్నట్లుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ భావించారు. సరిగ్గా ఆరు నెలలక్రితం ఫిబ్రవరి 24వ తేదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రత్యేక సైనిక చర్యకు ఆదేశించారు. కొన్ని నెలలపాటు రెండుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగిన తరమిలా ఒక్కసారిగా పుతిన్ యుద్ధాన్ని ప్రకటించి దండయాత్రను ప్రారంభించారు. వేలకొద్దీ తన సైనికదళాలను ఉక్రెయిన్‌పై దాడికి పంపించి భూమి, గగనతలం, సముద్ర వనరులు మొత్తం అన్నివైపుల నుంచి చుట్టుముట్టి ఉక్రెయిన్‌ను తన పరం చేసుకోవాలన్న యుద్ధతంత్రం అమలుచేసారు. యూరోప్, ఇతర ప్రపంచదేశాలన్నీ రష్యా దాడిని ముక్తకంఠంతో ఖండించాయి. మద్దతిచ్చే చైనా ఇతర దేశాలు సంఖ్యాపరంగా తక్కువగానే ఉన్నప్పటికీ పుతిన్ ఇవేమీ లక్ష్యపెట్టలేదు. ఆయుధపరంగానూ, స్వచ్ఛంద సైనికులపరంగానూ దేశాలకు దేశాలే తరలివచ్చాయి. సాయుధ సంపత్తిపరంగా నాటో కూటమితోపాటు ప్రత్యేకించి బ్రిటన్, అమెరికా దేశాలు పెద్దఎత్తున అండదండలు అందించాయి. ఇక ఉక్రెయిన్‌లో సామాన్యపౌరులే సాయుధులుగా మారి తమ దేశాన్ని రక్షించుకోవాలని కదనరంగంలోకి దూకారు. ఈక్రమంలోనే రష్యా తన దండయాత్రలో ఉక్రెయిన్‌లోని కీలక భవంతులు, ఆసుపత్రులు, నివాసిత భవనాలు వేటినీ వదలకుండా బాంబుల వర్షం కురిపించి ధ్వంసంచేసింది. మరోపక్కయూరోప్, ఐక్యరాజ్యసమితి వంటి దేశాల్లో ప్రసంగించి తన దేశం పట్ల రష్యా అనుసరిస్తున్న వైఖరిని పూసగుచ్చినట్లు ప్రపంచదేశాలకు వివరిస్తున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ ఇప్పటికీ విరామమెరుగని యోధుడుగానే కొనసాగుతున్నారు. తూర్పుయూరోప్‌లోని అతిసుందర పెద్ద దేశంగా ఉన్న ఉక్రెయిన్ ఇపుడు వనరులపరంగానూ, దేశభౌగోళిక పరిస్థితుల పరంగానూ పూర్తిగా శిథిలావస్థకు చేరిపోయిందనే చెప్పాలి. ప్రధాన నగరాలన్నీ ఇపుడు దుమ్ముధూళి భవనాల శిథిలాలతోనే నిండిపోయాయి. మొండి గోడలు, నిర్మానుష్య వీధులే దర్శనమిస్తున్నాయి. మారియుపోల్, ఖర్కీవ్, రాజధాని క్యీవ్‌వంటి నగరాల్లో రష్యా సైనికదళాలు నిర్వహిస్తున్న మారణ హోమంతో ఇప్పటికే 65 లక్షలకుపైగా ప్రజలు సమీపంలోని పోలెండ్, స్లోవేకియా, బెలారస్, మాల్డోవా వంటి దేశాలకు వలసలు పోయారు. దాదాపు యూరోప్ ఖండంలోని తమకు అనువైన దేశాలకు ప్రజలు వలసలు పోయారు. గతంలోనే క్రిమియా ప్రాంతాన్ని స్వాధీనంచేసుకున్న రష్యా ఇపుడు మొత్తం ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకుంటే ఇటు ఆర్థికంగా కూడా మరింత బలోపేతం కావచ్చన్న అంచనాలతో ఉంది. ఇప్పటికే అగ్రరాజ్యాల ఆంక్షలతో ఎదురీదుతున్న రష్యా ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఉక్రెయిన్ తమ భూభాగమే అన్న పంథాలో వెళుతోంది. ఉక్రెయిన్‌పై జరుగుతున్న దండయాత్ర ఇప్పట్లో అంతం అయ్యేటట్లు కనిపించకపోయినా భవిష్యత్తులో ఉక్రెయిన్ లాంటి నాలుగున్నర కోట్లకు మించి జనాభాలేని దేశంపై ఒక అగ్రరాజ్యం తన అక్కసును వెళ్లగక్కుతున్నదంటే భవిష్యత్తులో ప్రపంచంలోని చిన్న దేశాలకు ఇదొక మంచి అనుభవమని చెప్పకతప్పదు. అందుకోసమే ఇపుడు ఫిన్‌ల్యాండ్, చెక్‌రిపబ్లిక్, స్వీడన్ వంటి దేశాలు నాటో సభ్యత్వం కోసం తహతహలాడుతున్నాయి. భవిష్యత్తు పరిణామాలెలా ఉంటాయో తెలియకపోయినా ప్రస్తుతం ఉక్రెయిన్‌లో పరిస్థితులు మాత్రం ప్రజలకు దినదిన గడంగా మారాయి. అక్కడి నివాసితులు ప్రత్యక్ష నరకం చూస్తున్నారనడంలో ఎలాంటి సందేహంలేదు. యుద్ధాలు కోరుకోని శాంతికాముక దేశాలన్నీ కూడా ఇపుడు ఉక్రెయిన్‌కు అండగా నిలవాల్సిన అవసరాన్ని కూడా నేటి ఉక్రెయిన్‌పరిస్థితులు స్పష్టంచేస్తున్నాయి. 198.32 బిలియన్ డాలర్ల స్థూల దేశీయోత్పత్తి కలిగిన దేశం ప్రపంచదేశాల్లో 55వ ర్యాంకుతో ఉంది. సాలీనా 3.2శాతం చొప్పున జిడిపిని పెంచుకునే సామర్థ్యం ఉన్న దేశం ఇపుడు యుద్ధంతో కుతకుతలాడిపోతోంది. తలసరి ఆదాయం కూడా చెప్పుకోదగిన స్థాయిలో ఉంది. కష్టించి పని చేసే తత్వం ఉన్న ఉక్రెయిన్ ప్రజలు తలసరి ఆదాయం 4828 డాలర్లుగా ఉంది. వ్యవసాయరంగం నుంచి 12.2శాతం, పరిశ్రమలనుంచి 28.6శాతం, సేవలరంగంనుంచి 60శాతం వాటాలతో ఉంది. ఈ అభివృద్ధిచెందుతున్న దేశం మొట్టమొదటిసారిగా ఆనాడు రష్యా కూటమి నుంచి వేరుపడి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. అదే పెద్దనేరంగా పుతిన్ ఇపుడు భావించి ఈ దేశాలన్నింటినీ తనవైపు మళ్లీ లాక్కునే ప్రయత్నంలో తలమునకలవుతున్నారని అంచనా. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్ని ఒత్తిడులు ఎదురవుతున్నా, నిధులు, విధులు, ఆయుధ రూపేణా ఉదారసాయంతో ఉక్రెయిన్‌కు సాయం అందుతున్నా మొక్కవోని ధైర్యంతో ఉక్రెయిన్‌ను హస్తగతం చేసుకునే దృఢనిశ్చయంతో ఉన్నాడనే చెప్పాలి. ప్రపంచ యుద్ధాలను చవిచూసిన మానవాళి ఆనాటి మారణహోమాలు మళ్లీ కోరుకోవడంలేదు. అందువల్లనే పుతిన్ ఇపుడు నిర్వహించే మారణహోమం తక్షణమే నిలిపివేయాలని ముక్తకంఠంతో కోరుతున్నాయి. ప్రపంచదేశాలకు ఇపుడు స్మశానవాటికలను తలపిస్తున్న ఉక్రెయిన్ వీధులు యుద్ధం ఏస్థాయిలో నష్టం కలుగచేస్తుందన్నది అద్దంపడుతున్నాయి. తక్షణమే యుద్ధం నిలిపివేయాలన్న డిమాండ్ పెరుగుతుండటానికి ఇదే ముఖ్యకారణమని చెప్పుకోవచ్చు. ●



ఉక్రెయిన్ ప్రజలు

# ఉత్తర తెలంగాణలో మావోల అలజడి



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రశాంతంగా, పచ్చగా ఉన్న అడవుల్లో మావోయిస్టుల అలజడి తిరిగి ప్రారంభమైంది. తాజాగా ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో మావోయిస్టు గెరిల్లా దళాల కదలికలుపెరిగాయి. శిబిరాల నిర్వహణ కనిపిస్తోంది. దాంతో గ్రేహౌండ్స్ బలగాలు గాలింపుతో జల్లెడపట్టగా ఆగస్టు 19 తెల్లవారు జామున వారు తారసపడ్డారు. అయితే గుట్టుచప్పుడు కాకుండా అప్పటికీ తప్పుకున్నారు. దాంతో పెద్ద ఎన్‌కౌంటర్ ముప్పుతప్పింది. మావోలకు చెందిన టెంట్లు, వంటసామాగ్రి, సోలార్ ప్యానెల్స్ తదితరాల భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో అంటే వెంకటాపురం, వాజేడు, తాడ్వాయి, ములుగు అటవీ ప్రాంతాల్లో మూడు నాలుగు గెరిల్లా దళాలు తిరుగుతున్నాయని భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఈ ప్రాంతాల్లోనే అమర వీరుల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు సైతం కనిపించాయి. తాము స్తబ్దుగా లేమని, క్రియాశీలంగానే ఉన్నామని చెబుతూ తమ ఉనికిని చాటుకుంటూ దళాలు తిరుగుతున్నాయి. వాస్తవానికి గత ఏడాది ఉత్తర తెలంగాణలో పదిమంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. ఇది పెద్దదెబ్బ. అంతేగాక అనారోగ్యంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్ కన్నుమూయడం, ఇతర అనూహ్య పరిణామాల వల్ల గత ఏడాది కాలంగా మావోయిస్టులు స్తబ్దుగా నిస్తేజంగానే ఉన్నారు. అటు ఆంధ్ర, ఒడిశా సరిహద్దు (ఏఓబి) ప్రాంతంలోనూ అలజడి కనిపించింది. ఏఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ జులైలో ఓ బహిరంగ లేఖను విడుదల చేస్తూ జులై 28న ప్రారంభమయ్యే అమరవీరుల వారోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అక్కడక్కడా గత ఏడాదికాలంగా ఉద్యమం స్తబ్దుగా ఉంది. ఏఓబికి చెందిన 12 మంది కీలక మావోయిస్టులు మరణించడంతో వారికి కోలుకోలేని దెబ్బతగిలింది. అంతేగాక కేంద్ర కమిటీ సభ్యులు తపన్, చింతన్, అంబన్, సాకేత్‌లు అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్రకు చెందిన సిసి సభ్యుడు, కీలకనేత మిలింద్ తేల్ తుమ్డే ఎన్‌కౌంటర్లో మరణించాడు. అలా మొత్తం 124 మందిని కోల్పోవడంతో స్థైర్యం పూర్తిగా జీరోస్థాయికి చేరుకుంది. పశ్చిమబెంగాల్‌లోని నక్సల్‌బరిలో ఉద్యమాన్ని నిర్మించిన చారుమజుందార్ 1972 జులై 28న మరణించడంతో ఇతర నక్సలైట్లు మావోయిస్టు అమరుల స్మరణలో ప్రతి ఏడాదిజులై 28నుంచి ఆగస్టు చివరి వారం పాటు ఈ సంస్మరణోత్సవాలు ఆనవాయితీగా జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ సంవత్సరంతో చారుమజుందార్ మరణించి యాభై ఏళ్లు నిండిన సందర్భం. భారత మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ (ఎంసిసిఐ) వ్యవస్థాపక నాయకుడు కన్హయ్ ఛటర్జీ మరణించి నలభైఏళ్లు నిండిన సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా ఉత్సవాలు జరపాలని పార్టీ నిర్ణయించినప్పటికీ ఆశించిన స్థాయిలో హడావిడి ఏమీలేకుండా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండానే ఆ ఉత్సవాల్ని మమ అనిపించారు. 2004లో పీపుల్స్‌వార్, ఎంసిపిఐ విలీనమై మావోయిస్టు పార్టీగా అవతరించాక ఇంత చప్పగా ఏనాడూ సంస్మరణ వారోత్సవం జరగలేదు. కేవలం ఏఓబి, తెలంగాణలోనే గాక దేశవ్యాప్తంగానూ గతంలో మాదిరి వారి దూకుడు లేదు. కేంద్ర కమిటీసభ్యులు, వివిధ రాష్ట్రాల నాయకులు లొంగిపోవడం, అరెస్టు కావడం, ఎన్‌కౌంటర్లలో మరణించడంతో వాతావరణం పూర్తిగా నిరాశాజనకంగా మారింది. అది కాస్త వారి కార్యకలాపాల్లో ప్రతిఫలించింది. ఒక దశలో దెబ్బ మీద దెబ్బ బలంగా తగడంతో పార్టీలో నెంబర్‌టుగా ఉన్న నాయకుడు అరెస్టు కావడంతో ఆ పార్టీ పూర్తిగా అగమ్యగోచర స్థితిలోకి జారుకుంది. పైగా కొత్త చేరికలు లేవు. కేంద్ర ప్రభుత్వం వారి ఆదాయ వనరులను పూర్తిగా కట్టడి చేయడంతో వారి కష్టాలు మరింతపెరిగాయి. ప్రజాసంఘాలు, కవర్ సంఘాలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ఉక్కుపాదం మోపడంతో, నిఘా సంస్థలు ఆధునిక పద్ధతులు అనుసరిస్తూ సమాచార సేకరణను వేగవంతం చేస్తూ సరైన సమయంలో, సరైన పద్ధతిలో కట్టడి చేయడానికి దాడులు జరపడానికి సిద్ధమవడంతో పూర్వమున్న వెసులుబాటుమావోలకు మృగ్యమైంది. ఇట్లా అన్ని వైపుల నుంచి ప్రభుత్వం కమ్ముకు రావడంతో కామ్రేడ్ల కాళ్లు, చేతులు ఆడకుండా పోయాయి. ఓ రహస్యపార్టీకిది బలమేనని వాదించే వారున్నప్పటికీ వర్తమాన పరిస్థితుల్లో అలా ఏమి కనిపించడం లేదు. ఎంత రహస్య పార్టీ అయినప్పటికీ పూర్తిగా అడవులకు, అరణ్యాలకు అంకితమైతే కుదరదు కదా? ఛత్తీస్‌గఢ్ సుకుమాజిల్లాలోని అడవుల్లో కొన్ని కార్యక్రమాలను పరిమితమైతే ఏమిటి ప్రయోజనం? ఇప్పటికే బస్తర్ అడవుల్లో మావోలను కట్టడి చేసేందుకు పూర్తి శిక్షణ పొందిన ఆధునిక ఆయుధాలు, ఇతర సాధన సంపత్తిలో సిఆర్‌పిఎస్ బలగాలు వేలసంఖ్యలో మోహరించాయి. ఆయా రాష్ట్రాల పోలీసులు, నక్సల్స్, వ్యతిరేక ప్రత్యేక దళాలు సరేసరి. వామపక్ష తీవ్రవాద ప్రభావంగల ప్రాంతాల్లో ప్రభుత్వం దశాబ్దాలుగా అనేక అభివృద్ధిపనులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోంది. ఆ పథకాల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆదివాసీలు, ఇతరులు వాటిని అందుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నయారామ్‌పూర్‌గాని, బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్ తదితర నగరాలను సామాజిక మాధ్యమాల్లో తిలకిస్తే దేశంలోని మిగతా నగరాలకు పట్టణాలకు ఏమి తేడా కనిపించదు. ప్రధాన నగరాలలోని అన్ని వసతులు, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, దేవాలయాలు, యాత్రాస్థలాలు, సాంస్కృతి వేదికలు, కంప్యూటర్ శిక్షణా కేంద్రాలు, ఐటి సంస్థలు సజావుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి మావోయిస్టుల భావజాలానికి ప్రాసంగికత ఎక్కడిది? తెలంగాణలోని హైదరాబాద్ ద్వితీయశ్రేణి నగరాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఎపిలోని విశాఖ, విజయవాడ, తిరుపతి, కర్నూలు లాంటి చోట్ల మావోయిస్టుల ప్రభావం ఎలా ఉందో ఛత్తీస్‌గఢ్ నగరాల్లో, పట్టణాల్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడే ఎక్కువ మంది ప్రజలు నివసిస్తున్నా కేవలం దండకారణ్యంలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివాసీలు తమకు మద్దతు ఇస్తున్నారని భావిస్తూ మొత్తం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ తమ ఇలాకా అన్నట్టు ప్రచారం చేస్తూ ప్రజల్ని మభ్యపుచ్చితే ఎలా? తమ పార్టీకి మద్దతునిస్తున్నారని చెప్పే ఆదివాసీలు నిరక్షరాస్యులు. వారికి ఇప్పుడు కావలసింది సిద్ధాంత పాఠాలు కాదు. అక్షర జ్ఞానం, లోకం పోకడ తెలియాలి. వీటికి దూరంగా పెడుతూ మావోలు తమ రాజ్యాధికార కాంక్ష నెరవేర్చుకోవడం కోసం వారిని సమిధల్ని చేయడం సమంజసమవుతుందా? 21వ శతాబ్దంలో ఇది ఆహ్వానించదగ్గ అంశమేనా? ఒకవైపు భూనభోనాంతరాలు దద్ధరిల్లేలా దేశ స్వాతంత్ర్య అమృతోత్సవాలు వజ్రోత్సవాలు జరుగుతున్న విషయాన్ని సైతం పట్టించుకోకుండా తాము పట్టిన కుదేలుకు మూడేకాళ్లు అన్న చందంగా 150 ఏళ్ల క్రితపు పరాయి దేశపు సిద్ధాంతాల్ని ఈ దేశంలో ముఖ్యంగా ఆదివాసీ సమాజంపై రుద్దాలని ప్రయత్నించడం, ఆయుధాలతో గద్దించడం ఏమేరకు సబబు అవుతుంది? హేతుబద్ధమనిపించుకుంటుంది? జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల్ని మావోలు పట్టించుకోవలసిన పనిలేదా? ప్రపంచంలో ఏ మూలనైనా వారికి అనుకూల పరిస్థితి కనిపిస్తోందా? లేదు. మరి అలాంటప్పుడు అమాయకుల ఇంత ప్రాణనష్టం, ఆస్తినష్టం విధ్వంసంఅవసరమా? అందరూ ఆలోచించాల్సిన అంశమిది. కాదంటారా? ●



*దేశ స్వాతంత్ర్య అమృతోత్సవాలు వజ్రోత్సవాలు జరుగుతున్న విషయాన్ని సైతం పట్టించుకోకుండా తాము పట్టిన కుదేలుకు మూడేకాళ్లు అన్న చందంగా 150 ఏళ్ల క్రితపు పరాయి దేశపు సిద్ధాంతాల్ని ఈ దేశంలో ముఖ్యంగా ఆదివాసీ సమాజంపై రుద్దాలని ప్రయత్నించడం, ఆయుధాలతో గద్దించడం ఏమేరకు సబబు అవుతుంది? హేతుబద్ధమనిపించుకుంటుంది? జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల్ని మావోలు పట్టించుకోవలసిన పనిలేదా? ప్రపంచంలో ఏ మూలనైనా వారికి అనుకూల పరిస్థితి కనిపిస్తోందా? లేదు. మరి అలాంటప్పుడు అమాయకుల ఇంత ప్రాణనష్టం, ఆస్తినష్టం విధ్వంసం అవసరమా? అందరూ ఆలోచించాల్సిన అంశమిది. కాదంటారా?*

# రాత్రిళ్లు అంధకారంగా కళాశాల రహదారి



ఎ కొండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావు పాలెం ఎపి అంబేద్కర్ పాఠశాల/కళాశాలకు జాతీయ రహదారి నుండి కళాశాల సుమారు 1 కి.మీ దూరంలో ఉన్న రహదారికి వీధి దీపాలు లేకపోవడంతో జాతీయ రహదారి నుండి కళాశాల వరకు అంధకారంగా మారటంతో విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట ఈ విద్యార్థులకు అత్య వసర వైద్యసేవలు అందించాలంటే వర్షాకాలంలో అంధకార బంధురంగా ఉండటం వల్ల వైద్య సేవల కోసం విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

# 'గురుకుల' విద్యార్థులకు ఉదయభాను పరామర్శ

జగ్గయ్యపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త :పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జ్వరాల బారినపడి చికిత్స పొందుతున్న విద్యార్థులను శనివారం ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను పరామర్శించారు. ఈసందర్భంగా వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు సోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి



గృహాల్లో మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేసి విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు కృషిచెయ్యాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీళ్ళ ట్యాంకులు, టాయిలెట్లు, డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు, అక్బర్‌ఖాన్, కౌన్సిలర్ పందుల రోశయ్య, పార్టీ నాయకులు ఆకుల శ్రీకాంత్, నాని, ఆవాల భవానీప్రసాదు, వైద్యాధికారులు డాక్టర్ విజయరామన్, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం పాల్గొన్న ప్రభుత్వవిప్ ఉదయభాను ఆకస్మికంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మండలానికి రెండు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆసుపత్రులకు వెళ్ళేందుకు ఇబ్బందులు పడకుండా మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఆరోగ్య కేంద్రంలోని వైద్యసిబ్బంది కూడా నాణ్యమైన వైద్యసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ నోముల అనిల్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి అనూష, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గ్రామ ముఖ్య వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం

జగ్గయ్యపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త : జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ



కార్యక్రమాన్ని ధర్మజాగరణ సమితి సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచార్యులు స్వామివారికి అభిషేకాది అర్చనలు, అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు.

# విజయవాడ వార్త



# మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యత్వానికి జగదీష్ రాజీనామా

జగ్గయ్యపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త :జగ్గయ్యపేట పట్టణ వైఎస్ఆర్‌సిపిలో వర్గవిభేదాలు తలెత్తాయి. ఎనిమిదేండ్లుగా పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షపదవిలో కొనసాగుతున్న చౌడవరపు జగదీష్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. పార్టీ నాయకులు బుజ్జగించే ప్రయత్నాలుచేసిన ఆయన తనకు అవమానం జరుగుతుందంటూ రాజీ ప్రయత్నాలను తిరస్కరించారు. శనివారం పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షపదవితోపాటు ఇంకా ఏడాది కూడా పూర్తికాని మున్సిపల్ కో-ఆప్షన్ పదవికి కూడా రాజీనామా చేశారు. మున్సిపల్ కమిషనర్ రాం భూపాలరెడ్డికి రాజీనామా లేఖను అందజేశారు. సాయంత్రం కోదాడ రోడ్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామాచేస్తూ ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభానుకు రాజీనామ లేఖపంపుతున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఎంఎల్ఏ ఉదయభాను వద్ద ఒక కోటరీ



నడుస్తోందని, తనను తొక్కివేసే ప్రయత్నాలు చేస్తున్నారని, తనపట్ల దుష్ప్రచారాలు కూడా చేస్తున్నారని వాటివల్ల తాను మనస్థాపం చెందినట్లు పేర్కొన్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్ళానని అయినా ఆయన బిజీగా ఉంటున్నారని, ఒక్కరై పోయారని, స్పందించలేని పరిస్థితిలోవున్నారని అది మా దురదృష్టమని అన్నారు. సొంత సామాజికవర్గాన్ని కాదని బయట ప్రయాణంచేస్తున్నాను, పార్టీ కోసం కష్టపడ్డాను, ప్రతిపక్షంలో వుండగా నాపై, నాభార్యపై కూడా కేసులు పెట్టారు భరించాను, నష్టపోయాను అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. నన్ను ప్రత్యర్థులు ఎన్నోరకాలుగా ఇబ్బందులు పెట్టారు, ఆర్థికంగా, వ్యాపారపరంగా నష్టపెట్టారంటూ అయినప్పటికీ ఎప్పుడూ ఎవరితో నేను లాలూచీపడలేదన్నారు. ప్రసుత్తతం కొన్ని చెప్పుకోలేని చిన్నచిన్న కారణాల వలన మనస్థాపానికి గురయ్యానన్నారు. కుటుంబ పరమైన బాధ్యతలు చూసుకోవాల్సి వుందని అందుకే రాజీనామాలు సమర్పించానని అన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి, ఎంఎల్ఏ ఉదయభాను పట్ల తన అభిమానం అలాగేవున్నదని, పార్టీలో సామాన్య కార్యకర్తగానే కొనసాగాలనుకుంటున్నాని పేర్కొన్నారు.

# 'కూలీలకు అన్నక్యాంటీన్ వరప్రసాదం'

జగ్గయ్యపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త : పట్టణంలోని అన్న క్యాంటీన్ రోజువారి కూలీలకు వరప్రసాదంగా పరిణమి స్తుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు. మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, సత్కరించారు. బదరినారాయణ, చిన జయ రాముడు, ఖమ్మం పట్టణానికి చెందిన దివంగత మేడా వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారులు శనివారం అన్నక్యాంటీన్‌కు వితరణతో భోజనాలు ఏర్పాటుచేశారు. టిడిపి నాయకులు శ్రీరాం సాయిప్రసాదు, శ్రీరాం ధనుంజయ, నూకల కుమార



మాజీ ఎంఎల్ఏ రాజగోపాల్ పర్యవేక్షణలో శనివారానికి 50 రోజులుగా పేదలకు భోజనాలు పంపిణీచేస్తున్నారు. ఎన్‌టి రామారావు శత జయంతి వేడుకల సందర్భంగా మాజీ ఎంఎల్ఏ రాజగోపాల్ సోదరులు, జగ్గయ్యపేట మున్సిపల్ ప్రథమ ఛైర్మన్ శ్రీరాం బదరినారాయణ, మాజీ జయంతిపురం సర్పంచ్ శ్రీరాం చిన జయరాముడు పుట్టిన రోజు వేడుకలను అన్నక్యాంటీన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌చేసి పంచి పెట్టారు. బదరినారాయణను పూలమాలలు, శాలు వాలతో రాజ, నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, మేకా వెంకటేశ్వర్లు, నూకల కుమారరాజ, పేరం సైదేశ్వరరావు, సామినేని మనోహర్, మైనేని రాధాకృష్ణ, యలమంచిలి రాఘవ, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, చింతా శేషానందం, అట్లూరి వెంకటేశ్వర్లు, రాటకొండ శేషగిరి, బొందిలి బాలాజీసింగ్, గెల్లా వైకుంఠరావు, కె సైదులు, చిట్టి, ఎం పవన్, అక్బర్, కె నాగేశ్వరావు, జి కొండ, సిహెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ మరణాలను నియంత్రించండి సారూ

ఎ కొండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలంలో కిడ్నీ మహమ్మారి కోరల్లో చిక్కుకుని గత నెలన్నర రోజుల్లో సుమారు 25మంది గిరిజనులు, ఎస్సీ, బిసి వర్గాల కిడ్నీ రోగులు పిట్టల్లా రాలిపోతున్నా, కనీసం బాధిత కుటుంబాల పరామర్శకు రాకపోవడం, కృష్ణా శుద్ధి జలాలు, దీప్లానగర్ పైలట్ ప్రాజెక్ట్ నిర్మించి పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయిస్తానన్న హామీ ఏమైందని టిడిపి మండల ఉపాధ్యక్షుడు టిడిపి మండల ఉపాధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్, టిడిపి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావతు భీమా నాయక్ ప్రశ్నించారు. మాధవరం గ్రామంలో గురువారం రాత్రి, నీలపాల వెంకటేశ్వరరావు మృతితో ఇప్పటి వరకు మొత్తం 25 మందికి పైగా మృతి చెందారని గత కొన్నేళ్లుగా ఈ మండలంలో కబళిస్తున్న ఈ కిడ్నీ రోగులకు సంబంధించి టిడిపి, సిపిఎం, సిపిఐ గిరిజన సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో ఆందోళనలు, ధర్నాలు నిర్వహించగా, ఇటీవల కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఈ మండలానికి మంజూరు చేసిన డయాలసిస్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే తిరువూరు ఏరియా ఆసుపత్రికి తరలించి, అక్కడ ఏర్పాటు చేయడం వల్ల అక్కడ కిడ్నీ డాక్టర్ సరిగా లేకపోవడంతో బాధితులు విజయవాడ - నూజివీడు ఆసుపత్రులకెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్నారని, ఈ మండలంలో ఈ రోగులకు అంబులెన్స్ సౌకర్యం కూడా సరిగా లేదని పీక్లానాయక్, భీమా నాయక్ ఆరోపించారు. ఇకనైనా మాట తప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రి అధికార పార్టీ నాయకులు కళ్లు తెరచి ఈ గిరిజన మండలం శ్రీకాకుళం జిల్లా మరో ఉద్దానం కాకుండా బాధిత గిరిజన, హరిజన, బిసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, భవిష్యత్ తరాల వారికి ఈ కిడ్నీ జబ్బు



సోకకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆదుకోవాలని పీక్లా నాయక్, భీమా నాయక్ ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయని పక్షంలో త్వరలో మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను బాధిత కుటుంబాల ఆధ్వర్యంలో దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని పీక్లానాయక్, భీమానాయక్ ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయని పక్షంలో త్వరలో మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను బాధిత కుటుంబాల ఆధ్వర్యంలో దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని పీక్లానాయక్, భీమానాయక్ ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పరవశింపజేసిన గజల్ శ్రీనివాస్ గానకచేరి



గుంటూరు కల్చరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త : సుప్రసిద్ధ గజల్ గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ శనివారం సాయంత్రం శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో నిర్వహించిన గజల్ గానకచేరి ఆహుతులను పరవశింప చేసింది. పల్నాడు జిల్లా చింతపల్లి గ్రామంలోని అతి పురాతన శ్రీవిష్ణు పంచాయతన క్షేత్ర జీర్ణోద్ధరణ నిధులు సేకరణకై జరిగిన ఈ కార్యక్రమాన్ని సేవ్ టెంపుల్స్ సంస్థ, ఠాగూర్ మెమోరియల్ థియేటర్ సంయుక్తాధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా టిఎంటి ట్రస్టు లోగోను ప్రముఖులు ఆవిష్కరిం చారు. గజల్ శ్రీనివాస్ పలు గీతాలను మనో హరంగా ఆలాపించి ఆహుతులను తన్మయులను చేశారు. రాష్ట్ర మాజీమంత్రి కన్నాలక్ష్మీ నారాయణ, ఆతుకూరి ఆంజనేయులు చిట్టిపోతు మస్తానయ్య, బొల్లేపల్లి సత్యనారాయణ, గుడిమెళ్ళ కూర్మనాధస్వామి, అమ్మ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొని గజల్ శ్రీనివాస్‌ను అభినందనలతో ముంచెత్తారు. టిఎంటి ట్రస్టు కార్యదర్శి పి. రామచంద్రరాజు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ లక్ష్మీనారాయణ, చింతపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# 30న ఎ కొండూరు మండల సమావేశం

ఎ కొండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 30న (మంగళవారం) మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడివో ఇన్‌చార్జ్ పివిస్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశాన్ని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి ముఖ్య అతిధిగా, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పిఎసిఎస్‌ల ఛైర్‌పర్సన్‌లు హాజరు కావాలని అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికలతో పూర్తి సమాచారంతో హాజరు కావాలని నాగేశ్వరరావు తెలిపారు.

# ప్రతిఒక్కరూ నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలి: డా. అరవింద్ రాయ్



విజయవాడ, ఆగస్టు 27, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ నేత్ర దాన ప్రతిజ్ఞ చేయాలని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నేత్ర విభాగాధిపతి డా. అరవింద్‌రాయ్ పిలుపునిచ్చారు. నేత్రదాన ప్రాధాన్యతపై ప్రజలందరికి అవగాహన కల్పించేలా ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవం జరుగుతుందన్నారు. సంవత్సరమంతా, ముఖ్యంగా ఈ పక్షం రోజుల్లో తమ సంస్థ కేంద్రాల్లో అంతటా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్నియా అంధత్వాన్ని పరిష్కరించడంలో భాగంగా నాణ్యమైన కార్నియా టిస్యూల లభ్యత అడ్డంకిగా వుండకుండా చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. భారతదేశంలో 2 మిలియన్లకు పైగా కార్నియా లోపంతో అంధత్వం వున్నవారికి కంటిచూపునివ్వడమే తమ ధ్యేయంగా పేర్కొన్నారు. దీన్ని దృష్టిలోవుంచుకుని అందరూ నేత్రదానం చేయాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేయడంపై వున్న అపోహలను వీడి నేత్ర దానం చేసేలా తాముప్రోత్సహిస్తున్నామన్నారు.

# చోరీకేసులో నిందితుల అరెస్టు



ముదినేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త: ముదినేపల్లి మండలం పెద్ద కామనపూడి గ్రామానికి చెందిన రాజులపాటి వీరమ్మ ఇంట్లో ఈనెల 18న అదేగ్రామానికి చందిన పెదరుమాళ్ల వీరసుబ్రహ్మణ్యం, పెరుమాళ్ల వీరాంజనేయులు వీరమ్మ ఇంటి నుంచి బంగారు అపహరించారు.. పోలీసుల కథనం ప్రకారం ఒంటరిగా ఉంటున్న వీరమ్మను కొద్దిరోజులుగా గమనించి ఈనెల 18న రాత్రి సుబ్రహ్మణ్యం ఇంట్లోకి ప్రవేశించి దాక్కుని ఉండగా, వీరాంజనేయులు బయటకాపలా కాయగా, వీరమ్మ నిద్రిస్తున్న సమయంలో సుబ్రహ్మణ్యం తన వెంట తీసుకెళ్లిన సేనక రాయితో వీరమ్మ తలపై మోది ఆమె వద్ద నుంచి మూడు బంగారు గాజులు, గొలుసు అపహరించి పరారయ్యారు.. వీరమ్మ తాలూకా బంధువుల ఫిర్యాదు మేరకు కైకలూరు సిఐ వైవిఎల్ నాయుడు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేయగా, మదినేపల్లి ఎస్ఐ షణ్ముకసాయి ఎంతో చాకచక్యంగా చోరీ చేసిన నిందితులను పసిగట్టి కలిదిండి మండలం కోరుకొల్లుగ్రామం వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని వారినుంచి బంగారుగాజులు, గొలుసును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.. శనివారం ఉదయం నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నాగబాబు, శ్రీకాంత్‌లను ఉన్నతాధికారి అభినందించారు.


కెనరా బ్యాంక్ Canara Bank
కానుమోలు బ్రాంచ్ (13346)
కానుమోలు, కృష్ణా జిల్లా-521106
ఫోన్: 08656-242075, 9440905125

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1) M/s హన్నా ఇండస్ట్రీస్, ఇంటి నెం.6-47, బాపులపాడు మండలం, కానుమోలు-521106 (ఋణగ్రహీత).
(2) శ్రీమతి కూరపాటి సునీత రాణి (ప్రొప్రయిటర్), భర్త: కె ఎ ఎల్ గాంధీ, ఇంటి నెం.6-47, బాపులపాడు మండలం, కానుమోలు-521106 (ఋణగ్రహీత).
(3) శ్రీ. కూరపాటి అబ్రహాం లింకన్ గాంధీ, తండ్రి: లేటు జాకీరయ్య, ఇంటి నెం.6-47, బాపులపాడు మండలం, కానుమోలు-521106 (హామీదారు).
(4) శ్రీ శెట్టి ధర్మారావు, తండ్రి: జోసఫ్, డి.నెం. 4-53-83-1, నెహ్రూ రోడ్డు, సాల్వేషన్ ఆర్మీ చర్చి ఎదురుగా, ఐతానగర్, తెనాలి-522201 (హామీదారు).
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, కానుమోలు బ్రాంచ్ నుండి M/s హన్నా ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి కూరపాటి సునీత రాణి పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| MSME టర్మ్ లోన్ అకౌంట్ నెం. 33469450001156 | రూ.50,00,000/- & 02.12.2020 | రూ. 56,77,669.86/- | 13.50% |
| OD/OCC అకౌంట్ నెం. 33461400002075 | రూ.22,50,000/- & 02.12.2020 | రూ. . 23,27,321.51/- | 11.90% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 27.06.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.80,04,991.37/- (అక్షరాల ఎనభై లక్షల నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఒక్క రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**
చరాస్తి: నాన్ వోవెన్ క్యారీ బ్యాగ్స్ తయారీ కొరకు మెషినరీ. టైటిల్ హోల్డర్: M/s హన్నా ఇండస్ట్రీస్.
స్థిరాస్తి: ఐటమ్ నెం.1: కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, కానుమోలు గ్రామం, సర్వే నెం. 525, డి.నెం.1-180 (కొత్త) కలిగిన 189 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు: కూరపాటి నాగేంద్రం యొక్క స్థలం - 45 అ॥, దక్షిణం: పంచాయితీ బజారు - 37 అ॥, పడమర: దాలు అప్పలస్వామి యొక్క స్థలం - 45.11 అ॥, ఉత్తరం: కూరపాటి జాకబ్ యొక్క స్థలం - 37 అ॥.
ఐటమ్ నెం.2: కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, కానుమోలు గ్రామం, సర్వే నెం.525, డి.నెం.1-180 (కొత్త) కలిగిన 348 చ॥గ॥ల స్థలంతో అందులోని ఆర్.సి.సి. టెర్రాస్డ్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: కూరపాటి అబ్రహాం లింకన్ గాంధీ యొక్క భూమి, దక్షిణం: పంచాయతీ బజారు, పడమర: ఎమ్ఎస్‌కె రోడ్డు, ఉత్తరం: శ్రీ కూరపాటి జ్ఞాన ప్రకాష్ యొక్క భూమి.
టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ. కూరపాటి అబ్రహాం లింకన్ గాంధీ, తండ్రి: లేటు జాకీరయ్య.
తేది: 20.07.2022, ప్రదేశం: కానుమోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ఉయ్యూరు బ్రాంచ్ (13741)
ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
☎ 08676-233030, 9491309297

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1). తూములూరి వెంకట శేషగిరిరావు, తండ్రి: శ్రీరామ శర్మ, డి.నెం. 2 38, శివాలయం వీధి, ఉయ్యూరు-521165 (ఋణగ్రహీత).
(2). సుబ్రహ్మణ్యం కంచిబొట్ల, తండ్రి: వెంకట సత్యనారాయణ, డి.నెం. 25 39, కొత్తపేట, పామర్రు-521157 (హామీదారు).
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచ్ నుండి శ్రీ తూములూరి వెంకట శేషగిరిరావు గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ అకౌంట్ 37417740001597 | రూ. 14,58,000/- తేది: 03.03.2016 | రూ. 13,94,330.52 /- | 10.9% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 01-04-2021 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.13,94,330.52/- (అక్షరాల పదమూడు లక్షల తొంభై నాలుగు వేల మూడు వందల ముప్పై రూపాయలు మరియు యాభై రెండు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.
**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**
కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రీ, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియా, ఆర్.ఎస్.నెం. 1043, నమోదు డోర్ నెం. 11-31, మొత్తం 190.46 చ॥గ॥ లేదా 159.22 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 38 చ॥గ॥, హద్దులు: తూర్పు: వల్లూరుపు నాగేశ్వరరావు యొక్క స్థలాలు, దక్షిణం: కూసవరెడ్డి చలపతిరావు యొక్క ఇంటి స్థలం, పడమర: పంచాయితీ బజారు, ఉత్తరం: మెహరాజున్నీసా యొక్క స్థలం.
పైన తెలిపిన మొత్తం స్థలంలో "దుర్గా టవర్స్", గ్రౌండ్ ఫ్లోర్ నందు ప్లింత్ ఏరియా 728 చ॥అ॥ కలిగి అసంపూర్తి నిర్మాణంలోనున్న సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 1 అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, దక్షిణం: ఉమ్మడి దారి, పడమర: పార్కింగ్, ఉత్తరం: ఉమ్మడి దారి.
టైటిల్ హోల్డర్: శ్రీ తూములూరి వెంకట శేషగిరిరావు, తండ్రి: శ్రీరామ శర్మ.
తేది: 14.06.2021, ప్రదేశం: ఉయ్యూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
కానూరు VRSEC బ్రాంచ్ (13367) బందర్ రోడ్డు, ఆటోనగర్ విజయవాడ. ఫోన్: 0866-2582336.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) M/s సాయి ప్రభు ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: వండి శివ పార్వతి, భర్త: డా. పి. శ్రీనివాస చక్రవర్తి, ఫ్లాట్ నెం. 73, ఎపిఐఐసి, మహిళ ఇండస్ట్రియల్ ఏరియా, సూరంపల్లి, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా-521212 (ఋణగ్రహీత).
2) M/s సాయి ప్రభు ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: పి. శివ పార్వతి, హెచ్.నెం. 29-6-36, నక్కల రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ-520002 (ఋణగ్రహీత).
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కానూరు VRSEC బ్రాంచ్ (13367) నుండి M/s సాయి ప్రభు ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: వండి శివ పార్వతి గారు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| MSME లోన్ 33677910000191 | రూ.70,00,000/- తేది. 09-10-2015 | రూ. 26,65,867.94/- | 10.30% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 27-11-2018 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.26,65,867.94/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల అరవై ఏడు రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**
చరాస్తి: (1). VEC M 300 Automatic Moulding Line (MS/SS) with Storage Tank and Auto Feeding Tank and Auto Feeding Systems with Pump. Make: Varsha Engineering Co – 1 set. (2). Horizontal Flow Pack Machine for Bar Packing with outfeed Conveyor, Cross Conveyor Unit, Spare Box and other parts. Make:3 Teck Engineering – 1 No. (3). Air Compressor-ELGI make with 7.5 HP Motor and Stater, 220 Ltr Tank and with all standard fittings – 1 No. (4). 5.5 TR Ductable Split Air Conditioners with ducting and other ancillary works – 2 Sets. టైటిల్ హోల్డర్ పేరు: M/s సాయి ప్రభు ఇండస్ట్రీస్.
స్థిరాస్తి: సూరంపల్లి గ్రామం, ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్, సర్వే నెం. 372,369/2,371,369, 368,371,369/1, ఫ్లాట్ నెం. 73 నందు 610 చ॥గ॥ లేదా 512.400 చ॥మీ॥ ఫ్యాక్టరీ భూమి మరియు అందులో నిర్మించిన గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన ఫ్యాక్టరీ బిల్డింగ్. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 72, దక్షిణం: ఫ్లాట్ నెం. 77, పడమర: ఫ్లాట్ నెంలు. 74,75, ఉత్తరం:12 మీ॥ వెడల్పు రోడ్డు. టైటిల్ హోల్డర్ పేరు: M/s సాయి ప్రభు ఇండస్ట్రీస్.
తేది: 22-08-2022, ప్రదేశం:విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## హైవే రహదారిలో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు

**రేపల్లే, అగస్ట్ 27, ప్రభాతవార్త;** బాపట్ల నుండి రేపల్లే వరకు ఉన్న 216 జాతీయరహదారిలో ప్రమదాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ అన్నారు. శనివారం స్దానికక రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ నిమిత్తం వచ్చిన ఎస్పీ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల విషయమై సంబంధిత సిఐ. ఎస్‌లను అడిగి తెలుసుకున్నారు. కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారిలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రెకర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసకుంటున్నామన్నారు. ఆ ప్రాంతాల్లో పోలీసులను ఏర్పటు చేస్తామన్నారు. ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘాలు సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి సిఎం కార్యలయం ముట్టడి ఛలో విజయవాడ కార్యక్రమానికి పులుపునిచ్చారని వాటికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా ఉద్యమాల పిలుపుమేరకు సిఎం గృహం ముట్టడి కార్యక్రమానికి కానీ చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళితే వారిపై చర్యలతో పాటు వారి ఉద్యోగాలకు కూడా ఇబ్బందులు ఎదురౌతాయని తెలిపారు. పోలీసు నిబంధనల ప్రకారం గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు జరుపుకోవాలని సూచించారు. నిమజ్జన సమయము ముందుగా తెలియజేసి అనుమతులు పొందాలని తెలిపారు. తొలుత రూరల్ పోలీసు స్టేషన్ ఎదుట ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ శివశంకర్ చొడాయపాలెం , అడవులదీవి, నిజాంపట్నం , చెరుకుపల్లి ఎస్‌ఐలు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## ధరలను నియంత్రించలేని ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

**పొన్నూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

వివిధ రకాల పన్నులతో ప్రజలను బాదుతున్న వైకాపా ప్రభుత్వానకి ప్రజలు బుద్ధి చెప్పాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని పెద ఇటికంపాడు గ్రామంలో శనివారం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. చెత్త మీద కూడా పన్ను వేసిన ప్రభుత్వం



ఏదైనా ఉందంటే అది ఒక్క వైకాపా ప్రభుత్వమేనన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేని ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారన్నారు. జగన్మోహనరెడ్డి పాలన అంతా అవినీతి, అక్రమాల, అన్యాయాల ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసుల పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, గరిగంటి సాయిబాబు, ఆశీర్వాదం, బుడ్డా బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ రోబోలదే భవిష్యత్

### - డీఆర్‌డివో సైంటిస్ట్ ఎఫ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్‌కుమార్

**పొన్నూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** భవిష్యత్తులో ఇండస్ట్రియల్ రాబోల హవా రాబోతుందని హైదరాబాదులోని డిఆర్‌డివో సైంటిస్ట్ ఎఫ్, మేనేజ్‌మెంట్ సర్వీసెస్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.అనీల్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని



**భవిష్యత్తు రోబోలదే అని సూచించే కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అతిథులు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్లు, అధ్యాపకులు తదితరులు**

మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో అడ్వాన్సెస్ ఇన్ మోడలింగ్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించిన మూడో జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌ను శనివారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి.అనీల్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆటోమొబైల్స్, వ్యవసాయం, హాస్పిటల్స్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్ని రంగాలలోను రోబోలను వినియోగిస్తారని తెలిపారు. వాహనాలను కూడా రోబోలే నడుపుతాయని పేర్కొన్నారు ప్రపంచ అవసరాలకు తగ్గట్లు విద్యార్థులు పరిశోధనలకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నలుగురు అంతకుమంచి సమూహాలుగా ఏర్పడి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండిపోయిన చెట్లను తొలగించండి మహాప్రభో!!

**పొన్నూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** నష్టం జరిగాక స్పందించడం కన్నా నష్టం జరగకుండా చూసుకోవడం ఉత్తమమని పలువురు ప్రజలు వాపోతున్నారు. జిబీసీరోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు ఎండిపోయి మోడై దర్శనమిస్తున్నాయి. ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ వృక్షాలు పెలుసుగా మారి గాలికి కొమ్మెలు విరిగిపోయి రోడ్డుపై ప్రయాణించే వారిపై పడుతూ గాయాలపాల్జేస్తున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు, ఈదురు గాలులకు పెద్ద పెద్ద మహా వృక్షాలే నేలవారిపోతున్నాయి. ఇక ఎండిపోయిన వృక్షాల సంగతైతే చెప్పలేం. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి జీబీసీ రోడ్డుకు ఇరువైపులా ఎండిపోయి, మోడై, పెలుసుబారిపోయిన వృక్షాలను తొలగించి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని పలువురు ప్రజానీకం కోరుతున్నారు.

## నీటిలో మునిగి విద్యార్థి మృతి

**పొన్నూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** చేతికి అందివచ్చిన కొడుకు తమ కష్టాలను తీరుస్తాడనుకొన్న ఆ తల్లిదండ్రులకు విషాదమే మిగిలింది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిడుబ్రోలు 8వ వార్డు, క్యాబిన్ పేటకు చెందిన కొమరాబత్తుని పృథ్వీ(17) శనివారం కొండముది రోడ్డులోని అలవల ఛానల్‌లో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళాడు. పృథ్వీ తండ్రి అనీల్ మునిసిపాలిటీలో పారిశుధ్యాన్ని తరలించే ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అనీల్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. శనివారం కావడం కళాశాలలు, పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఇంట వద్దే ఉన్న పృథ్వీని పాల ప్యాకెట్ తెమ్మని తల్లి



చెప్పడంతో బజారుకు వచ్చాడు. బజారుకు వచ్చిన పృథ్వీకి స్నేహితులు కనిపించడంతో వారితో కలిసి అలవల ఛానల్‌లో ఈతకు వెళ్ళాడు. కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడే ఉన్న సుడిగుండంలో పృథ్వీ పడిపోవడంతో తేరుకోలేక మృతి చెంది పక్కనే ఉన్న బ్రిడ్జి కింద శవమై తేలాడు. పృథీ మృతితో ఆ వార్డులో విషాదచాయలు అలముకున్నాయి.

## కొల్లిపర మన గ్రోమోర్ వద్ద డీఏపి కోసం రైతులు ఆందోళన

**కొల్లిపర, అగస్టు 27 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర మన గ్రోమోర్‌కు శనివారం 300 బ్యాగులు డీఏపి రావటంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో మన గ్రోమోర్ సిబ్బంది డీఏపీని కొంత మంది రైతులకు మాత్రమే ఇచ్చి మిగిలిన వారికి నిలిపి వేయటంతో రైతులు ఆందోళనకు దిగారు. సాయంత్రం 6 గంటల వరకు



**కొల్లిపరలో మన గ్రోమోర్ వద్ద డీఏపి కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు**

డీఏపిని పంపిణీ చేయక పోవటంతో రైతులు డీఏపి ఇచ్చే వరకు వెళ్ళేది లేదని మన గ్రోమోర్ వద్ద భీష్మించుకుని కూర్చున్నారు. ఈ విషయాన్ని రైతులు మండల వ్యవసాయాధికారి దృష్టికి తీసుకురావటంతో ఆయన వెంటనే మన గ్రోమోర్ సిబ్బందితో మాట్లాడి ప్రతి ఒక్క రైతుకు డీఏపీ ఇవ్వాలని ఆదేశించారు. దీంతో మన గ్రోమోర్ సిబ్బంది డీఏపీని రైతులకు పొద్దు పోయే వరకు పంపిణీ చేసారు.

## డీఏపి..యూరియాను అధిక ధరలకు అమ్మితే చర్యలు

**కొల్లిపర, అగస్టు 27 ప్రభాతవార్త:** ఎరువుల డీలర్లు డీఏపి..యూరియాను అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెం, కొల్లిపర రైతులు భరోసా కేంద్రాలకు వచ్చిన యూరియా..డీఏపీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కొల్లిపర రైతు భరోసా కేంద్రాల్లో డీఏపి..యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## నో యాక్సిడెంట్ డే బందోబస్తు పరిశీలన

**బాపట్ల, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా నియమాల పై ప్రజలు పూర్తిగా అవగాహన కల్గి ఉన్నప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాలోని బాపట్ల మండలం, కర్లపాలెం, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, రేపల్లే పోలీసుస్టేషన్ పరిదిలోని నేషనల్ హైవే 216 పై గల బ్లాక్ స్పాట్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను ఆయన శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనదని రోడ్డు ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే అ వ్యక్తి పై అదారపడిన కుటుంబం ఒక్కసారిగా చిన్నాభిన్నం అయిపోతుందన్నారు. వివిధ సంఘటనల వలన సంభవించే మరణాలకంటే రోడ్డు ప్రమాదాలు వలన



**నోయాక్సిడెంట్ డే బందోబస్తు ఏర్పాట్లనుస్వయంగా పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

మరణించే వారి సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. అందువలన జిల్లా ఏర్పడినప్పటినుంచి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై దృష్టి సారించి రోడ్డు ప్రమాదాల జరిగే 74 ప్రదేశాలను బ్లాక్‌స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోనె ఏరియాలనుగా గుర్తించామన్నరు. ప్రతి శనివారం ఆ ప్రదేశాలల్లో పోలీసు సిబ్బంది అధికారులతో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి నో యాక్సిడెంట్ డే బందోబస్తు నిర్వహించటం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా రోడ్డు భద్రతా నియమాల గురించి వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన ప్రదేశాలలో జిగ్‌జాగ్ లో ఇసుకుతో నింపిన డ్రమ్ములు, జిబ్రా క్రాసింగ్ లైన్స్, స్పీడ్ బ్రేకర్స్, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ఇటివల రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను సందర్శించి అప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాల వేగాలను నివారించడానికి ఇతర శాఖల సహాకారంతో డ్రమ్స్, కోన్స్, జిల్లా క్రాసింగ్ లైన్స్ ఫైన్ బోర్డ్సు, ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎస్‌డిపివో ఎ శ్రీనివాసరావు, డిసిఆర్బిఇ ఇన్స్‌పెక్టర్ ఎం.మురలీకృష్ణ, సంబంధిత స్టేషన్‌ల ఎస్‌హెచ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది

**బాపట్ల, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రైతే రాజు అని బావించే మన రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రరవ్మ అన్నారు. పట్టణ పరిదిలోని 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో నిర్వహిస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ నాడు తెలుగుదేశం ప్రభుత్వ సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపు న్యాయకత్వ సమ్దతతో రాష్ట్రం అభివృద్ధి లో దూసుకుపోతుంటే అసత్య ప్రచారాలు, అబద్దపుహమీలతో ఒక్కచాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి వైసిపి అధికారంలోకి వచ్చిందన్నారు. వైసిపి నాయకులు దైర్జన్యాలు, దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అరాచక పాలన అందిస్తున్నారన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే ప్రజా వేదిక కూలగొట్టి తమ పరిపాలన ఏలా ఉండబోతుందో చెప్పకనే చెప్పారన్నారు. టిడిపి నాయకులు తమ



**మాట్లాడుతున్న నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రరవ్మ**

సోంత నిధులతో అన్న క్యాంటిన్‌లు ఏర్పాటు చేసి పేదవాడి కడుపు నింపుతుంటే పోలీసులు, పాలకులు కుమ్మకై వాటిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. టిడిపి పాలనలో ఇచ్చిన ఉచిత ఇసుకను నేడు అక్రమంగా మీ నాయకుల జేబులు నింపడానికి అధిక ధరకు విక్రయిస్తూ నిర్మాణ రంగం మీద పెనుభారం మోపారన్నారు. దీని వలన ఈ రంగం పై అధార పడ్డ లక్షలాది మంది దినసరి కూలీలు, కార్మికులు రోడ్డున పడ్డారన్నరు. ఒక్క చాన్స్ అంటూ మీ మాటలు నమ్మి ఇచ్చిన అవకాశాన్ని మీ రాజకీయ కక్ష్యలకు రాష్ట్ర సంపదను దోచుకోని రాష్ట్రాన్ని అగోగతిపాలు చేశారన్నారు. ఇదే మీకు చిరవ అవకాశం అన్నారు. ఒక్కో పథకానికి మంగళం పాడుతూ మద్యనిషేద హామీని తుంగలో తొక్కి నేడు మద్యాన్ని ప్రధాన అదాయ వనరుగా చేసుకున్న వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిని అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. రైతు అత్మహాత్యలకు వైసిపి ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. అందరూ కలిసి కట్టుగా పోరాడి జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపి మరలా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేలా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని కాపాడుదామన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణిన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాతా జయ ప్రయాష్‌నారాయణ, సలగల రాజశేఖర్‌బాబు, నాయకులు, పల్లం సరోజిని, పమిడి బాస్కరరావు, అబ్రార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల కలెక్టరేట్ పరిపాలనాధికారిగా పి పార్వతి నియామకం

**బాపట్ల, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

బాపట్ల జిల్లా కలెక్టరేట్ పరిపాలనాధికారిగా పి.పార్వతి శనివారం బాధ్యతలు చెపట్టారు. కలెక్టరేట్ పరిపాలనాధికారిగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పార్వతిని నియమించారు. పరిపాలనాధికారి గతంలో ముండ్లమూరు, చిన్నగంజాం మండలాల్లో తహశీల్దార్‌గా విధులు నిర్వహించారు.



## సభ్యత్వాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**కొల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామానికి విస్తృతంగా తీసుకువెళి సభ్యత్వం యొక్క ఉపయోగాలు వివరించి సభ్యత్వ నమోదు పెంచాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. శనివారం టిడిపి మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిధిగా వచ్చిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినతర్వాత సమాన్య ప్రజలపై వేస్తున్న భారాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే కార్యక్రమమే బాదుడే బాదుడు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో బాదుడే బాదుడు కార్యక్రమం



**సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**

నిర్వహించాలన్నారు. మండలంలోని ప్రతి బూత్‌లో ఓటర్ల వెరిఫికేషన్ చేయాలని, ఓట్లు తీసివేసే కుట్ర జరుగుతోందన్నారు. ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో ఉన్నారా లేరా అని పరిశీలించాలన్నారు. టిడిపి పార్టీ నూతనంగా ప్రవేశపెట్టిన యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీలన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధన్‌ప్రసాద్, వేమూరు మార్కెట్‌యార్డు మాజీవైస్‌ఛైర్మన్ ఎస్‌రాఘవరావు, టిడిపి మండల నాయకులు పి సత్యకుమార్, గుమ్మడి శివ, జివిల్ భగవాన్, జి ప్రసాద్, జ్ఞానేశ్వరి, కుటుంబరావు, సంగీతరావు, బి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వైర్‌లెస్ కమ్యూనికేషన్‌లో సయ్యద్ షఫీవుల్లాకు డాక్టరేట్

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని 18వ వార్డుకు చెందిన సయ్యద్ షఫీవుల్లా హైదరాబాద్ ఐఐటినుండి డాక్టరేట్ పొందారు. షఫీవుల్లా వైర్‌లెస్ కమ్యూనికేషన్‌లో రీసెర్చ్‌చేసి డాక్టరేట్ అందుకున్నారు. జెయన్‌టియు విజయనగరంలో బిటెక్ పూర్తిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యంటెక్ పూర్తిచేశారు. షఫీవుల్లా డాక్టరేట్ అందుకోవటం పట్ల పట్టణానికి చెందిన పలువురు అభినందనలు తెలియచేశారు.



## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### : మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం తమ ప్రభుత్వం ఎంతో కట్టుబడిఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సభకు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. అనంతరం మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్‌గా దాసరి సంధ్యను ఎకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ముఖ్య అతిధిగా



**మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలిగా ఎన్నికైన దాసరి సంధ్యకు పత్రం అందిస్తున్న మంత్రి విడదల రజిని**

పాల్గొన్న మంత్రి విడదల రజిని దాసరి సంధ్యకు కో ఆప్షన్ మెంబర్‌గా ఎన్నికైన ధృవపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి జగన్ ముందున్నారని తెలిపారు. మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్‌గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన దాసరి సంధ్యకు ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందని మంత్రి తెలిపారు. చిలకలూరిపేట మున్సిపల్ చరి త్రలో ముస్లిం సోదరుడు ఛైర్మన్‌గా చేసుకోగలిగామంటే అది జగనన్న వల్లనే సాధ్యమయిందని ఆమె అన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్లుగా చిలకలూరిపేట చరిత్రలో ఇద్దరు యస్‌సి సోదరులకు వరుసగా అవకాశం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, డిఈఈ వెంకటరమణ, వైస్ ఛైర్మన్లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, వైస్ ఛైర్మన్ కూనల సుబ్రహ్మణ్యం, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, యంపిపి దేవినేని శంకరరావు, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, సొసైటి అధ్యక్షుడు తోట బ్రహ్మాస్వాములు, రాష్ట్ర 15వ ఆర్ధిక సంఘం సభ్యుడు కోట్యానాయక్, రాష్ట్ర ముస్లిం కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, కౌన్సిలర్లు విడదల గోపి, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, చెవిటిగంటి పార్వతి, తులం సుధాకర్, పిల్లిసాగర్, ఆదంవలి, చింతపల్లి విల్సన్, మానుకొండ మాధవిరెడ్డి, షేక్ మీరాబి, షేక్ జమీలాబేగం, జాలాది సుబ్బారావు, షేక్‌మస్తాన్‌వలి, నాయబ్‌సైదాబి, షేక్ నసీమాబేగం, షేక్ కరిముల్లా, తోట నాగలక్ష్మి, చెంబేటి పార్వతి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, ములకలూరి బాజి మున్ని, షేక్ ఈసూబ్, షేక్ ఖాజాబాను, బిట్రా రాజేంద్ర, కొచ్చెర్ల విజయలక్ష్మి, రమణిబాయి మరియు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు, సిబ్బంది సేవలు అభినందనీయం

**చిలకలూరిపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సచివాలయాలు ఓ సంచలనమని, వాలంటీర్లు, సిబ్బంది సేవలు అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం పురపాలక సంఘంలో మున్సిపల్ పరిధిలోని సచివాలయ సిబ్బందికి ప్రొబేషన్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి విడదల రజిని ముఖ్య అతిధిగా



**పొబెషన్ పూర్తిచేసిన సచివాలయ సిబ్బందికి సర్టిఫికెట్ అందచేస్తున్న మంత్రి విడదల రజిని**

హజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్ధ ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరికీ ఎంతో మేలు చేయగులుగున్నామన్నారు. ప్రభుత్వ సేవలను ఇంటింటికి అందించగులుగున్నామని వాలంటీర్లు, సచివాలయసిబ్బంది బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. సచివాలయ సిబ్బంది జీతాలను రూ 15వేలనుంచి రూ 30 వేలకు పెంచి జగనన్న మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అదే చిత్తశుది తో పనిచేయాలని తెలిపారు. అవినీతికి తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్దను జగనన్న తీసుకొచ్చారని, గ్రామ, వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబందించి 500 సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇవన్నీ ప్రజలకు అందాలని చెప్పారు. పించన్, రేషన్‌కార్డు, నివేశన స్ధలాలు, తాగునీటి సరఫరా, సివిల్ పనులకు సంబందించిన సమస్యలు, వైద్యం, రెవెన్యూ, భూరికార్డులు, శిశుసంక్షేమం, డెయిరీ, వ్యవసాయం ఇలా అన్ని అంశాలకు సంబందించి 72 గంటల్లోగా సచివాలయాలు పరిష్కారాలు చూపేలా చేయగులుగుతున్నాయంటే ప్రభుత్వ చిత్తశుద్దిని అందరూ అర్ధం చేసుకోవచ్చునని వివరించారు. ఛైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా సచివాలయాల సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సిహెచ్ గోవిందరావు, డిఈఈ వెంకటరమణ, వైస్ ఛైర్మన్లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, వైస్ ఛైర్మన్ కూనల సుబ్రహ్మణ్యం, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, యంపిపి దేవినేని శంకరరావు, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, సొసైటి అధ్యక్షుడు తోట బ్రహ్మాస్వాములు, రాష్ట్ర 15వ ఆర్ధిక సంఘం సభ్యుడు కోట్యానాయక్, రాష్ట్ర ముస్లిం కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, కౌన్సిలర్లు విడదల గోపి, వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఇంటింటా సంక్షేమ ఫలాలు-గడప గడపలో ఆనందమే నిదర్శనం

**నాదెండ్ల, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందించగలిగిన గొప్ప ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. మండలంలోని సాతులూరు గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విడదల రజిని మాట్లాడుతూ అటు పాలనలో, ఇటు సంక్షేమంలో చరిత్ర సృష్టించిన నాయకుడు జగనన్న అని తెలిపారు. యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీలకు నామినేటెడ్ పోస్టులు, ఇతర ప్రభుత్వ పదవులలో పెద్ద ఎత్తున అవకాశం కలిగించిన చరిత్ర తమ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. సచివాలయ వ్యవస్దద్వారా ప్రభుత్వ పాలన గడప గడపకు చేర్చగలిగామని



వివరించారు. ఇదంతా తమ నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లనే సాధ్యమయిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ విప్లవానికి జగనన్న నాంది పలికారని మంత్రి తెలిపారు. ప్రతి ఇంటికి లబ్ధిచేకూరేలా చేయగలిగామని ఆమె వివరించారు. వైయస్‌ఆర్ రైతు భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, విద్యాదీవెన, వసతిదీవెన, ఆసరా, జగనన్నతోడు, వాహనమిత్ర, చేనేత నేస్తం, కాపు నేస్తం, ఇబిసి నేస్తం ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదలకు నేరుగా ఆర్ధిక లబ్ది చేకూర్చారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరమణ, యంపిడిఒ జాకీర్ హుసేన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాదం, యంపిపి తలతోటి రాణి, జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, వైసిపి నాయకుల గొంటు శ్రీనివాసరెడ్డి, బండారు ప్రతాప్, కంజుల వీరారెడ్డి, బత్తుల సీతారామరెడ్డి, అల్లాడి రవి, శ్రీరామ్మూర్తి, పోపూరి వింధ్యారాణి, గద్దెకోటయ్య, ఆంజనేయులు, శ్రీనివాసరావు, వాసు, సీతయ్య, బాజి, యర్రమనేని వాసు, సోమయ్య, ఏలియా, వీరప్పయ్య, సుభాని, జాన్‌పీరా, సాంబయ్య, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వలసకూలీలకు 300 భోజన ప్యాకెట్ల పంపిణీ

**చిలకలూరిపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ ఐటిడిపి ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. సాయి ప్రశాంతి వృద్దాశ్రమం, పురవీధులలో ఉండే బిచ్చగాళ్లకు, అనాదలకు, వలసకూలీలకు 300 భోజన ప్యాకెట్లను అందచేశారు. అనంతరం



తండ్రి సన్నిధి చర్చినందు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి కౌన్సిలర్ జంగా సుజాత, టిడిపి నాయకులు కొండా వీరయ్య, జంగా వినాయకరావు, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లికోటి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలువురికి డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ

**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని పలువురిని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం పరామర్శించారు. పార్టీ కార్యకర్త బంగారాన్ని పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన త్వరగా కోలుకునే విధంగా వైద్యసేవలు అందించాలని సూచించారు. అదే విధంగా వెంగళరెడ్డికాలనీలో మస్తాన్‌బుడే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లింగంగుంట్ల గ్రామంలో భవనం కొండారెడ్డి శతదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యల్లమంద గ్రామంలో అన్నమయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. అదే విధంగా ప్రకాష్‌నగర్‌లో బోయిన వెంకటలక్ష్మిదేవి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట పార్టీ నాయకులు, స్దానిక నాయకులు ఉన్నారు.



## బాస్కెట్ బాల్ జాతీయ జట్టుకు ఈశ్వర్ విద్యార్ధిని ఎంపిక

**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :**
ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన షేక్.షహేరా అనే విద్యార్థిని బాస్కెట్ బాల్ జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్‌లు శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో షహేరాను అభినందించారు. షహేరా మాట్లాడుతూ ఆగస్టు 24న జాతీయ జట్టు ఎంపికలు జరిగాయన్నారు. ఆంధ్రప్రదేశ్ తరపున బాస్కెట్ బాల్ జట్టులో ప్రతిభ చూపి ఎంపిక కావడం జరిగిందన్నారు. తమ కళాశాలలో క్రీడలకు మంచి ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఛైర్మన్ షేక్.మీరావలి మాట్లాడుతూ విద్యార్ధులు చదువుతో పాటు ఇతర రంగాలలో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల స్థాపన నుండి అనేక రంగాలలో తమ విద్యార్థులు అవార్డులను, మెడల్స్‌ను సాధించారని ఛైర్మన్ షేక్.మీరావలి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ డే సందర్భంగా ఆటల పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :** స్థానిక సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియంలో శనివారం నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించారు. స్థానిక స్టేడియంలో డిస్ట్రిక్ స్పోర్ట్స్ అధారిటీ చీఫ్ కోచ్ పి.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. జూడో పోటీలు జరిగాయి. ఆదివారం కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించినట్లు తెలిపారు. పోటీలలో జిల్లా నుండి పలువురు కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఆగస్టు 29న విజేతలకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ బహుమతులు అందజేస్తారని కోచ్ నరసింహారెడ్డి తెలిపారు.

## అవార్డు గ్రహీత శివప్రసాద్‌కు సత్కారం

**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా స్టేడియంలో జరిగిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా అవార్డు పొందిన కె.వి.శివప్రసాద్‌ను శనివారం సత్కరించారు. మండల పంచాయితీ కార్యదర్శుల యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జరిగింది. కార్యదర్శి గ్రామానికి ప్రభుత్వ సేవలు అందించడంలో కీలకమని వక్తలు తెలిపారు. ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రసాద్‌కు అవార్డు రావడం సంతోషమని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నబి, శ్రీనివాసరావు, శివారెడ్డి, స్వర్ణలత, రామకృష్ణారెడ్డి, రాంబాబు, రమాదేవి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు బాలయ్య భౌతిక కాయానికి ఘననివాళి

**నాదెండ్ల, ఆగస్టు27,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఉప్పుతోళ్ల బాలయ్య శనివారం మృతిచెందారు. కాగా బాలయ్య భౌతిక కాయాన్ని శనివారం మాజీమంత్రి ప్రత్తిపాటి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు నాదెండ్ల, చిలకలూరిపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, పార్టీ నాయకులు అంతయ్య, జయప్రసాద్, సింగయ్య, ఖాజామోహిద్దీన్, బషీర్, బాలరాజు, గ్రామపార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బ్యాంకు మాజీ ఉద్యోగి వీరయ్య భౌతిక కాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఆగస్టు27,ప్రభాతవార్త:** మండలంలోని గొట్టిపాడు గ్రామంలో కార్పోరేషన్ బ్యాంకు మాజీఉద్యోగి, పెదనందిపాడు మండల సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్ తండ్రి యద్దనపూడి వీరయ్య మృతిచెందారు. శనివారం మాజీమంత్రి ప్రత్తిపాటి వీరయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీనాయకులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, గ్రామపార్టీ నాయకులు నివాళులు అర్పించారు.


## గిడుగు రామమూర్తి పురస్కారానికి డాక్టర్ పివి సుబ్బారావు ఎంపిక

**చిలకలూరిపేట, ఆగస్టు27,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, రాష్ట్ర గ్రంథాలయ సంఘం పల్నాడుజిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పివి సుబ్బారావుకు రాష్ట్ర స్థాయి విశిష్ట పురస్కారం లభించింది. ఈ మేరకు రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుండి ఆయన వర్తమానం అందుకున్నారు. స్థానిక సీఆర్ కళాశాలలో తెలుగు శాఖాధిపతిగా పనిచేసి పదవి వరమణ చేశారు. అనిశెట్టి సాహిత్య అనుశీలన అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు. గతంలో ఉగాది పురస్కారం అందుకోవటంతోపాటు అధికార భాషా సంఘం గుంటూరు జిల్లా ప్రతినిధిగా పనిచేశారు. ఈ నెల 29వ తేది సోమవారం గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్బంగా తెలుగుబాషా దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వం విశాఖ పట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా డాక్టర్ పివి సుబ్బారావు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వీరికి ఈ అత్యుత్తమ పురస్కారం లభించటం పట్ల స్దానిక సాహితీవేత్తలు విడదల సాంబశివరావు, పివి రమణకుమార్, దార్ల బుజ్జిబాబు, తోటకూర వెంకటనారాయణ, దివి రామబ్రహ్మం, చిలకలూరిపేట రోటరిక్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.



## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా హక్కుల సమానత్వ దినోత్సవం

**చిలకలూరిపేట, ఆగస్టు27,ప్రభాతవార్త:**
మండలంలోని పోతవరం కస్తూరిబా గాంధి విద్యాలయంలో శనివారం రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో జాతీయ మహిళా హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మహిళా న్యాయవాది నక్కా కోటేశ్వరమ్మ మాట్లాడుతూ మహిళల యొక్క సమానత్వ హక్కుల గురించి వివరించారు. బాల్య వివాహాలను మహిళల అక్రమ రవాణాను అరికట్టడంలో మహిళలు చురుకయిన పాత్ర పోషించాలని కోరారు. అదే విధంగా మహిళల సమానత్వ హక్కుల గురించి ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పివి సుబ్బారావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గళ్లా సాంబశివరావు, క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు, దండా లక్ష్మీనారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.




# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం

**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :**
జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అధ్యక్షతన నేర సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలపై దాడులు, బాలికల మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, లిక్కర్ కేసుల గురించి




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, కేసుల్లో పురోగతి, నేరస్తుల అరెస్ట్, కేసు దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళికాబద్ధంగా కేసులను దర్యాప్తు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలపై దాడులు, బాలికల మిస్సింగ్ కేసులలో సాక్ష్యాలను పూర్తిగా సేకరించి నేరస్తులకు శిక్ష పడే విధంగా చూడాలన్నారు. ఇళ్ళల్లో జరిగే చోరీల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించేది లేదన్నారు. ఫోక్స్, రేప్ కేసులలో శాస్త్రీయ పద్ధతులలో నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేయాలన్నారు. వినాయకచవితి ఉత్సవాలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణా రాహిత్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.బిందుమాధవ్, రామచంద్రరాజు, డిఎస్పీలు విజయభాస్కరెడ్డి, రవిచంద్ర పాల్గొన్నారు.

## ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పనులపై సమీక్ష

**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పథకాలకు సంబంధించి శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,





సమీక్షా సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఈ సందర్భంగా మాట్లాడారు. సిపిడబ్ల్యూజెల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో అమలవుతున్న వివిధ పథకాల గురించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో నీటి సమస్యలను సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీటి సమస్యలు ఉన్న చోట తక్షణమే వివరాలు సేకరించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అదే విధంగా టెండర్లు పిలిచి పనులను ప్రారంభించాలన్నారు. ఎంపిడిఓలతో సమన్వయం చేసుకొని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పనులు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. జెడ్పీ నిధులతో పాటు గ్రామాలలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛందంగా పలువురు ముందుకువచ్చి విరాళాలు ఇస్తున్నారని, ఆ నిధులను సద్వినియోగం చేయాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సూచించారు.

## లింగంగుంట్ల బిసి రెసిడెన్షియల్ పాఠశాల పరిశీలన

**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :** లింగంగుంట్ల బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శనివారం పరిశీలించారు. లింగంగుంట్లలోని పాఠశాలకు వెళ్ళి విద్యార్థినులను



కలిసి అక్కడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థినులకు సంబంధించి పాఠ్యాంశాలను, వారికి ఆయా సబ్జెక్ట్‌లలో ఉన్న పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జొన్నలగడ్డ నుండి లింగంగుంట్లకు మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. వంట శాలను సందర్శించి భోజన నాణ్యతపై ఆరా తీశారు. చిన్నారులకు అందించే ఆహారంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమన్నారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని రకాల వసతులు చిన్నారులకు అందించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదేశాలిచ్చారు. పాఠశాలలో రిజిస్ట్రార్‌లను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తమ కోసం, ప్రభుత్వం నుండి వివిధ సౌకర్యాలను ఎమ్మెల్యే గోపిరెడ్డి కల్పిస్తున్నారని తెలిపి ఘనంగా ఆయనను సత్కరించారు.

## వినుకొండ అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం

### హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి రజిని

**వినుకొండ, ఆగస్టు27, ప్రభాతవార్త:**
వినుకొండ అభివృద్ధి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పి కాలనీలో రూ. 1కోటి 5లక్షలు నిధులతో నిర్మించిన పట్టణ వైఎస్సార్ ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలసి మంత్రి విడుదల రజిని ప్రారంభించారు. అలాగే ఎన్‌ఎస్‌పి కాలనీలో బాలికోన్నత పాఠశాలకు, రైతు బజారుకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె



హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని, ఎమ్మెల్యే బొల్లా

మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 16 హెల్త్ సెంటర్లు మంజూరైతే మొట్టమొదటిగా వినుకొండలో నిర్మించిన హెల్త్ సెంటర్ ప్రారంభించడం ఎమ్మెల్యే బొల్లా పనితీరుకు నిదర్శమన్నారు. వినుకొండ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే బొల్లా అభినందించారు. రాష్ట్రంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా 1145 పిహెచ్‌సి సెంటర్లు మంజూరైనట్లు తెలిపారు. అలాగే రూ. 407 కోట్లతో పల్నాడు జిల్లాలో వైద్యరంగానికి సంబంధించిన పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది వైద్య రంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూ. 13వేల కోట్లు కేటాయించడం పేదల పట్ల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. వినుకొండ పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకలు ఆసుపత్రిగా చేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే డయాలసిస్ సెంటర్, ట్రామాసెంటర్, స్కీనింగ్ సెంటర్ ఏర్పాటుకు చేయనున్నట్లు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ మంత్రి, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తోడ్పాటుతో వినుకొండ పట్టణాన్ని శరవేగంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ఎన్‌ఎస్‌పి కాలువకట్ట రోడ్డు, రామలింగేశ్వరస్వామి ఘాట్‌రోడ్, గిరి ప్రదక్షిణ రోడ్, స్టేడియం నిర్మాణం, ఎన్‌ఎస్‌పి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ తదితర అభివృద్ధి పనులు అందరి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డిఎంహెచ్‌వో శోభారాణి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి. మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

**వినుకొండ, ఆగస్టు27, ప్రభాతవార్త:** రైతులు పండించే ఉద్యాన పంట వివరాలను తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేయించుకోవాలని మండల ఉద్యాన అధికారి ఎస్.కె నబి రసూల్ తెలిపారు. మండలంలోని నాగులవరం, గోకనకొండ గ్రామంలో పంట నమోదు కార్యక్రమం పరిశీలించారు. పంట ఈ క్రాప్ బుకింగ్ నమోదు ద్వారా రైతులకు పంట కొనుగోలు, ఉచిత భీమా, సున్నా వడ్డీ రుణాలు, పంట నష్ట పరిహారం, రాయితీపై వ్యవసాయ పనిముట్లు తదితర ఉపయోగాలు పొందవచ్చన్నారు. ఆధార్, 1బి జిరాక్స్‌లతో రైతు భరోసా కేంద్రంలో రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవచ్చని తెలిపారు.



## రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ

**నూజెండ్ల, ఆగస్టు27, ప్రభాతవార్త:** దేశానికి అన్నం పెట్టే అన్నదాత రైతన్నకు సంక్షేమ పాలన అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని వి. అప్పాపురం రైతు భరోసా కేంద్రం వద్ద నాణ్యమైన ధృవీకరించబడిన యూరియా, డిఏపీ, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎరువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆర్బీకేల ద్వారా అందజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి జి. సుభాషిణి, నాగ సత్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుందరరామిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. అశోక్, వాలంటీర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**దుర్గి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. శనివారం ఆయన ముటుకూరు, పోలేపలి గ్రామాలలోని రైతుభరోసా కేంద్రాలను సందర్శించారు. పంట నమోదు పక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమయ్యారు. ప్రతి ఒక్కరైతు తాము సాగు చేసుకుంటున్న పంటలకు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. పియం కిసాన్‌కు ఈకేవైసి తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. రైతుభరోసా కేంద్రాలు రైతులకు ఉపయోగపడుతున్నాయన్నారు. పంటనష్టం వాటిల్లితే భీమా సౌకర్యం సబ్సిడీపై విత్తనాలు, పండినపంటకు మద్ధతు ధరకు అమ్ముకొనుటకు, పంటల భీమా పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందించే బిందు సేద్యం, తుప్పర్ల సేద్యంను ఉపయోగించుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా తక్కువ ధరలపై ఎరువులు పొందవచ్చన్నారు. రైతులకు అవసరమైన తైవాన్ స్ప్రేయర్లు, పట్టలు సబ్సిడీపై అందించాలని, అదేవిధంగా ముటుకూరు పశు వైద్యశాలను మరమ్మత్తులు చేయించాలని, డాక్టర్‌ను, సిబ్బందిని నియమించాలని ఎంపిపి ఏచూరి సునీతాశంకర్ ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ముటుకూరు సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, పోలేపల్లి సర్పంచ్ పాలువాయి అంజిరెడ్డి, ఎవో అమిర్‌రెడ్డి, ఉద్యానవనశాఖాధికారి యన్.సురేష్, దుర్గి మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు వెంకటరెడ్డి, విహెచ్‌ఏలు అశోక్, సుభాని, పలువురు రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సాయి మార్కొండారెడ్డి

## శాస్త్రీయ సమాజ నిర్మాణంకోసం జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుంది

**చిలకలూరిపేట, ఆగస్టు27, ప్రభాతవార్త:** శాస్త్రీయ సమాజ నిర్మాణంకోసం జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందని శాసనమండలి సభ్యుడు కెయస్ లక్ష్మణరావు అన్నారు. శనివారం పట్టణంలోని సిద్దయ్య విజ్ఞాన కేంద్రంలో జనవిజ్ఞానవేదిక పల్నాడు, గుంటూరు జిల్లాల వార్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా యంయల్‌సి కెయస్ లక్ష్మణరావు పాల్గొని ప్రసంగిస్తూ సమాజంలో మూఢ నమ్మకాలపట్ల ప్రజలలో చైతన్యాన్ని జనవిజ్ఞాన వేదిక కలిగిస్తుందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా 3 జిల్లాలుగా విభజన జరిగినతర్వాత జెవివి నూతన కమిటీలను ఎర్పాటుచేయటం జరిగిందన్నారు. అందులో భాగంగా పల్నాడు జిల్లా నూతన కమిటి అద్యక్షుడిగా దార్ల బుజ్జిబాబు (చిలకలూరిపేట) ప్రధాన కార్యదర్శిగా యన్ హనుమంతరావు ( పిడుగురాళ్ల) ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎ నాగేశ్వరరావు (వినుకొండ) కె ఆదినారాయణ ( మాచర్ల), కోశాధికారిగా ఎవి శివయ్య (చిలకలూరిపేట) ఉపాధ్యక్షులుగా జివికెయస్ ప్రసాద్, జి కమాలారయ్, కె శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, కార్యదర్శులుగా షేక్ ఫిరోజ్‌భాష, చలపతిరావు, బోసుబాబు, ఆయేషా సుల్తాన్, అరుణ్‌కుమార్, నరసింహారెడ్డి, కార్యవర్గసభ్యులుగా నరసింహారావు, రామ్మోహన్‌రావు, మాన్‌సింగ్‌నాయక్, జగన్నాదరావును ఎన్నుకున్నారు. కాగా ఈ సమావేశంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు కుర్రా రామారావులు పాల్గొన్నారు.



న్యూ ఫొటోలుక్ నిక్కీ తంబోలి



# రూ.వందకోట్ల వసూళ్ల సంబరం



యంగ్ హీరో నిఖిల్, చందుమొండేటి దర్శకత్వంలో కార్తికేయ మూవీకి సీక్వెల్‌గా వచ్చిన కార్తికేయ2 చిత్రం బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపిం చింది.. ముందుగా పరిమితి థియేట్లలో మాత్రమే రిలీజైన ఈచిత్రం కేవలం మౌత్‌టాక్‌తో అనేక థియేటర్లను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం ఈచిత్రం రూ.100 కట్ల్లో క్లబ్‌లో చేరిపోయింది.. ఈసందర్భంగా యూనిట్ సెలబ్రేషన్స్ నిర్వహించింది.. ఈ వేడుకలో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, అందరికీ ధన్యవాదాలు అని, మాకు ఇంత బ్లాక్‌బస్టర్ ఇచ్చిన దర్శకుడిగా, నిఖిల్‌కు, అనుపమ పరమేశ్వరన్‌కు ,డిస్ట్రిబ్యూటర్లకు చాలా పెద్ద థాంక్స్ అన్నారు. సహనిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ, సినిమాను హిట్ చేసిన అందరిఈ చాలా పెద్ద థాంక్స్ అన్నారు. హీరో, హీరోయిన్ కూడ ఈసినిమాకు ప్రొడ్యూసర్లుగా కష్టపడ్డా రన్నారు.. సినిమాతోఎంత సస్పెన్స్ ఉందో మాకు అలాగే సస్పెన్స్ థ్రిల్లర్ చూపించారన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఇది మొదటి వంద కోట్ల మూవీ అన్నారు. అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, రాజమౌళి, సుకుమార్ గార్లు తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లారని అన్నారు. వాళ్లు చేసిన రూల్స్ వలనే ఈ కార్తికేయ సినిమాను ఇలా తీసుకెళ్లగలిగామని అన్నారు. ఇవాళ 1200 స్క్రీన్స్‌లో కార్తికేయ ఆడుతుంది అంటే అది తెలుగు సినిమా గొప్పతనం అన్నారు. మా నిర్మాతలకు, దర్శకుడికి థాంక్యూ అని అన్నారు.కార్యక్రమంలో అనుపమ పరమేశ్వరన్, దర్శకుడు చందు మొండేటిమాట్లాడారు.

# విక్రమ్ వివిధ రకాల గెటప్‌లు

విక్రమ్ హీరోగా, ఆర్.అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'కోబ్రా' ఈ నెల 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.. సెవెన్‌స్క్రీన్ స్టూడియోడాస్ బ్యానర్‌పై ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం తెలుగులోఎన్వీ ప్రసాద్ ఎన్వీఆర్ సినిమా ద్వారా విడుదల కాబోతోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ విడుదలై ఆకట్టుకుంటోంది.. హి ఈజ్ కోబ్రా... రకరకాలుగా రూపం మార్చుకుని వెళ్లటం తెలుసు.. చాటుగా మాటేసి కాటేయడమూ తెలుసు.. అనే వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్ హై ఓల్టేజ్ యాక్షన్, విక్రమ్ వివిధ రకాల గెటప్‌లు ,నట విశ్వ రూపంతో మైండ్ బ్లోయింగ్ అన్పించింది.. తన జీవితంలోని ప్రతి ఒక్క సెకను అంకెలను పీల్చుకునే, ప్రతి సమస్యకు గణిత శాస్త్రంలో పరిష్కారం కనుగొని, దేశ, విదేశాలు తిరుగుతూ, గణిత శాస్త్రాన్ని ఉపయోగించి నేరాలకు పాల్పడిన



మేధావి కోబ్రా పాత్రలో విక్రమ్ పెర్ఫామెన్స్ బ్రిలియంట్‌గా ఉంది. ఈచిత్రంతో భారత క్రికెట్ జట్టు మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అంతుచిక్కని కోబ్రా కోసం వేలలో ఉన్న పోలీసుగా కన్పించారు.. శ్రీనిధిశెట్టి విక్రమ్‌కు ప్రేయసిగా కన్పించింది.. రోషన్ మాథ్యూ నెగటివ్ షేడ్ పాత్రలో కన్పించారు. ఈసినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఏకకాలంలో ఆగస్టు 31న విడుదల కానుంది..

# 'ఒకే ఒక జీవితం' నుంచి సాంగ్

యంగ్ వెర్సటైల్ హీరో శర్వానంద్ 30వ సినిమాగా రాబోతున్నప్రతిష్టాత్మక చిత్రం'ఒకే ఒక జీవితం'.. నూతన దర్శకుడు శ్రీకార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈచిత్రంతో తెలుగులోకి అడుగుపెడుతోంది.. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఫస్టులుక్ సెప్టెంబర్ 6న థియేటర్లలో విడుదల అవుతోంది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవలే



విడుదలైన ఒకటే కదా పాట సూపర్‌హిట్ అయ్యింది.. అన్నీ మ్యూజిక్ ఫ్లాట్‌ఫామ్స్ పై ట్రెండింగ్‌లో నిలిచింది. తాజా ఈచిత్రం నుంచి మారిపోయే.. అనే పాటను విడుదల చేశారు.. ఈ పాట ప్రత్యేకత ఏంటంటే స్టార్‌హీరో కార్తీ స్పెషల్ అప్పియరెన్స్‌లో కన్పించింది, స్వయంగా ఆయనే పాడి అందరినీ ఆశ్చర్య పర్చారు.. నేనే పాడుతున్నా.. అంటూ తనదైన శైలలిలో అభిమానులు, ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు.. జేక్స్ బిజోయ్ ఈ పాటకోసం ట్రెండీ క్యాచీ ట్యూన్‌ను కంపోజ్ చేయగా, పాటకు కృష్ణచైతన్య అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. ముఖ్యంగా కార్తీ ఈ పాటను ఎనర్జిటిక్‌గా పాడిన విధానం ఆకట్టుకుంది.. ఈసినిమా విడుదలకు ముందు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని యూనిట్ ఇంతకు ముందే తెలిపింది.. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. అమ్మపాట, ఒకటే కదా.. పాటలు ట్రెండింగ్‌లోఉన్నాయి. ఇపుడు విడుదలైన కార్తీ ప్రమోషనల్ సాంగ్ మరింత జోష్‌ని పెంచింది.. ఈచిత్రం తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..

# సర్వైవల్ థ్రిల్లర్ 'బేక్ అవుట్'

అనిల్ మోదుగ ఫిలిమ్స్ బ్యానర్‌పై దిగ్గజ హాస్య నటుడు బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్ ప్రధానపాత్రలో సుబ్బు చెరుకూరి దర్శకత్వంలో అనిల్ మోదుగ నిర్మించిన చిత్రం 'బ్రేక్ అవుట్'.. సర్వైవల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈచిత్రం ఫస్టులుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. కిటికి నుంచి బయటికి చూస్తూ బిగ్గరగా అరుస్తున్నట్టు డిజైన్ చేసిన ఈపోస్టర్ క్యూరియాసిటీని పెంచింది..



చిత్రం శీను, కిరీటి, బాల కామేశ్వరి, ఆనంద చక్రపాణి ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి జోన్స్ రూపర్ట్ సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# స్పెయిన్‌లో హనీమూన్ ఎంజాయ్

సౌత్ లేడీసూపర్‌స్టార్ నయనతార, కోలీవుడ్ దర్శక నిర్మాత విఘ్నేష్ శివన్ వివాహం తెలిసిందే.. పెళ్లయిన తర్వాత ఈ జంట కాస్త బ్రేక్ తీసుకుని హనీమూన్ కోసం స్పెయిన్ వెళ్లారు.. అక్కడ ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు.. నడివీధుల్లో రొమాంటిక్ ఫోజులు ఇస్తూ,ఫొటో షూట్లు చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలువిఘ్నేష్ షేర్ చేస్తున్న సంగతి తెలి సిందే. కాగా ఈ దంపతులు హనీమూన్ ట్రిప్‌కు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ ఇపుడు అంతర్జాలంలో ట్రెండ్ అవుతోంది.. ఈ జంట హనీమూన్ ట్రిప్ కోసం పైసా కూడ ఖర్చు పెట్టటం లేదట. వీరికి ఓ ప్రముఖ సంస్థ స్పాన్సర్ చేస్తోందని టాక్ విన్పిస్తోంది.. వీరు ఉండే హోటల్ రూమ్ అద్దె రోజుకు రూ. 2.5లక్షలు ఉంటుందని తెలిసింది.. ఈ ప్రచారం ఎంత వరకు నిజమో తెలి యాల్సిందే.. కెరీర్ పరంగా చూస్తే నయన్ ఇపుడు మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్' చిత్రంలో నటిస్తోంది. మోహన్ రాజా దర్శకత్వం వహిస్తున్నారు.




# 'ప్రేమదేశపు యువరాణి'





ఎజిఇ క్రియేషన్స్, ఎస్2హెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై యామిన్ రాజ్, కార్తీక్ జయంత్, ప్రియాంక రెవరి హీరోహీరోయిన్లుగా సాయి సునీల్ నిమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ప్రేమదేశపు యువరాణి'.. ఆనంద్ వేమూరి, హరిప్రసాద్.సిహెచ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, మోషన్ పోస్టర్ చాలా బాగుందని, ప్రేమలో సరికొత్త యాంగిల్‌ను ఈచిత్రంలో టచ్ చేసినట్టు తెలుస్తోందన్నారు.. చిత్ర నిర్మాతల్లో ఒకరైన వేమూరి ఆనంద్ మాట్లాడుతూ, మంచి కంటెంట్‌తో సినిమాను తెరకెక్కిస్తున్నామని అన్నారు.. దర్శకుడు సాయిసునీల్ చెప్పిన కథ చాలా బాగా నచ్చిందన్నారు హరిప్రసాద్‌తో కలిసి నిర్మిస్తున్నానని తెలిపారు. మంచి లవ్‌స్టోరీ, సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. త్వరలోనే రిలీజ్‌డేట్‌ను ప్రకటిస్తామన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సాయిసునీల్ తదితరులు మాట్లాడారు.

# చక్కటి కథతో రాబోతోంది..

నటుడు తేజ్ కూరపాటి సోలోగా హీరోగా వస్తున్న చిత్రం 'నా వెంటపడుతున్న చిన్నాడెవడమ్మా'.. రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్, జివిఆర్ ఫిల్మ్‌మేకర్స్‌పై వెంకట్ వందెల దర్శకత్వంలో ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారథ్యంలో ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో అఖిల ఆకర్షణ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలై పాటలకు సంగీత ప్రియుల నుంచి మంచి స్పందన వస్తోంది.. అన్ని కార్యక్రమాలు



పూర్తిచేసి సెప్టెంబర్ 2న ఈచిత్రం గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈచిత్రం నుంచి ఏకాంత సమయం అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. డాక్టర్ భవ్యదీప్తి రెడ్డి రచించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, దర్శకుడు వెంకట్ చక్కటి కథతో ఈసినిమాను తెరకెక్కించారని అన్నారు. డాక్టర్ భవ్యదీప్తి రెడ్డి చక్కటి 5 పాటలను రాశారని అన్నారు. సంగీత దర్శకుడు సందీప్ అందించిన మ్యూజిక్ ప్రేక్షకులకు ఇట్టే ఆట్టుకుంటాయని, సెప్టెంబర్ 2న ఈచిత్రం రాబోతోందని, ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నిర్మాత ముల్లేటి కమలాక్షి, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల, ఎమ్మార్సీ వడ్లపాటి చౌదరి తదితరులు మాట్లాడారు.

# రాయలసీమ నేపథ్యంలో ఒక రైతు కథ

అల్లం శ్రీతన్మయి సమర్పణలో ఎయిమ్స్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తున్న చినత్రం 'జైత్ర'.. సన్నీ, నవీన్, రోహిణీ హీరోహీరోయిన్లుగా నటిస్తుననఆనరు. తోట మల్లికార్జున దర్శకునిగా పరిచయం అవుతున్న ఈచిత్రానికి అల్లం సుభాష్ నిర్మాత. షూటింగ్ పూర్తయిన ఈ





చిత్రం టీజర్ విడుదలై మంచి స్పందన లభించింది.. రాయలసీమ స్లాంగ్, నేటివిటీతో తెరకెక్కిన ఈచిత్రం వట్టితో చుట్టరికం చేసే ఒక రైతు కథను అందంగా తెరకెక్కించటం జరిగింది.. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ 'అధర నా గుండెలధర' ను బైరెడ్డి సిద్ధార్థరెడ్డి విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రాయలసీమ నేపథ్యంలో ఫ్యాక్షన్ చిత్రాలు చూశామని, మొదటిసారి ఒక రైతు కథతో చాలా సహజంగా మంచి స్లాంగ్‌తో రాబోతున్న సినిమా జైత్ర అన్నారు. ఈ మూవీ సాంగ్స్, టీజర్ బాగున్నాయని, సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు..

పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ ' ఫస్ట్‌డే ఫస్ట్ షో'.. యువ దర్శకుడు అనుదీప్ కెవి ఈచిత్రానికి కథ,స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. మిత్ర వింద మూవీస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఏడాది శ్రీరామ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. వంశీధర్‌గౌడన,లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకులముందుకు వస్తున్న నేపథ్యంలో అనుదీప్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఒక చిన్న టౌన్, థియేటర్, సినిమా టిక్కెట్ల కోసం చేసే ప్రయత్నా లు ఇలాంటి నేపథ్యంలో ఎప్పటి నుంచో సినిమాచేయాలనే ఉండేది.. ప్రేక్షకులు కూడ ఒక కొత్త జోనర్ చూసినట్టు ఉంటుంది.. విడుదలకు ముందు తర్వాత మంచి క్రేజ్ ఉన్న సినిమాను ఎక్స్‌ప్లోర్ చేసి, ఖుషి సినిమా నేపథ్యాన్ని తీసుకుని ఈ కథను చెబుతున్నాం.. ఈ కథ నా జీవితానికి చాలా దగ్గరగా ఉంటుంది.. టిక్కెట్లు, ఫ్యాన్స్ సంబరాలు ఇవన్నీ దగ్గరుండి చూసినవే.. ఫస్ట్‌డే ఫస్ట్ షో చూడకపోతే నాకు సినిమా చూసినట్టే ఉండదు.ఫస్ట్‌డే

## ఫస్ట్‌డే ఫస్ట్ షో చూడకపోతే నాకు సినిమా చూసినట్టే ఉండదు :



ఫస్ట్‌షో చూడాల్సిందే.. చిన్నటౌన్‌లో అదొక గొప్ప ఫీలింగ్.. పోకిరి ఫస్ట్ డే ఫస్ట్‌షో చూడటానికి చాలా కష్టపడ్డాను.. నాకు పవన్‌కళ్యాణ్ గారంటే అభిమానం.. అలాగే వెంకటేష్ గారంటే కూడ ఇష్టం.. నేను పెద్దగా లెక్కలు వేసుకోను.. సినిమా చేసినపుడు మజా రావాలి.. అంతే ఫస్ట్‌డే ఫస్ట్‌షో చేసినపుడు చాలా మజా వచ్చింది.. శ్రీకాంత్ నా స్నేహితుడే.. అయితే ఆడిషన్స్ చేసి నిర్మాతలకు నచ్చిన తర్వాతే తీసుకున్నాం. శ్రీకాంత్‌లో మంచి హ్యూమరన ఉంటుంది. అతనిలో మంచి ఇంప్రవైజేషన్ ఉటుంది..ఈచిత్రంలో కూడ హిలేరియస్ ఉంటుంది.. ఈసినిమాపై ఎలాంటి అంచనాలు పెట్టుకుంటారో ఆ అంచనాలకు తగ్గట్టే ఉంటుంది.. కొత్తవాళ్లు అంతా చక్కగా చేశారు.. వెన్నెల కిశోర్, తనికెళ్ల భరణిలాంటి అనుభవజ్ఞులు కూడ ఉన్నారు. మొదట నేనే దర్శకత్వం చేయాలని అనుకున్నా.. అయితే నాకు కొంత లైనప్ ఉంది.. నా సహాయ దర్శకులకు కథ బాగా నచ్చటంతో వారికి ఇవ్వటం జరిగింది. వంశీ మరో దర్శకుడు ఉంటే బావుందని అన్నారు.. అలా లక్ష్మీనారాయణ మరో దర్శకుడిగా వచ్చారు. నేనుషూటింగ్‌లో లేనుకానీ స్క్రిప్టు, ఎడిటింగ్, నేపథ్య సంగీతం ఇలా చాలా అంశాల్లో నా ఇన్వాల్మెంట్ ఉంది. ఈ సినిమా ఫలితంవిషయంలో నా బాధ్యత ఉంటుంది. రెండు రోజుల్లో జరిగిపోయే కథ ఇది.. చిన్న పాయింట్ దాన్ని రెండు గంటల కథ చేయటం సవాల్‌తో కూడుకున్నదే.. ఈ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది.. చాలా కాలం పాటు చర్చలు జరిగి ఒక సంపూర్ణమైన సినిమా కథగా మలిచాం.. కథ ఎప్పటి నుంచో ఉన్నా.. డైలాగులు మాత్ర జాతిరత్నాలు తర్వాత రాశాను. శివకార్తికేయన్‌తో చేస్తున్న ప్రిన్స్ పాండిచ్చేరి నేపథ్యంలో సాగే కథ.. షూటింగ్ దాదాపు పూర్తయింది.. దీపావళికి రిలీజ్ ఉంటుంది. అవుట్ అండ్ అవుట్ లవ్‌స్టోరీ హ్యూమర్ ఉంటుంది.. జాతిరత్నాలు2 గురించి చెప్పాలంటే కొన్ని ఐడియాలు ఉన్నాయి. రెండుమూడేళ్ల తర్వాత చేయాలి.. తాజాగా వెంకటేష్‌గారికి ఒక కథ చెప్పాలి.. ఇంకొన్ని ఆలోచనలో ఉన్నాయి

# ట్రాక్టర్ ట్రాలీ సహా నదిలో పడి 10 మంది గల్లంతు



**హర్డోయి(యుపి),ఆగస్టు 27:** 20 మందికిపైగా రైతులతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ట్రాలీతోసహా నదిలోకి పడిపోయిన ఉదంతం యుపిలో చోటుచేసుకుంది. రాష్ట్రంలోని హర్డోయి జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఈసంఘటనలో 13 మంది ఈదుకుంటూ ఒడ్డుకుచేరుకోగా ఇతరుల ఆచూకీకోసం గ్రామస్తులు, సిబ్బంది శ్రమిస్తున్నారు. ఈదుకుంటూ ఒడ్డుకు వచ్చినవారు మరో ఆరుగురు తమ వెంట వచ్చినవారు కనిపించడంలేదని గుర్తించారు. అయితే ట్రాలీలో కనీసం రెండుడజన్లమందికిపైగా రైతులున్నారని జిల్లా మేజిస్ట్రేట్ అవినాష్‌కుమార్‌కు తెలిపారు. దీన్నిబట్టిచూస్తే ఆచూకీ గల్లంతయినవారు సుమారు 10మందికిపైగా ఉంటారని అంచనా. సమీపంలోని మండిలో వారి దోసకాయల పంటను విక్రయించుకుని తమ ఇళ్లకు తిరిగి వెళుతున్నారు. పాలి ప్రాంతంలోని గార్రా నదిపై ఉన్న వంతెనపై ప్రయాణిస్తుండగా ట్రాక్టర్ చక్రాల్లో ఒకటి వంతెన పక్కనే ఉన్న ప్రాంతానికి ఎగబాకింది. రైలింగ్‌ను ఢీకొట్టి ట్రాలితోపహా ప్రయాణీకులు మొత్తం నదిలోకి పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ఈతగాళ్లను పిలిపించామని, వాహనాన్ని వెలికి తీయాల్సి ఉందని, క్రేన్లను కూడా రప్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నది దిగువభాగంలో కూడా వలలు ఏర్పాటుచేసామని, వంతెనల కింద ట్రాక్టరును గుర్తించేవిదంగా ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందిని పిలిపించామని, గల్లంతయిన వారిని గుర్తించేందుకు అన్ని ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆప్రాంతం అంతా కూడా మృతుల కుటుంబాల రోదనలతో నిండిపోయింది.

# కర్ణాటక విద్యావ్యవస్థ అవినీతిపై ప్రధాని మోడీకి ఫిర్యాదు

## 1300 స్కూళ్ల యాజమాన్యసంఘాలు ఘాటుగా లేఖ



**బెంగళూరు,ఆగస్టు 27:** కర్ణాటకలోని 1300 విద్యాసంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు సంఘాలు విద్యా మంత్రిత్వ శాఖలో అవినీతి పెచ్చుమీరిందని తక్షణమే జోక్యం చేసుకుని విచారణ జరిపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖరాసాయి. రాష్ట్రంలోని బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం పూర్తిగా అవినీతితో నిండి పోయిందని వారు ఆరోపించారు. అసోసియేటెడ్ మేనేజ్‌మెంట్స్ ఆఫ్ ప్రైమరీ అండ్ సెకండరీ స్కూల్స్, రిజిస్టర్డు అన్ ఎయిడెడ్ ప్రైవేటు స్కూలు యాజామాన్యాల సంఘం ప్రధానిమోడీకి లేఖరాస్తూ తక్షణమే జోక్యంచేసుకుని తమను ఈ లంచాల బాధనుంచి తప్పించాలనికోరారు. రాష్ట్ర విద్యాశాఖలో గుర్తింపు ధృవీకరణపత్రాలు జారీ చేసేందుకు భారీ ఎత్తున ముడుపులు గుంజుతున్నారన్నారు. అశాస్త్రీయంగాను, హేతుబద్ధం కాని విధంగా, వివక్షతో విద్యాశాఖ నిండి పోయిందని, కేవలం ప్రైవేటుతు విద్యాసంస్థలు, అన్ ఎయిడెడ్ స్కూళ్లకు మాత్రమే లెక్కలేని నిబంధనలు అమలుచేస్తున్నారని ఆలేఖలో వెల్లడించారు. రాష్ట్ర విద్యామంత్రి బిసి నగేష్‌కు లెక్కలేనన్నిసార్లు ఫిర్యాదులు, విజ్ఞాపనలుచేసినా ఇప్పటికీ స్పందించలేదని, వెంటనే విద్యామంత్రి రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. రాష్ట్రవిద్యావ్యవస్థలో నెలకొని ఉన్న ఈ అవినీతి పీడను వెంటనే నిర్మూలించాలని, ప్రస్తుతం వ్యవస్థ మొత్తం సమస్యలతో నిండిపోయిందని వారు ప్రధానికి రాసిన లేఖలో వెల్లడించారు. ఇద్దరు బిజెపి మంత్రులే వాస్తవానికి బడ్జెట్‌స్కూళ్లకు నష్టంకలిగిస్తున్నారని, వాస్తవానికి ఈస్కూళ్లే విద్యను వాణిజ్యంగామార్చివేసాయని మరింతగా ఇన్వెస్టర్లను ఆహ్వానించి ఫీజులు పెంచి తల్లితండ్రులకు భారం పెంచుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం సూచించిన పాఠ్యపుస్తకాలు ఇప్పటికీ స్కూళ్లకు చేరుకోలేదని, కొత్త విద్యాసంవత్సరం ప్రారంభిస్తున్నా పాఠ్యపుస్తకాలు రాలేదన్నారు. విద్యామంత్రి ఈ కఠిన నిబంధనలను సరళీకృతంచేసి ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు అమలుచేసేందుకు వీలయ్యే నిబంధనలు అమలుచేయాలని సూచించారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లితండ్రులకు మరింత భారం పెరుగుతుందని వారన్నారు. కర్ణాటక విద్యాశాఖ లావాదేవీలు మొత్తంపై విచారణ జరిపించాలని వారుకోరారు.

## ప్రపంచదేశాల్లో 60.52 కోట్లకుపెరిగిన వైరస్‌బాధితులు

### 64.86 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, ఆగస్టు 27:** ప్రపంచదేశాల్లో కరోనా రోజురోజుకూ పెరుగుతోంది. గత ఒక్కరోజులోనే 4.13 లక్షలమంది వైరస్ బారినపడ్డారు. ప్రతి పదిలక్షల జనాభాలో 77,642మందికి వైరస్‌సోకి వారిలో 832 మంది చనిపోయారు. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 60.52 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 64.86 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 58.01 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.85 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.08 కోట్లమంది వైరస్ బారినపడి 19 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 21.42 కోట్లవరకూ ఉన్నాయి. మరో 47.41 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వీరుకాకుండామరో 9328 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.39 కోట్లమందికికరోనాసోకి 15.21 లక్షలమంది చనిపోయారు. 9372 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.73 కోట్లకుపైగా ఉంటే మరో 50.62 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.22 కోట్లమందికి వైరస్‌సోకి 14.64 లక్షలమంది చనిపోయారు. మరో 13,024 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.34 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. మరో 10,545 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.29 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.09 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.

ఇక ప్రపంచంలో ఉన్న 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.21 కోట్లకు కేసులు పెరిగాయి. వారిలో 19,209 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్లవరకూ ఉంటే మరో 2,42,562 మంది ఇప్పటికీ వైరనస్‌తో ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు.

## ట్రయల్ రన్‌లో గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిన వందేభారత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** దేశీయంగా అభివృద్ధి చేసిన సెమీ హైస్పీడ్ రైలు అయిన వందేభారత్ దుమ్మురేపింది. తాజాగా నిర్వహించిన ట్రయల్ రన్‌లో గంటకు 180 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని నమోదు చేసింది. దీనికి సంబంధించిన వీడియోలను రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. 2019లో తొలి వందేభారత్ రైలు దేశంలో అందుబాటులోకి వచ్చింది. న్యూఢిల్లీ, వారణాసి మార్గంలో దీన్ని తొలుత అందుబాటులోకి తీసుకొచ్చారు. ఢిల్లీ, వైష్ణోదేవి మార్గంలో రెండో రైలును ప్రవేశపెట్టారు. తాజాగా కోటా నగ్దా సెక్షన్‌లో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 180 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకున్నట్లు కేంద్రమంత్రి తన ట్విటర్‌లో పోస్ట్‌చేశారు. రైలువేగాన్ని కొలిచే స్పీడో మీటర్ యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లో ఆన్‌చేసి దాన్ని రైలు విండో పక్కన పెట్టి వీడియోను చిత్రీకరించారు. ఓ దశలో రైలు 183 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకోవడం ఆ వీడియోలు కనిపించింది. అంత వేగంతో వెళుతున్నా పక్కనే ఉన్న మంచినీళ్ల గ్లాసు పెద్దగా కుదుపులకు లోనుకాకపోవడం విశేషం. ఈ తరహా రైళ్లు త్వరలో దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి. రాబోయే మూడేళ్లలో 400 వందే భారత్ రైళ్లను తీసుకురానున్నట్లు 2022 బడ్జెట్‌లో కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.

## మునావర్ ఫరూకీ షో నిర్వహణకు అనుమతి నిరాకరణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** స్టాండప్ కమెడియన్ మునావర్ ఫరూఖీ షోకు ఢిల్లీపోలీసులు అనుమతినిరాకరించారు. మతవిద్వేషాలు పెచ్చుమీరే అవకాశం ఉండటంతో షో నిర్వహణకు అనుమతులు ఇవ్వలేదు. ఢిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్ ఒపి మిశ్రా మాట్లాడుతూ 28వ తేదీ షోనిర్వహించుకునేందుకుగానునిర్వాహకులు తమను ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసారని, మధ్యఢిల్లీజిల్లాలోని ఆడిటోరియంలో షోనిర్వహిస్తామని కోరారని అయితే అందుకు దరఖాస్తులు కూడా ఆన్‌లైన్‌లోనే పంపించారని తెలిపారు. అయితే సెంట్రల్ జిల్లాపోలీసులనుంచి అందిన నివేదికనుచూస్తే మతసామరస్యం దెబ్బతినే ప్రమాదం ఉందని అందువల్లనే మునావర్‌షోకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ముందురోజే విశ్వ హిందూ పరిషత్ ఢిల్లీపోలీసులకు కమిషనర్ సంజయ్ అరోరాకు ఫిర్యాదులుచేసింది. మునావర్‌షోను రద్దుచేయాలని కోరింది. భాగ్యనగర్‌లో ఈ షోవల్ల మతవిద్వేషాలు మరింతపెరుగుతాయని, మునవార్ హిందూ దేవుళ్లపై వేస్తున్న ఛలోక్తులు అసభ్యంగా ఉన్నాయని వాదించారు. ఈ షోను రద్దుచేయనిపక్షంలో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ నిరసనప్రదర్శనలునిర్వహిస్తాయని హెచ్చరించారు.

## పిల్లల ఏడుపుతో తండ్రి వయసు తెలిసిపోతుంది

### తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** సాధారణంగా అందరూ శిశువుల ఏడుపు ఒకే విధంగా ఉంటుంది. కాబట్టి ఆ ఏడుపులను ఎవరూ పెద్దగా పటించుకోరు,. పాప ఏడుపును బట్టి తండ్రి వయస్సు తెలిసిపోతుందని ఓ అధ్యయనం తెలిపింది. ఇప్పుడు ఈ పరిశోధన అందరిలో ఆశ్చర్యం కలిగిస్తోంది. తండ్రి వయస్సు, పిల్లల ఏడుపు ఒకదానికొకటి సంబంధం కలిగి ఉన్నాయని తాజా అధ్యయనం వివరించింది. శిశువు యొక్క వాయిస్ శరీర బరువు, పెరుగుదలను ఎలా ప్రభావితంచేస్తుందో తెలుసుకోవడానికి అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. శిశువుల ఏడుపు పిల్లల అభివృద్ధికి సూచికగా పనిచేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. శిశువు మార్చబడిన ఏడుపు ఆటిజం స్పెక్ట్రమ్ రుగ్మత, ఇతర న్యూరో డెవలప్‌మెంటల్ డిజార్డర్ల ప్రమాదాన్ని సూచిస్తుంది. ఇటీవలి కాలంలో వయసు పైబడిన తర్వాత వివాహాలు చేయడం వల్ల పిల్లల ఎదుగుదలపై కూడా ప్రభావం పడుతోంది. పిల్లలు వేరే టోన్‌లో ఏడిస్తే, పిల్లలకు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉండవచ్చని అధ్యయనం తెలిపింది. నరాల బలహీనత కూడా ఉండవచ్చని అంటున్నారు. ఇది కాకుండా, పిల్లల బరువు కూడా తక్కువగా ఉంటుంది. టోహోకు యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ నోరికో ఒహ్సుమీ నేతృత్వంలోని పరిశోధన బృందం దీనిపై అధ్యయనం చేసింది. పెద్దవయసులో తండ్రికి పుట్టిన శిశువు స్వరం ఎలుకను పోలి ఉంటుంది. అలాగే చిన్నవాడికి పుట్టిన బిడ్డ స్వరంలో కూడా తేడా కనిపించింది. కుక్కను దాని కుక్కపిల్ల నుంచి వేరు చేసిన తర్వాత, పిల్లలు ఒక విధంగా కేకలు వేస్తాయి. ఈ శబ్దాలు విన్న తల్లి పిల్ల దగ్గరకు పరిగెత్తుతుంది. ఎలుకల ప్రవర్తన మనుషుల మాదిరిగానే ఉంటుంది.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌పిపి స్వతంత్రంగానే పోటీ

### మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** మేఘాలయలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) మరే ఇతర పార్టీలతో పొత్తులు ఏర్పాటుచేసుకోదని, ప్రస్తుతం ఎన్‌డిఎలో కకేంద్రంలో మాత్రం భాగస్వామిగా ఉంటుందని ముఖ్య మంత్రి కోన్రాడ్‌సంగ్మా వెల్లడించారు. ఈ రెండుపార్టీలు సిద్ధాంతపరంగా అనేక విషయాల్లో వేరువేరు అభిమతాలతో ఉన్నాయన్నారు. మేఘాలయలో ఎన్నికలు వచ్చే ఏడాది తొలినాళ్లలోనే జరగాల్సి ఉంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మరే ఇతర పార్టీతోను అవగాహనకు రాబోమని, పొత్తులు కూడా ఉండవని బిజెపి మరేఇతర పార్టీతోకలిసి పోటీకి రామని స్వతంత్రంగానే పోటీచేస్తామని ఎన్‌పిపి అధినేత వెల్లడించారు. చత్తీస్‌ఘర్, ఒడిశాల్లోకూడా ఎన్‌పిపి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తుందని సంగ్మా వెల్లడించారు. ప్రస్తుతంఎన్‌పిపి కేవలం మేఘాలయ, నాగా లాండ్, త్రిపుర, మిజోరమ్, అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలపైనే ఫోకస్‌పెట్టిందన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మేఘాలయలో ఎన్‌పిపి స్వతంత్రంగా పోటీచేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తర్వాత నిలిచిన ఎన్‌పిపి బిజెపితో పొత్తులు ఏర్పాటుచేసుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలతోనే బిజెపి ఎన్‌పిపి ఆద్వర్యంలోని మేఘాలయ ప్రభుత్వంలో 2018నుంచి మిత్రపక్షంగా కొనసాగుతోంది.

## విదేశాలకు వెళ్లకూడదని మహిళలపై తాలిబన్ల ఆంక్షలు

**కాబూల్, ఆగస్టు 28:** ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల నిరంకుశ పాలన కొనసాగుతోంది. మహిళలపై ఇప్పటికే అనేక ఆంక్షలు విధించిన ఆఫ్గన్ ఛాందస వాద పాలకులు, తాజాగా విద్యార్థినులపై హుకుం జారీ చేశారు. ఆఫ్ఘనిస్తాన్ అమ్మాయిలను విదేశాల్లో చదివేందుకు అంగీకరించబోమని, వారు కాబూల్ దాటి వెళ్లరాదని హెచ్చరించారు. అదే సమయంలో అబ్బాయిలు విదేశాల్లో చదవడంపై తాలిబన్లు ఎలాంటి ఆంక్షలు విధించలేదని తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా సేనలు వెనుదిరిగిన తర్వాత 2021 సెప్టెంబరులో ఆఫ్ఘనిస్తాన్ పౌర ప్రభుత్వాన్ని కూల్చివేసిన తాలిబన్లు పాలనా పగ్గాలు చేపట్టారు. వచ్చీ రావడంతోనే తమదైన ముద్ర వేస్తూ మహిలపై పలు ఆంక్షలు విధించారు. మహిళలు తమ ఇల్లు దాటి వచ్చి పనిచేయడంపై నిషేధాజలు ప్రకటించారు.

## సోనాలి నిందితులపై డ్రగ్స్‌కేసు

### డ్రగ్‌డీలర్, రెస్టారెంట్ ఓనర్ల అరెస్టు



**పనాజి,ఆగస్టు 27:** టిక్‌టాక్‌స్టార్, హర్యానా బిజెపి మహిళానేత సోనాలి ఫొగట్ హత్యకేసులో పోలీసులు మరో డ్రగ్స్ కేసును కూడా నమోదుచేసారు. ఇప్పటివరకూ ఇద్దరు సహాయకులతోపాటు మరో ఇద్దరిని అరెస్టుచేసారు. ఇప్పటికే పొగట్ మృతిపై హత్యకేసునమోదుచేసినన పోలీసులు డ్రగ్స్‌కేసును కూడా ఆమె ఇద్దరు సహాయకులపై నమోదుచేసారు. తాజాగా రెస్టారెంట్ కర్లీస్ యజమాని ఎడ్విన్ న్యూన్స్, ఒక డ్రగ్ డీలర్ దత్తప్రసాద్ గావోంకర్‌లను అరెస్టుచేసారు. ఫొగట్‌కు సహచరునిగా వ్యవహరిస్తున్న సుధీర్ సాంగ్వాన్,సుఖ్‌వీందర్‌సింగ్‌లను ముందురోజే అరెస్టుచేసారు. వారిని పదిరోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతించారు. వీరిద్దరూ కూడా దత్తప్రసాద్‌నుంచే తాము డ్రగ్స్ కొనుగోలుచేసినట్లు వివరించారు. ఇప్పటివరకూ పోలీసులు ఈకేసులో 25 మందికిపైగా విచారించారు. హోటల్ స్టాఫ్, రిసార్టు, ఆసుపత్రి మొత్తం అన్నిచోట్లాకూడా ఈకేసుపై వాకబుచేసారు. రెస్టారెంట్‌కమ్ నైట్‌క్లబ్‌గా ఉన్న కర్లీస్ అంజునాబీచ్ ఒడ్డున ఉంది. అక్కడే ఆమెకు బలవంతంగా మత్తు కలిపిన డ్రింక్‌ను తాగించినట్లు సాంఘ్వాన్, సింగ్ ఇద్దరూ అంగీకరించారు. అలాగే సెక్యూరిటీ కెమేరాల రీడింగ్‌లోకూడా వారిద్దరూ ఉన్నట్లు తేలింది. డ్రింక్ తాగిన తర్వాత ఆమె సొంతంగా నడవలేనిపరిస్థితి ఉంది. ఆ తర్వాత గ్రాంట్ లియోన్నీ హోటల్‌కు ఆమెను సాంగ్వాన్ తీసుకువెళ్లాడు. విచారణాధికారులు సుధీర్ ఒక్కడే సోనాలికి ఈ డ్రింక్‌ను బలవంతంగా తాగించాడని పోలీసులు ధృవీకరించారు. సాంగ్వాన్‌సాయంతోనే ఆమె రెస్టారెంట్‌ను వీడి వెళుతున్నట్లు విడియోరికార్డు అయినట్లు పోలీసులు తెలిపారు. మొత్తంగాచూస్తే సోనాలి హత్యకేసు ఇపుడు పలు మలుపులు తిరుగుతోంది. అటు కుటుంబసభ్యుల డిమాండ్‌తోపాటు ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ జోక్యం కూడా కేసు త్వరిత గతిన విచారణకు దోహదంచేస్తోంది.

# అణుబాంబులతో మా విమానాలు రెడీ

## రష్యాకు మద్దతుగా రంగంలోకి బెలారస్



**మాస్కో, ఆగస్టు 27:** ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఇప్పుడిప్పుడే సమసిపోయేలా లేదు. రష్యా భద్రతకు ముప్పు వాటిల్లే నిర్ణయాలు తీసుకుంటుందని ఉక్రెయిన్‌పై దాడికి దిగిన రష్యాకు వ్యతిరేకంగా అమెరికాతో పాటు నాటో దేశాలు పావులు కదిపాయి. ఇప్పుడు ఈ యుద్ధం కాస్తా అంతర్జాతీయంగా పలు దేశాల మధ్య ఘర్షణలను మరింత పెంచుతున్నాయి. ఈ క్రమంలోనే బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో సంచలన వ్యాఖ్యలుచేశారు. అణ్వాయుధాలను మోసుకుపోవడానికి తమ సైన్యం ఎస్‌యు-24 యుద్ధ విమానాలను రెడీ చేసిందని పేర్కొన్నారు. ఉక్రెయిన్ దండయాత్రకు ముందు బెలారస్ తమ మిత్ర దేశపు రష్యన్ దళాలకు అతిథ్యం ఇచ్చింది. అయితే అప్పటికి ఆ దేశం అణ్వాయుధాలను కలిగి లేదు. కాగా పొరుగున ఉన్న పోలాండ్ నుంచి సంభావ్య ముప్పు పొంచి ఉన్నట్లు బెలారస్ ప్రకటించింది. అదే విషయాన్ని ప్రస్తావిస్తూ, ఒక వైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, మరోవైపు నాటోకు కూడా మిత్రుడైన లుకాషెంకో కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ దేశాలు ఉద్రిక్తతలను తీవ్రతరం చేయడానికి ప్రయత్నిస్తే, హెలికాప్టర్లు, విమానాలు కూడా వారిని రక్షించవని అర్థం చేసుకోవాలి అని పేర్కొన్నారు. 'బెలారస్‌తో శత్రుత్వం పెంచుకోడం మంచి ఆలోచన కాదు. ఎందుకంటే, మేము కూడా అణ్వాయుధాలను కలిగి ఉన్న యూనియన్ స్టేట్. అలా చేస్తే పరిస్థితి మరింత తీవ్రతరం అవుతుంది. పశ్చిమ దేశాలు సమస్యలను సృష్టించడం ప్రారంభిస్తే, ప్రతిస్పందన వెంటనే ఉంటుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. 'మేము అర్థరహితంగా మాట్లాడుతున్నామని మీరు అనుకుంటున్నారా? అంతా సిద్ధంగా ఉంది' అంటూ లుకాషెంకో చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం మధ్యలో ఇప్పుడు లుకాషెంకో చేసిన హెచ్చరిక వ్యాఖ్యలు మరింత దుమారం రేపుతున్నాయి.

## రోడ్డు మీద కుస్తీ పట్టిన బల్లులు

### అరగంట ట్రాఫిక్ జామ్

**బ్యాంకాక్, ఆగస్టు 27:** కుక్కపిల్లలో, పిల్లులో కొట్టుకోవడం అప్పుడప్పుడూ చూస్తూనే ఉంటాం. కొన్నిసార్లు ఓ జంతువు మరో జంతువు వెంటపడుతూ పరుగెత్తడమూ కనిపిస్తుంది. కానీ రెండు భారీ పరిమాణంలోకి బల్లులు రోడ్డు మీదికి వచ్చి కొట్టుకుంటుంటే అదీ ఏడెనిమిదేళ్ల పిల్లల అంత పెద్దగా ఉండే బల్లులు అయితే వామ్మో అపిసిస్తుంది కదా. థాయిలాండ్ లో ఇటీవలే ఇలాంటి ఘటన జరిగింది.



మానిటర్ లిజర్డ్స్‌గా పిలిచే భారీ రకం బల్లులు రెండు నడి రోడ్డుమీదికి వచ్చి రెజ్లింగ్ చేస్తున్నట్లుగా ఒకదాన్ని ఒకటి పట్టుకుని నిలబడిపోయి అందరినీ కంగారు పెట్టించాయి. భూమ్మీద అతిపెద్ద బల్లి జాతుల్లో మానిటర్ లిజర్డ్స్ ఒకటి. తోకతో కలిపి రెండు మీటర్ల వరకు పొడవు పెరిగే ఈ రకం బల్లులు థాయిలాండ్‌లో సహజంగానే కనిస్తుంటాయి. వీటిలో మగ బల్లులు ఆధిపత్యం నిరూపించుకోవడం కోసం రెజ్లింగ్ తరహాలో పోట్లాటకు దిగడం సాధారణమే. ఈ క్రమంలోనే ఇటీవల రెండు మగ బల్లులు నడి రోడ్డుపైకి వచ్చాయి. కౌగిలించుకున్నట్లుగా గట్టిగా ఒకదాన్ని మరొకటి పట్టుకుని నిలబడ్డాయి. దీనితో దాదాపు అరగంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది.

ఒక కారులో వెళుతున్న వ్యక్తి దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతో వైరల్‌గా మారింది.

## 600 పేజీలతో నివేదిక.. సిఎం స్టాలిన్ చేతికి జయలలిత రిపోర్టు

**చెన్నై, ఆగస్టు 27:** తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతిపై అనుమానాలు వ్యక్తమైన విషయం విదితమే. ఈ క్రమంలో జయలలిత మృతిపై ఆర్ముగ స్వామి కమిషన్ నివేదిక కీలకంగా మారింది. కాగా జయలలిత మృతిపై రిటైర్డ్ జడ్జి ఆర్ముగ స్వామి తన నివేదికను సిఎం స్టాలిన్‌కు అందచేశారు. 600 పేజీలతో కమిషన్ రిపోర్టును తయారుచేసింది. ఇక కమిషన్ ఏర్పాటైన ఐదేళ్ల తర్వాత నివేదిక అందించడం విశేసం. అయితే 2016 సెప్టెంబర్ 22వ తేదీన జయలలిత ఆసుపత్రిలో చేరారు. 2016 డిసెంబర్ 5వ తేదీన ఆమె తుదిశ్వాస విడిచారు. కాగా జయలలిత మరణం వెనుక గల కారణాలు తెలుసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వం 2017 సెప్టెంబర్‌లో మాజీ జడ్జి జస్టిస్ ఆర్ముగ స్వామి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

కాగా ఈ కమిషన్ ఐదేళ్ల కాలంలో జయలలిత సహచరులు, బంధువులు, అధికారులు, మాజీ మంత్రులను విచారించింది. కమిషన్ పరిశీలించిన 75 మంది సాక్ష్యులలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, చెన్నై అపోలో ఆసుపత్రి వైద్యులు, విధుల్లో ఉన్న చెన్నై పోలీసులు ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.



## సరిహద్దుల్లో చొరబాటు దారుడి అరెస్ట్

**శ్రీనగర్,ఆగస్టు 27:** జమ్ములోని అంతర్జాతీయ సరిహద్దుల్లో పాకిస్తాన్‌వైపునుంచి చొరబడేందుకు యత్నించిన ఒక మిలిటెంట్‌ను బిఎస్‌ఎఫ్‌జవాన్లు పట్టుకున్నారు. జమ్ములోని ఆర్నియా సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తున్న పాక్‌లోని సియాల్‌కోట్ మిలిటెంట్‌ను హెచ్చరికలుచేసి తమ అదుపులోకి తీసుకున్నారు. మహమ్మద్ షాబాద్ అనే 45 ఏళ్ల మిలిటెంట్‌ను అదుపులోనికి తీసుకున్న బిఎస్‌ఎఫ్ జవాన్లు ఆతనివద్ద ఎలాంటి అనుమానిత సమాచారం, సామగ్రి ఏదీ లేదని తెలిపారు. అలాగే ఈనెల 25వ తేదీ జమ్ములోని సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దుల్లో మత్తు అక్రమరవాణాను పట్టుకున్న సరిహద్దు భద్రతా బలగాలు ఎనిమిది కిల్లో గంజాయిని స్వాధీనంచేసుకున్నారు. ఈ సందర్భంగా చొరబాటు దారుడిపై కాల్పులు జరపగా గాయ పడ్డాడు. అయితే మళ్లీ పాక్‌వైపు వెళ్లిపోయాడు.

## రూ.5,500 కోట్లు ఖర్చు పెట్టి 277 మంది ఎమ్మెల్యేలను కొన్నారు: బిజెపిపై కేజ్రీవాల్ ఫైర్

**న్యూఢిల్లీ,ఆగస్టు 27:** బిజెపిపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఇప్పటి వరకు ఇతర పార్టీలకు చెందిన 277 మంది ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలుచేసిందని ఆయన ఆరోపించారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.20 కోట్ల చొప్పున బిజెపి చెల్లించిందని తెలిపారు. ఈ ఎమ్మెల్యేలను కొనడానికి బిజెపి రూ.5,500 కోట్లను ఖర్చు చేసిందని అన్నారు. ఇతర పార్టీ టిక్కెట్లపై గెలిచిన ఈ ఎమ్మెల్యేలు డబ్బులకు అమ్ముడుపోయి బిజెపిలో చేరిపోయారని విమర్శించారు. ఎమ్మెల్యేలను పశువులను కొన్నట్టుగా బిజెపి కొనడంతోనే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోయిందని కేజ్రీవాల్ అన్నారు. ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి ఉపయోగించిన సొమ్మంతా సామాన్యుల నుంచి వసూలు చేసిందేనని, అందుకే ద్రవ్యోల్బణం పెరిగిందని అన్నారు. ద్రవ్యోల్బణం పెరిగిపోవడంతో దేశంలో సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ఆపరేషన్ ఆకర్ష్ దేశవ్యాప్తంగా కొనసాగుతోందని కేజ్రీవాల్ అన్నారు. ఇటీవలే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేశారని, ఇప్పుడు ఝార్ఖండ్‌పై దృష్టిని సారించారని విమర్శించారు. ఢిల్లీలపై కూడా వారు కన్నేశారని దుయ్యబట్టారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద కుట్రకు తెరతీశారని విమర్శించారు.



మరోవైపు తాజాగా తన నివాసంలో కేజ్రీవాల్ నిర్వహించిన సమావేశానికి ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం సందేహాలకు తావిస్తోంది. ఇంకోవైపు 40 మంది ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి టార్గెట్ చేసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. బిజెపి తమను సంప్రదించిందంటూ 12 మంది ఆప్ ఎమ్మెల్యేలు చెప్పడం కలకలం రేపుతోంది. తమ పార్టీకి చెందిన 40 మంది ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి రూ.800 కోట్లను కేటాయించిందని కేజ్రీవాల్ మండిపడ్డారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 9,520,మృతులు 41 మంది

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,98,696

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,520కేసులు నమోదయ్యాయి.41మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,98,696కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,83,788మంది కోలుకోగా 87,311మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,556కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నారు.

# ఫ్లెక్సీల నిషేధంపై మంగళగిరిలో ప్రింటింగ్ యజమానుల నిరసన

**మంగళగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఫ్లెక్సీలను నిషేధించడాన్ని నిరసిస్తూ మంగళగిరి నగరంలో ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం స్థానిక ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.నగరంలోని ఫ్లెక్సీ ప్రింటింగ్స్ ఎదుట ఆయా షాపుల యజమానులు,సిబ్బంది నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ ఖాజావలి మాట్లాడుతూ ఫ్లెక్సీకీ వాడే మెటీరియల్ ప్లాస్టిక్ కాదని,పివిసికి సంబంధించిందన్నారు.రాష్ట్రంలో ఎన్నో కుటుంబాలు ఫ్లెక్సీ ప్రింటింగ్‌పై ఆధారపడి జీవిస్తున్నారని,ఫ్లెక్సీ ప్రింటింగ్ నిషేధించడం వల్ల వాటిపై ఆధారపడి జీవించేవారి జీవనం అగమ్యగోచరంగా మారుతుందన్నారు.ఫ్లెక్సీ ప్రింటింగ్‌ను అర్ధాంతరంగా నిషేధించడం వల్ల ప్రింటింగ్ యజమానులు రూ.25నుంచి రూ.30లక్షల వరకు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి బుల్లా భాస్కర్,నాయకులు వెనిగళ్ళ శివకుమార్,చిల్లపల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి

## ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త:** అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిపథంలో నిలపాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి-రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబు అధ్యక్షతన జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. నాడు-నేడు, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం. ఇరిగేషన్, డ్వామా, వైద్యఆరోగ్యశాఖ, గ్రామీణ నీటిసరఫరా, రెవెన్యూ, డిఆర్‌డిఏలకు సంబంధించి సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్బంగా ఇన్‌చార్జ్ మంత్రి మాట్లాడుతూ అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిపథంలో నిలపాలన్నారు. రాష్ట్రంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయన్న ఆయన వాటి ఫలాలు ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. అర్హత వుండి సాంకేతిక కారణాల వల్ల ఆయా సంక్షేమ పథకాలు అందకపోతే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎక్కడ పొరపాటు జరిగిందో తెలుసుకొని వారికి ఆయా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు.

ప్రజల సమస్యలు తీర్చేందుకు ప్రతి శాసనసభ్యునికి రూ. 2 కోటుల్లు, ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షలు కేటాయించడం జరిగిందన్న అంబటి రాంబాబు ఈ నిధులకు ప్రజలకు మెరుగైన సేవలందించాల్సి వుందన్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శిం చవద్దన్న ఆయన ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలన్నారు. ఇన్‌చార్జ్ మంత్రిగా తనకు ఇది జిల్లాలో మొట్టమొదటి జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంగా పేర్కొన్న ఆయన మొదటి సమావేశం నిర్వహించడం కాస్త ఆలస్యమైందన్నారు. జిల్లా అభివృద్ధిపై చర్చించేందుకు..సమస్యలను తెలుసుకొనేందుకు జిల్లా సమీక్షా కమిటీ సమావేశం చక్కనివేదికగా పేర్కొన్న అంబటి రాంబాబు ఇకనుండి ప్రతి 3 నెలలకు ఒకసారి జరుపుకుం దామన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని..తీసుకున్న చర్యలను నివేదికల రూపంలో వారికి అందజేయడం చేయాలన్నారు. జిల్లాలోని నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సెప్టెంబర్ మొదటివారంలో ప్రారంభిస్తారన్న ఇన్‌చార్జ్ మంత్రి దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన రెండు బ్యారేజ్‌లను ఆయన తనయుడు ప్రారంభించడం జరుగుతోందన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రి-రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు-ప్రజలు తీసుకొచ్చే పనులలో చేయదగ్గ పనులను అధికారులు తక్షణమే చెయ్యాలన్నారు. జాయింట్ కలెక్టర్ చెప్పిన లెక్కన ప్రకారం చుక్కల భూములకు సంబంధించి 140009 సమస్యలుంటే అందులో కొన్ని ఫైళ్ళు మాత్రమే జిల్లాస్థాయికి రావడం వాటిలో 30 మాత్రమే పరిష్కరించబడడం. 1326 రిజక్ట్ కావడం ఏమిటన్నారు. మండలాల నుండి తహసీల్దార్లు మొక్కుబడిగా కలెక్టరేట్‌కు ఆ ఫైళ్ళు పంపుతున్నారా..అంటూ ప్రశ్నించిన ఆయన చుక్కలభూములకు సంబందించి ప్రజలు తీవ్ర అసంతృప్తిగా వున్న నేపథ్యంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి జిల్లాలో చుక్కలభూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇక జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న కాకాణి పరిష్కరించలేని సమస్యలను ఏ కారణంచేత పరిష్కరించలేకపోతున్నావెూ..వారికి తెలియజేయాలన్నారు.

సమావేశాలు మొక్కుబడిగా కాక ఫలప్రదమయ్యేలా చూడాలన్నారు. కాగా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి (వెంకటగిరి), మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (ఉదయగిరి), మేకపాటి విక్రమ్‌రెడ్డి (ఆత్మకూరు), కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరురూరల్), మానుగుంట మహీధర్‌రెడ్డి (కందుకూరు)లు సమావేశంలో చర్చించిన ఎజెండాల విషయంలో తమ తమ నియోజకవర్గాలలోని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు.

కాగా ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ దామలచెరువు హరిత, డిఆర్వో వెంకటనారాయణమ్మ, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, కందుకూరు ఆర్‌డిఓ సుబ్బారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డితోపాటు అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్ధరించాలి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త** ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో నిలిపివేసిన కొల్హాపూర్-మణుగూరు-కొల్హాపూర్‌ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణం పునరుద్దరించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో హైదరాబాద్ దెక్కన్-కొల్హాపూర్-హైదరాబాద్ డెక్కన్‌ల మధ్య తిరిగిన నెంబర్ 11303/04 కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. కాల క్రమేనా ఈ రైలు సర్వీసులను మణుగూరు వరకు పొడిగించారు. తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రాల ప్రజలు, ప్రయాణికులకు ఈ రైళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. జనరల్, రిజర్వేషన్ బుకింగ్‌లతోపాటు, పార్సిల్ రెవెన్యూ రాబడి కూడా నిత్యం ఆశాజనకంగా ఉండేది. ఈ రైళ్లకు, మణుగూరు నుంచి కంటే కూడా హైదరాబాద్ నుంచి డిమాండ్ అధికంగా ఉండేది. ఇలా ఉండగా 2020 మార్చి 25 నుంచి ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో రద్దు చేసిన రైళ్లతోపాటు ఈ రైళ్లను కూడా రైల్వే శాఖ రద్దు చేసింది. ప్రస్తుతం రైల్వే శాఖ, దాదాపు 90 శాతంపైగా రైళ్లను పునరుద్దరించిన, రైల్వేకు ఆర్థికాదాయం తెచ్చిపెట్టే కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను పునరుద్దరించేందుకు పోవడం శోచనీయం. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రైల్వే శాఖ కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను తక్షణం పున రుద్దరించాలని ప్రజలు, ప్రయాణికులు కోరు తున్నారు.

# ప్లాస్టిక్ రహిత యూనివర్సిటీ ఏఎన్‌యు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అగస్టు27, ప్రభాతవార్త:** ప్లాస్టిక్ రహిత విశ్వవిద్యాలయంగా ఏఎన్‌యును తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు ముందుకురావాలని వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ పిలుపునిచ్చారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శనివారం పచ్చదన ం-పరిశు భ్రత, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం వర్సిటీలోని వెజిటెబుల్ గార్డెన్‌లో జరిగింది. ఈ సందర్భంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వీసి అభినందించారు. విద్యతో పాటు సమాజ సేవలో భాగస్వాములుగా విద్యార్థులు ఎదగాలన్నారు. సమాజం మార్పుకు విద్యార్థి దశ కీలకమైందన్నారు. అందులో ఉన్న సమస్యలపై బాధ్యతాయుత పరిష్కారాలకు యువత చొరవ తీసుకోవాలని వీసి సూచించారు. భారతదేశం వ్యవసాయాధారిత దేశమని, విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఎం.రవిశేఖర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవిశంకర్ రెడ్డి, గార్డెన్ ఇన్‌ఛార్జి డా॥ సత్యన్నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మతి చెడలేదు కదా !

## ప్రజాతంత్ర ముఖ్యమంత్రికి ఉత్తర కొరియా నియంతతో పోలికా : ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం** ఏపీలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో గెలిచి గత మూడేళ్ళకు పైగా సంక్షేమమే పరమావధిగా, ప్రజారంజక పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఉత్తర కొరియా నియంతతో టీడీపీ అధినేత చంద్రబాబు పోల్చడాన్ని వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ విజయసాయిరెడ్డి ఖండించారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. టీడీపీని ప్రజాస్వామ్యంలోని పేద కొరియా పాలకపక్షం మాదిరిగా నడపాలనుకుంటున్న నారావారిపల్లె నేతకు కిమ్ ఆదర్శప్రాయుడు కావచ్చేమో కాని, ఉత్తర కొరియాకు ఏ రకంగానూ ఆంధ్రప్రదేశ్‌తో పోలిక లేదన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ళ బాబూ కొడుకుల పాలన తర్వాత కూడా ఇంకా ప్రజాస్వామ్యం బతికి ఉందన్నారు. వైయస్ఆర్ సిపి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పౌర హక్కులను ఇక్కడి రాజ్యాంగ వ్యవస్థలు కాపాడుతుందని చెప్పారు. ఈ వ్యవస్థలను పరిరక్షించే బాధ్యతను సీఎం జగన్ చక్కగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. రెండు పొరుగు రాష్ట్రాల నీడన ఇంకా వెనుకడిన ఉన్న కుప్పంలో మూడు రోజుల కుప్పిగంతుల తర్వాత మాజీ సీఎం బాబుగారు తన నాటకాలకు తెర దించారన్నారు. కుప్పం నుంచి పోతూ పోతూ ఏపీని జనరంజకంగా పాలిస్తున్న వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంపైన ముఖ్యమంత్రిపై అభాండాలు వేయడం చంద్రబాబు వయస్సుకు తగని పని కాదన్నారు. అంతే కాదు, నియంతృత్వ పోకడలతో తన బుల్లి దేశాన్ని పాలిస్తున్న ఉత్తర కొరియా నేత కిమ్‌తో ఏపీ సీఎంను పోలి్చ జూనియర్ కిమ్ అనడం ఏపీ అసెంబ్లీలో విపక్ష నేత బాధ్యతా రాహిత్యానికి, అవగాహనా రాహిత్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు. కుప్ప అసెంబ్లీ సీటుకు 33 ఏళ్ళుగా ప్రాతినిధ్యం వహిస్తున్నాఅని గర్వంగా చెప్పుకుంటున్న చంద్రబాబుకు మరో 13 సంవత్సరాలు గడిచినా రాజకీయ పరిపక్వత రాదేమోననే ఎంపీ విజయసాయిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

# విశాఖ క్రీడాకారుల దూకుడు

## - ఎఎన్‌యులో జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు27, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అంతరజిల్లాల 35వ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌పోటీలు రెండవ రోజు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీల అనంతరం విశాఖ జిల్లా 18బంగారు పతకాలు, 16 వెండి, 13 కాంస్య పతకాలతో దూకుడు ప్రదర్శించింది. రెండవ స్థానంలో తూర్పుగోదావరి జిల్లా 9బంగారు, 4 వెండి, ఒక కాంస్య పతకంతో రెండవ స్థానంలో, మూడవ స్థానంలో ప్రకాశం జిల్లా 7బంగారు, 4సిల్వర్, రెండు కాంస్య పతకాలతో మూడవ స్థానంలో ఉన్నాయని పోటీల నిర్వాహక కార్యదర్శి ఎ.హైమా తెలిపారు.

ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆదిరెడ్డి సత్యన్నారాయణ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి ఎ.వి.రాఘవేంద్రరావు పర్యవేక్షించారు.

# రూ.1.50కోట్లతో పెదకోనేరు అభివృద్ధికి తీర్మానం

## ఆక్రమణకు గురైన ఆలయ ఆస్తులన్నింటినీ స్వాధీనం చేసుకునేందుకు చర్యలు

## ఆలయ పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

**మంగళగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** నృసింహస్వామి ఆలయ పెదకోనేరును రూ.150కోట్లతో అభివృద్ధి, వచ్చే ఏడాది ఉత్సవాలను స్వామివారి తెప్పోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే),ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు తెలిపారు.నగరంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలోని ఈవో కార్యాలయంలో శనివారం ఆలయ పాలకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాభివృద్ధి కొరకు పలు తీర్మానాలు చేశారు.మనె ్నం వారి వీధిలో కల స్వామివారి స్థలానికి ప్రహరీగోడ నిర్మించడంతోపాటు ఆత్మకూరు జాతీయ రహదారి పక్కనగల స్థలంలో మొక్కలు నాటి వచ్చే కార్తీక మాసానికి భక్తులు వనభోజనాలు చేసుకునేలా తీర్చిదిద్దాలన్నారు.

స్థల ఆవరణలో చెట్ల చుట్టూ భక్తుల కొరకు అరుగులు నిర్మించాలన్నారు.ఆలయ నిర్మాణదాత వాసిరెడ్డి వెంక టాద్రి నాయుడు పేరుతో కళావేదిక నిర్మించిన నేపథ్యంలో ఈనెల 31వ తేదీన కళావేదిక ప్రారంభం రోజు వెంకటాద్రినాయుడు,శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాలను ఆవిష్కరించి వాసిరెడ్డి వంశసు ్తులతో పూజలు నిర్వహింపచేసి వారికి స్వామివారి తరుపున దుస్తులు అందజేసి గౌరవించాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ హనుమంతరావులు మాట్లాడుతూ అన్యాక్రాంతమైన ఆలయాల ఆస్తులను ఒక్క అంగుళము కూడా వదులుకోబోమన్నారు. కోర్టులోనైనా ఆక్రమణదారులతో ఫైట్ చేసి స్వాధీనం చేసుకుంటామన్నారు.స్వామివారి తెప్పోత్సవానికి యర్రబాలెంకు చెందిన దాత మిరియాల వెంకటాద్రి సతీమణి వెంకయ్య 1937లో 198చగ స్థలాన్ని ఆలయానికి ఇచ్చిందన్నారు.స్థలాన్ని లీజుకు ఇవ్వగా కొద్ది రోజులు లీజు చెల్లించిన లీజుదారులు అనంతరం చెల్లించడం లేదన్నారు.కాలక్రమేణా ఆలయ ఆస్తుల రికార్డుల్లో సైతం స్థలం మాయమైందన్నారు. మరలా కనుగొన్న అధికారులు స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోగా ప్రస్తుత స్థలం విలువ రూ.40లక్షలకు పైగా ఉంటుం దన్నారు .జాతీయ రహదారి వెంబడి ఉన్న 2ఎకరాల 26సెంట్లకు పడమర వైపున్న 36సెంట్లకు ఇప్పటికే ప్రహరీగోడ నిర్మించడం జరిగిం దన్నారు. రోడ్డు విస్తరణ పూర్తయ్యాక మాఢ వీధుల్లో వాహనాలు పూర్తిగా నిషేధం నృసింహా స్వామి వారి మాఢ వీధుల్లో వాహనాలు తిరిగితే ఆలయంతోపాటు గాలిగోపురానికి ప్రమాదమని చెన్నై ఐఐటి నిపుణుల బృందం నివేదిక ఇచ్చిన నేపథ్యంలో మాఢ వీధుల్లో వాహనాలను పూర్తిగా నిషేధించడం జరుగు తుందన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా కార్పొ రేషన్ కార్యాలయం ఎదుట రోడ్డును విస్తరించి మాఢ వీధులను అభివృద్ధి పరచి వాహనాలను నిషేధిం చడం జరుగుతుం దన్నారు.త్వరలోనే రోడ్డు విస్తరణ చేపట్టడం జరుగుతుందని నిర్వాసితులకు ఎవరికి అన్యాయం జరక్కుండా రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు.నగరం అభివృద్ధి చెందాలంటే రోడ్డు విస్తరణ తప్పనిసరి అని దానికి ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీ పానకాల లక్ష్మీ నృసింహస్వామి వారి చరిత్రను తెలియజేసేలా సిని క్యారెక్టర్ నటుడు సిహెచ్ లక్ష్మీనారాయణ రూపొందించిన సిడిని ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావులు ఆవిష్కరించారు. త్వరలోనే నృసింహస్వామి చరిత్రను ప్రపంచానికి తెలిసేలా యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఈవో అన్నపురెడ్డి కోటిరెడ్డి,ధర్మకర్తల మండలి సభ్యులు ఆకురాతి కోదండరామయ్య,వనమా గీతాదేవి,అన్నె శ్రీదేవి, గొడవర్తి శ్రీనివాసరావు,జగన్నాథం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నృసింహస్వామి ఆలయ చరిత్ర సిడిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు

# అభిమానుల్లో జోష్ నింపుతున్న జెసి దివాకర్‌రెడ్డి పర్యటనలు



**అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో:** టీడీపీ సీనియర్ నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు జెసి దివాకర్‌రెడ్డి ఇటీవల కాలంలో తాడిపత్రి నియోజకవర్గంలో సైలెంట్‌గా సుడిగాలి పర్యటన నిర్వహిస్తూ తన మద్దతు దారులను కలుసుకుంటున్నారు. ఎలాంటి రాజకీయ ప్రకటనలు చేయకుండా దివాకర్‌రెడ్డి పల్లెల్లో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఎలా ఉన్నారు, బాగా ఉన్నారా, పంటలుఎలా ఉన్నాయి, పిల్లలు ఏం చేస్తున్నారు అని తన మద్దతు దారులను అడుగుతున్నారు. కార్యకర్తలతో కలుసుకుంటున్నారు. తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు మండలాల్లో కొన్ని గ్రామాల్లో ఇప్పటికే పర్యటించి జెసి దివాకర్‌రెడ్డి శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలో పర్యటించడం విశేషం.పెద్దవడుగూరు కి జెసి దివాకర్‌రెడ్డి రాకతో టిడిపి క్యాడర్‌లో కొత్తజోష్ నింపుతున్నారు. దివాకర్‌రెడ్డి గ్రామాల్లో పర్యటనలు ఎందుకు చేస్తున్నారు..? కారణం ఏమి అయి ఉంటుంది అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లో తమ వర్గము పట్టు సడలకుండా ఉండేందుకు ఈ పర్యటనలు చేస్తున్నారని అభిప్రాయం ఉంది. ఇటీవల కాలంలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, ఆయన సోదరుడు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, వారి కుమారులు సైలెంట్‌గా ఉన్నారు. రాష్ట్రంలో రాజకీయ దుమారం లేచినా జెసి సోదరులు సైలెంట్‌గా ఉన్నా విషం తెలిసిందే. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ వ్యవహారంలో వారు నోరు మెదపలేదు. ఎలాంటి వ్యాఖ్యలు, ఆరోపణలు చేయలేదు. ఇదే సమయంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. ఆ సమయంలో జరిగిన ఘర్షణలు పై రాష్ట్రంలో టీడీపీ నేతలు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అయితే జెసి సోదరులు మాత్రం మౌనంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జెసి సోదరుల వ్యూహం ఎమిటి అన్నది అర్థం కావడం లేదు. టిడిపి యువనేత జెసి పవన్‌రెడ్డి కూడా పార్టీ కార్యక్రమాలకు చాలా దూరంగా ఉంటున్నారు.

# సున్నితమైన కేంద్ర,రాష్ట్ర సంబంధాల్లో వివాదాలు తగదు'

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు కేంద్ర,రాష్ట్ర సంబంధాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని సున్నితంగా ఉండాల్సిన ఆ సంబంధాలు వివాదాల మయమవటం ఆందోళన చెందాల్సిన విషయమని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చాగోష్టిలో పాల్గొన్న విద్యావంతులు అభిప్రాయపడ్డారు.చర్చా కార్యక్రమాన్ని విద్యావేత్త ముప్పాళ్ళ వి.ఎస్ ప్రసాదరావు ప్రారంభిస్తూ కేంద్రంలో రా ష్ట్రంలో వేర్వేరు పార్టీలు అధికారంలోనికి వస్తుండడంతో వివాదాలు మొదలయ్యాయని తమకు రావాల్సిన నిధుల విషయంలో హక్కుల విషయంలో రాష్ట్రాలు గొంతెత్తుతున్నాయన్నారు.విశ్రాంత ప్రిన్సిపాల్ రవిబాబు మాట్లాడుత పలు అంశాల విషయంలో కేంద్ర జోక్యం ఎక్కువైందని,రాష్ట్రాల పాలనావ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకుంటుందని సకాలంలో నిధులు విడుదల చేయటం లేదని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి.రాయల్టీ విషయంలో కూడా కేంద్రం ద్వంద్వప్రమాణాలు పాటిస్తుందన్నారు.చర చ్చలో అధ్యాపకులు సుబ్బారెడ్డి,సింగరయ్య తదితరులు ప్రసంగించారు.

# ప్రభుత్వ భవనాలు, గోడలపై అనుమతిలేని రాతలపై అపరాధ రుసుం

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 27, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో ప్రభుత్వ భవనాలు,గోడలపై అనుమతి లేకుండా వాల్ రైటింగ్స్ రాసినా,పోస్టర్స్ అంటించినా భారీమొత్తంలో అపరాధ రుసుం విధించడంతోపాటు పోలీసు కేసులుకూడా నమోదు చేస్తామని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు.శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత ్వ భవనాల గోడలపై అనధికారికంగా వాల్ పెయింటింగ్ వేస్తున్న,వ్యర్థాలను రోడ్లమీద వేస్తున్న టిఫిన్ షాప్స్,ఫ్లెక్సల షాప్స్ వారి నుండి కమీషనర్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య అధికారులు రూ.35వేలు అపరాధ రుసుం విధించి సీజ్ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు ఎంతో కృషిచేస్తున్నారని కాని కొందరు రోడ్లమీద,కాల్వల్లో వ్యర్థాలు వేస్తూ నగర అపరిశుభ్రతకు కారణమవుతున్నారని,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.శనివారం మణిపురం ఫ్లైఓవర్‌కు అనుమతి లేకుండా తమ సంస్థ పెయింటింగ్ వేసుకున్న రాఘవేంద్ర ట్రైల్స్ సంస్థకు రూ.10వేలు అపరాధ రుసుము విధించి,వారితోనే వైట్ వాష్ పెయింట్ వేయించామన్నారు.అలాగే అరండల్‌పేటలోని శిల్పాయాడ్స్ సంస్థ షాప్ ముందు వ్యర్థాలను వేయడం గమనించి రూ.20వేలు అపరాధ రుసుం విధించామని విద్యానగర్ 3వలైనులోని ఆనంద్ టిఫిన్ సెంటర్ కూడా వ్యర్థాలు రోడ్డుమీద వేసిన కారణంగా రూ.5వేలు అపరాధ రుసుము విధించి,సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.నగరంలో వ్యర్థాలు,చెత్త సేకరణకు పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వస్తున్నారని,వ్యాపార సంస్థల నుండి చెత్త సేకరణకు కూడా ప్రత్యేకంగా కమర్షియల్ చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేశామన్నారు.ఇక నుండి రోడ్ల మీద కాల్వలో ్ల వ్యర్థాలు వేసేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని,ఇప్పటికే పారిశుద్య పర్యవేక్షణకు నగరంలో 4టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏరా ్పటు చేశామని తెలిపారు.నగర పరిశుభ్రత ద్వారా స్వచ్ఛ గుంటూరు సాధనకు నగరపాలక సంస్థకు నగర ప్రజలు,వ్యాపార వాణిజ్య సంస్థలు కలసి రావాలని కోరారు.



# స్మార్ట్ ఇండియా గ్రాండ్ ఫైనల్ ప్రారంభం

**గుంటూరు విద్య, ఆగస్టు 27, ప్రభాతవార్త :**

భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ యొక్క ఆవిష్కరణ కేంద్రం (ఎంఐసీ) నేతృత్వంలోని భారత ప్రభుత్వ కార్యక్రమం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) ప్రభుత్వ,మంత్రిత్వ శాఖలు,పరిశ్రమలు మరియు ఇతర సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన పరిష్కారాలను చూపేందుకు విద్యార్థులకు ఓ వేదికగా ఇది నిలుస్తుంది.నేడు,కెఎల్ డిమ్డ్ టుబి యూనివర్సిటీ, రెండురోజులపాటు జరిగే ఫైనల్స్‌కు అతిధ్యమిస్తుంది.ఈ కార్యక్రమాన్ని ఏపిఎస్ఎస్‌డిసి (ఏపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) చైర్మన్ అజయ్‌రెడ్డి,ఏపి ఇన్నోవేషన్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ లావణ్య మరియు నోడల్ సెంటర్ హెడ్ (ఎంఐసి మరియు ఏఐసిటీఈ ప్రతినిధి) మనోజ్ ధారపలు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ,స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాద్ మరియు యూనివరి ్సటీ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సంవత్సరం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-జూనియర్‌ను సైతం విద్యార్థుల కోసం పరిచయం చేశారు.దీనిద్వారా ఆవిష్కరణల సంస్కృతి,సమస్యాపూర ్వక ధోరణిని పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అందించనున్నారు.

# జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు మణికంఠ

**గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**

బెంగుళూరులోని ద్రావిడ్ స్టేడియంలో సెప్టెంబర్ 21నుంచి 23వ తేది వరకు జరగనున్న సిఐఎస్‌సిఈ జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు గుంటూరు జిల్లా వెనిగండ్ల గ్రామానికి చెందిన గడ్డం వెంకట మణికంఠ సబ్ జూనియర్స్ 10మీటర్ల ఎయిర్‌రైఫిల్ విభాగంలో పాల్గొంటున్నాడు.గతంలో గుంటూరులో జరిగిన ఆంధ్రా తెలంగాణా ఉమ్మడి రాష్ట్రాల సిఐఎస్‌సిఈ పాఠశాల రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొని రజత పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.మణికంఠ ఎంపికపట్ల పలువురు అభినందించి భవిష్యత్‌లో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తంచేశారు.



## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం వైరల్ ఫీవర్స్, సీజనల్ వ్యాధులు, ఇతర శ్వాసకోశ ఆరోగ్య సమస్యలపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఆగస్టు 28 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్.తేజ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు. శ్వాసకోశ, ఊపిరితిత్తుల సమస్యలు, వైరల్ ఫివర్స్, కోవిడ్ అనంతర ఆరోగ్య సమస్యలపై సీనియర్ వైదు ్యలు డాక్టర్ తేజ సందేహాలను నివృత్తి చేస్తారని ఆరోగ్యాభిలాషులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఎకనామిక్స్‌లో పీహెచ్‌డి ప్రదానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అగస్టు27, ప్రభాతవార్త: వర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో ఆచార్య ఎం.కోటేశ్వరరావు పర్యవేక్షణలో పీహెచ్‌డి చేసినందుకు కె.చంద్రమోహన్‌కు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎల్.ఉదయకుమార్ తెలిపారు. చంద్రమోహన్ " ఇంపాక్ట్ ఆఫ్ ఎంజిఎన్‌ఆర్ఇజి ఆన్ లైవ్స్ అండ్ లైవ్లీహుడ్ పాటర్న్ ఆఫ్ రూరల్ పూర్ ఇన్ ఆంధ్రప్రదేశ్: ఎ కేస్ స్టడీ ఇన్ ప్రకాశం డిస్ట్రిక్ట్" అనే అంశంపై పరిశోధన చేశారు.

## డాక్టర్ శారదకు 'విద్వన్మణి' ప్రదానం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై శనివారం గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ఆధ్వర్యంలో డిపార్టుమెంట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్, విశ్రాంత డాక్టర్ మండపాక శారద సన్మానసభ, శాస్త్రీయ సంగీత కచేరి జరిగాయి. కార్యక్రమానికి సన్మానకర్తగా చైర్మన్ వివిఐటి విద్యాసంస్థలు శ్రీమతి వి.విద్యాసాగర్ (అరుణ విద్యాసాగర్) ముఖ్యఅతిధిగా ఎండి హ్యాపీ రిసార్ట్స్ గుంటూరు, శంభయాచారి పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాలను సూపరింటెండెంట్ జిజిహెచ్ డాక్టర్ ఎస్.ప్రభావతి జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. అతిధులు శ్రీమతి డాక్టర్ మండపాక శారదను గాయత్రీ సంగీత విద్వన్మణి బిరుదుతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ మండపాక శారద గాత్ర సంగీత కచేరి శ్రావ్యంగా సాగింది. వీరికి సహకార గాత్రం శ్రీలత, వయోలిన్‌పై బి.వి.దుర్గాభవాని, మృదంగంపై మండపాక నాగలక్ష్మీ, విజయనగరం, ఘటంపై ఎం.హరిబాబు చక్కటి సహకారం అందించారు. డాక్టర్ మండపాక శారద కచేరి ప్రారంభిస్తూ శ్రీరాగంలో ఆదిభట్ల నారాయణదాసు రచించిన వర్ణంతో ప్రారంభించి వనజాక్షి నిన్నే, పార్వతీ నిను, మనసా మనసామర్థ్యం అంటూ పలు వాగ్గేయకార కీర్తలను శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు. కార్యదర్శులు లలిత, మంగాదేవి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## దోస్త్ ఫేజ్-2 సీట్ల కేటాయింపు

### ఫేజ్ 3 దరఖాస్తులకు చివరి తేదీ సెప్టెంబరు 12

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** డిగ్రీ ఆన్‌లైన్ సేవలకు సంబంధించి దోస్త్ రెండవ దశ సీట్లను కేటాయింపులు చేశారు. ఈ మేరకు దోస్త్ చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి, కమిషనర్ నవీన్‌మిట్టల్‌లు శనివారం ఈ మేరకు సీట్ల కేటాయింపులను విడుదల చేశారు. అదేవిధంగా మూడవ దశ సీట్ల కేటాయింపుకు సైతం షెడ్యూల్‌ను ప్రకటించారు. రెండవ దశలో మొత్తంగ 48,796 కేటాయింపులు పొందగా రెండవ దశలో 39,390 మందికి, మొదటి దశలో బెట్టర్‌మెంట్‌కు సంబంధించి 9406 కేటాయింపులు జరిగాయి. మొదటి ప్రాధాన్యత క్రమంలో 34,678 మంది, రెండవ ప్రాధాన్యత కింద 14,118 మంది ఉన్నారు. వెబ్ ఆప్షన్‌లను ఉపసంహరించుకుని, సీట్లు కేటాయింపు జరగని వారు 3809 మంది ఉన్నారు. రెండవ దశలో మొత్తం 28,220 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఆధార్ లింక్ ఓటి ద్వారా 23,581, టి యాప్ ద్వారా 1507, మీ సేవా కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా 3132 మంది ఉన్నారు. రెండవ దశలో వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసిన మొత్తం 52605 మంది ఉన్నారు. సీటు పొందిన అభ్యర్థులు దోస్‌లో లాగిన్‌లో రూ.500, గానీ రూ.1000గానీ చెల్లించి ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీటు రిజర్వు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దోస్త్ మూడవ దశకు సంబంధించి రిజర్వేషన్లు, వెబ్ ఆప్షన్లు 29 నుంచి ప్రారంభమైన సెప్టెంబరు 12వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు.

## పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డిపై పార్టీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ దివంగత నేత పి.జనార్ధన్‌రెడ్డి కుమారుడు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓపబ్ వద్ద మైనర్‌బాలికను అపహరించి సామూహిక అత్యాచారం చేసిన యువకుల ఘటనపై గతంలో స్పందించిన రేవంత్‌రెడ్డి ..అత్యాచార ఘటన జూబ్లీహిల్స్ పిఎస్ పరిధిలోని పెద్దమ్మ గుడి ఆవరణలో జరిగిందని ఆరోపించారు. ఈఆరోపణలపై తాజాగా స్పందించిన విష్ణువర్ధన్‌రెడ్డి నేరుగా బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దమ్మగుడి ఆవరణలో బాలికపై అత్యాచారం జరగలేదని అక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం ఉండదన్నారు. ఈవ్యవహారంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు తప్పుఅని తనకు ఇష్టం వచ్చినట్లు రేవంత్‌రెడ్డి మాట్లాడితే సహించేంది లేదని ఆయన హెచ్చరించారు. ఆలయ పరిధిలో అత్యాచారం జరిగిందని తప్పుడు ప్రకటనలు చేసినందునే రేవంత్‌రెడ్డిపై తాను పోలీసులు ఫిర్యాదు చేశాని విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

## గణేశ నిమజ్జనాలు క్రీడామైదానాల్లో వద్దు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** నగరంలో గణేష్ నిమజ్జనాలను క్రీడామైదానాల్లో చేసేందుకునప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఇది మంచి పద్దతి కాదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిమజ్జనాలు చేస్తే క్రీడాకారులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. అంబర్‌పేట బతుకమ్మకుంట కబ్జా అయిందన్నారు. ఇది ప్రభుత్వానికి పట్టం లేదన్నారు. అన్ని కార్యక్రమాలను 15 రోజులు తరువాత చేసుకోవాలని, ఈ 15 రోజులు క్రీడాకారులు ఏంచేయాలంటూ ప్రశ్నించారు. నగరం చుట్టు పక్కల ఉన్న చెరువులలో నిమజ్జన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రచారం కావాలంతే అన్నారు. నగరం చుట్టుపక్కల ఉన్న చెరువులు పునరుద్దరణ చేయాలన్నారు. రామంతాపూర్ చెరువును బాగు చేయాలన్నారు. గ్రామాల నుంచి వచ్చే వినాయకులను నగరంలో అనుమతించరాదన్నారు. బతుకమ్మ కుంట కబ్జా చేసే వారికి ఫేవర్ చేస్తున్నాని, డిపిఏంచేస్తున్నారని ప్రశ్నించారు. క్రీడి మైదానంలో కార్యక్రమాలు నిర్వహిస్తే నేనే అడ్డుకుంటా అన్నారు. నక్రీడా రంగానికి ప్రోత్సాహం మేము కలిపిస్తే మీరు చెడగొడుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు ఎందుకు ఉన్నారో తెలియదన్నారు. కోర్టు ఆర్డర్ ఉందనిచెప్పున్నారు, పిల్లలు ఏం కావాలని ప్రశ్నించారు.

## నడ్డా చెప్పలు మోసే గులాం ఎవరు?

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బిజెపి నేతలపై రాష్ట్ర మంత్రి కెటిఆర్ సెటైర్‌లు వేశారు. శనివారం బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా రాష్ట్రానికి రానున్నారు. ఈనేపథ్యంలో జెపి నడ్డా చెప్పులు మోసే గులామ్ ఎవరు అంటూ మంత్రి కెటిఆర్ ట్విట్టర్‌వేదికగా ఒక ప్రశ్నను సంధించారు. దీనికి తీవ్రమైన పోటీ ఉంటుందని ఖచ్చితంగా చెబుతున్నానంటూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. గత కొద్ది రోజుల క్రితం అమిత్‌షాకు బండి సంజయ్ చెప్పులు అందించిన సన్నివేశాన్ని గుర్తు చేస్తూ, ఈరోజు కూడా అదే సీన్ రిపీట్ అవుతుందని ఊహిస్తున్నాను అంతేనా పాప్ క్విజ్ కూడా నిర్వహించారు.

# మతాల పేరుతో కొట్టుకోమని ఏ దేవుడు చెప్పాడు?

- అసలు దేనిమీద దృష్టి పెట్టాలి, దేనిమీద చర్చించాలి?
- పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను విడుదల చేసిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27:** పెరుగుతున్న గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలపై చర్చకు రమ్మంటే ముందుకు రాని బిజెపి నేతలు మత కల్లోలాలు ప్రేరేపించడానికి మాత్రం కాలుదువ్వుతున్నారని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధ్వజమెత్తారు. దేశంలో, రాష్ట్రంలో మత విద్వేషాలను సృష్టిస్తున్న నాయకులపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ దేవుడు చెప్పిండు... తన్నుకు చావండని కెటిఆర్ ప్రశ్నించారు. శనివారంనాడు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను మంత్రులు కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ పేద ప్రజలకు కనీస అవసరాలను కల్పించడంలో పోటీ పడాలే కానీ ఘర్షణలు సృష్టించడంలో కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్థం కాని విషయం ఏంటంటే... ఏ దేవుడు చెప్పున్నాడు తన్నుకు చావండని, ఏ మతం దేవుడైనా చెప్పిండా?' అని ప్రశ్నించారు. కృష్ణుడు చెప్పిండా? రాముడు చెప్పిండా? యేసుక్రీస్తు చెప్పిండా? అల్లా చెప్పిండా? నా మనుషులను పంపిస్తున్న భూమి మీదకు ఒకరికొకరు తన్నుకు చావండి... ఎవరి దేవుడు గొప్ప అనే కాంపిటీషన్ పెట్టుకొని తన్నుకు చావండి అని చెప్పండా? అని కెటిఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎందుకు కొట్లాడుతున్నాం. ఎవరి కోసం కోట్లాడుతున్నాం. ఏ కారణం చేత కోట్లాడుతున్నాం. మనం దేని మీద దృష్టి పెట్టాలి. అసలు మనం దేని మీద పని చేస్తున్నాం, ఈ దేశంలో నీళ్లు లేవని ఒకరు ఏడుస్తుంటే... తిండి లేక చస్తుంటే, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇంటికి నిన్నగాక మొన్న కరెంట్ వస్తే.... దాని మీద మనకు సోయి లేదు. ఏ దేవుడు గొప్ప? అని ప్రశ్నించుకుంటున్నారు. నన్ను అడిగితే మా అమ్మ గొప్ప అని చెబుతాను. ఎవరి అమ్మ గొప్పది అని కాంపిటీషన్‌కు అర్థముందా? ఎవరి అమ్మ గొప్ప? ఎవరి దేవుడు గొప్ప? అనే ప్రశ్నకు సమాధానం దొరుకుతుందా? అవకాశం ఉందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. మతాల మీద పడి మనం ఎక్కడ్నో పోతున్నాం.

### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుతనిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 128.19 | 42,500 | 42,500 |
| నారాయణపూర్ | 37.64 | 37.17 | 40,000 | 47,040 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 19,231 | 15,441 |
| జూరాల | 9.66 | 9.23 | 98,000 | 1,12,282 |
| తుంగభద్ర | 105.86 | 104.62 | 85,326 | 85,,326 |
| శ్రీశైలం | 215.81 | 214.36 | 1,60,459 | 1,39,896 |
| నాగార్జునసాగర్ | 312.05 | 312.05 | 1,31,091 | 1,31,094 |
| మూసీ | 4.46 | 3.75 | 1,963 | 0 |
| పులిచింతల | 45.77 | 38.93 | 88,744 | 88,744 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 101.17 | 14,311 | 6,989 |
| సింగూరు | 29.91 | 28.75 | 590 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.50 | 0 | 2,598 |
| శ్రీరామసాగర్ | 90.31 | 84.81 | 29,865 | 9,970 |
| మధ్యమానేరు | 27.50 | 20.34 | 453 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 21.14 | 200 | 2,793 |
| కడెం | 7.60 | 6.63 | 1,015 | 886 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 17.51 | 9,468 | 9,468 |

## 'అడవిదొంగ' చూస్తూ ఆపరేషన్ చేయించుకున్న రోగికి అభినందనలు

- రోగిని పరామర్శించేందుకు గాంధీ ఆస్పత్రికి రానున్న మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్ (సికిందరాబాద్), ఆగస్టు 27, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో జరిగిన అరుదైన ఆపరేషన్ పట్ల ప్రముఖ సినీహీరో మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. యాదాద్రి జిల్లాకు చెందిన మహిళా రోగి (60) మెదడులోంచి అవేక్ క్రేనియాటోమి (స్పృహలో ఉండగానే జరిపే ఆపరేషన్) ఆపరేషన్ జరిపారు. సర్జరీ చేస్తుండగా పూర్తి స్థాయిలో రోగి స్పృహలో ఉంచేందుకు డాక్టర్‌లు రోగికి ప్రశ్నలు వేస్తూ మాట్లాడిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో రోగితో నీకు ఏ సినిమా హీరో అంటే ఇష్టం, ఏ సినిమా అంటే ఇష్టం అంటూ ప్రశ్నలు అడిగారు. తనకు చిరంజీవి అంటే ఇష్టమని, అడవిదొంగ సినిమా అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. వెంటనే డాక్టర్లు ట్యాబ్‌లో అడవిదొంగ సినిమాను చూపిస్తూ సర్జరీ విజయవంతంగా పూర్తిచేశారు. కాగా పత్రికలలో వచ్చిన వార్తలను చదివి అబ్బురపడిన మెగాస్టార్ చిరంజీవి తన పిఆర్‌ఒ ఆనంద్‌ను పూర్తి వివరాలు తెలుసు కోడానికి గాంధీ హాస్పిటల్‌కు పంపించారు. ఆయన వైద్యులు, సూపరింటెం డెంట్ రాజా రావును కలిసి పూర్తి వివరాలు సేకరించారు. రోగికి చిరంజీవి పట్ల ఉన్న అభిమానాన్ని రోగి తెలుపు తుండగా విడియో తీసి అప్పటి కప్పుడే చిరంజీవికి పంపారు. భావోద్వేగానికి లోనైన చిరంజీవి మహిళా రోగిని పరామర్శించేందుకు గాంధీ హాస్పిటల్‌ను సందర్శించ నున్నట్లు పిఆర్‌ఒ ఆనంద్ సూపరింటెండెంట్ రాజారావుకు తెలిపారు.



వైద్యులను కలిసిన మెగాస్టార్ చిరంజీవి పిఆర్‌ఒ ఆనంద్

## రామగుండంలో ఉద్యోగ అమ్మకాలు!

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజ్‌ఠాకూర్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రామంగుండంలో ఉద్యోగాలు అమ్మకాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ సీనియర్ నేత రాజ్‌ఠాగూర్ ద్వజమెత్తారు. భూముల అమ్మకాలు, భూడిద అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి సంబందించిన కుంభకోణం జరిగిందిని, దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నా చావుతోనైనా అందరికి న్యాయం జరుగుతుందని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. శాసనసభ్యుడి మూలంగా నిండు ప్రాణం పోయిందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకుని వెల్లినా ప్రయోజనం లేదన్నారు. ఈ విషయంలో పీపుల్స్ వార్ హెచ్చరించిందన్నారు. ఈ విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకుని వెళ్తామని, ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే ఛలో హైదరాబాద్‌తో ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. రూ.50కోట్లు ప్రభుత్వానికి లెక్క కాదని, స్థానిక ఎమ్మెల్యే చందర్ పేరుతో మంత్రి కెటిఆర్ ప్రస్తావిస్తారని, ఈ విషయంలో మంత్రి కెటిఆర్ చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు.

## రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి జరిగిన కుంభకోణంలో సమగ్ర విచారణ జరిపించాలని పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఉద్యోగం, కోల్పోయిన హరీష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. 700 మందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాముగుండం ఎరువుల ఫ్యాక్టరీ మూసేసిన సమయంలో కాంగ్రెస్ కృషితోనే మళ్లీ తెరిపించామన్నారు. ఎమ్మెల్యే చందర్ అక్రమాల మూలంగా నిండు నప్రాణం పోతుందన్నారు. దీనిని ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామన్నారు. దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు ఈ విషయంలో పోరాటం చేస్తూ ఆందోళన కారులకు మద్దతు ప్రకటించిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌ను, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీను, మేడిపల్లి సత్యంలను అరెస్టు చేయడం దారుణం అని, వారిని వెంటనే విడుదల చేయాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణ రక్షణకు మట్టి వినాయకులను పూజించండి

### సర్కిళ్ల వారీగా పంపిణీ కార్యక్రమాలు: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ హితం కోరి జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో మూడు లక్షల మట్టి గణేష్ ప్రతిమలను జోనల్ వారిగా పంపిణీ చేయడం కోసం సిద్ధం చేయడం జరిగిందని మేయర్ గద్వాల విజయ లక్ష్మి అన్నారు. మట్టి విగ్రహాలను శనివారం నుంచి సర్కిళ్ల వారీగా పంపిణీ కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రజల కోరిక మేరకు గణేశ ప్రతిమలను మరో లక్ష ప్రతిమలను సిద్ధం చేసి ప్రజలను ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌లను ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు.

ఆగస్టు 31వ తేది నుంచి సెప్టెంబరు 9వ తేది వరకు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులకే పూజించాలని నగర మేయర్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండలాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

**మంచి నీటి సరఫరా, సివరేజీ నిర్వహణపై దృష్టి సారించాలి**

ఈనెల 31వ తేదీ నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంచినీటి సరఫరా, సివరేజీ నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని జలమండలి ఎండి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. శనివారం జలమండలి అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడానికి ముందే సివరేజీ ముందస్తు నిర్వహణ చర్యలు పూర్తిచేయాలన్నారు. సివరేజ్ సమస్యల తలెత్తకుండా చూడాలన్నారు. ఎయిర్‌టెక్ మిషన్‌లను రెండు షిఫ్టులలో ఉంచాలన్నారు. మ్యాన్‌హోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉచితంగా తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## మునుగోడు బరిలో వైఎస్సార్‌టిపి కాంగ్రెస్ రెబల్స్‌పై కన్ను?

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో వైస్సాఆర్ తెలంగాణ పార్టీ పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ ఎన్నిక ద్వారా రాష్ట్రంలో తమ ఉనికిని చాటుకోవడంతోపాటు పరిస్థితులను అంచనా వేసేందుకు రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. అయితే ఈ ఎన్నికల్లో బిసి అభ్యర్థిని పోటీలో ఉంచేందుకు పార్టీ కసరత్తు చేస్తుంది. మునుగోడు ఉప ఎన్నికపై హోరాహోరి జరుగుతున్న నేపథ్యంలో బలమైన బిసి అభ్యర్థిని నిలుపడం ద్వారా తమ ఉనికిని చాటుకోనుంది. అయితే ఈ మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించి భంగపడిన వ్యక్తిని తమ పార్టీలోకి చేర్చుకుని పోటీకి నిలుపాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే బలమైన అభ్యర్థి కోసం అంతర్గత కమిటీ సైతం వేసినట్లు తెలిసింది. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ పోటీ చేస్తే ఎవరికి ఓట్లు చీలుతాయన్నది నప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## అంగన్‌వాడీ సిబ్బందికి పదోన్నతి కల్పించాలి


### కమిషనర్ దివ్యకు ప్రతినిధి బృందం వినతిపత్రం

### పదోన్నతుల్లో 50 శాతం కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలకు పదోన్నతి కల్పించాలనే డిమాండ్ తెరముందుకు వచ్చింది. ఏళ్ల తరబడి అంగన్వాడీల్లో పనిచేస్తున్నా పదోన్నతులు లేక పోవడంతో వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ వర్కర్లకు సంబంధించిన ప్రతినిధి బృందం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్యను కలిసి వినతి పత్రం సమర్పించింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 5,111 అంగన్వాడీ పోస్టుల భర్తీలో 5 సంవత్సరాల అనుభవం కలిగిన ఆయాలను పదోన్నతిపై భర్తీ చేయాలని విజ్ఞప్తి చేసింది. అలాగే అంగన్వాడీ టీచర్లను గ్రేడ్ 2 సూపర్‌వైజర్లగా పదోన్నతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రతినిధి బృందం కమిషనర్‌ను కోరింది. వీటికి సంబంధించి వినతి పత్రం సమర్పించింది. కాగా అంగన్వాడీ ఉద్యోగుల భర్తీకి సంబంధించి వివిధ అర్హతలను మార్చుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా విద్య, వయస్సు తదితర అర్హతల్లో మార్పులు చేసింది.

విద్యా అర్హతలను పెంచడంతో పాటు, వయో పరిమితిని తగ్గించింది. ఇప్పటి వరకూ 10వ తరగతి విద్యార్హత ఆధారంగా అంగన్వాడీ టీచర్, వర్కర్ (ఆయా) పోస్టులను భర్తీ చేస్తున్నారు. అయితే కేంద్రం తీసుకున్న నిర్ణయం మేరకు ఇక నుండి ఇంటర్ విద్యార్హత తప్పనిసరిగా ఉండేలా మార్పు చేసింది. అలాగే వయోపరిమితికి సంబంధించి ఇంత వరకూ కనీసం 21 సంవత్సరాలు ఉండాలన్న నిబంధన ఉంది. అలాగే 35 ఏళ్ల వయస్సు వరకూ గరిష్ట వయోపరిమితికి అవకాశం ఉంది.

అయితే మారిన అర్హతల ప్రకారం ఇక నుండి కనీస వయోపరిమితిని 18 ఏళ్లకు తగ్గించింది. అంతేకాకుండా అంగన్వాడీ ఉద్యోగాల్లోని వారికి ఇంత వరకూ పదవీ విరమణ వయస్సు అనేది ఇప్పటి వరకూ లేకుండా ఉంది. ఇక నుండి 65 ఏళ్ల వయస్సు మించకుండా ఉండాలని స్పష్టం చేసింది. పదవీ విరమణ వయస్సు విషయంలో రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, అయితే ఇది 65 ఏళ్లకు మించకుండా చూసు కోవాల్సి ఉంటుంది. అదేవిధంగా అంగన్వాడీ టీచర్ల నియామకాల్లో సగం ఉద్యోగాలను ఆయాలుగా ఐదేళ్ల పాటు పనిచేసిన వారితో భర్తీ చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా అంగన్వాడీ సూపర్ వైజర్ పోస్టులకు సంబంధించి భర్తీ చేసే సమయంలో 50 శాతం పోస్టులను ఐదేళ్ల పాటు అనుభవం ఉన్న టీచర్లతో భర్తీ చేసేలా మార్పులు తీసుకువచ్చింది. అంగన్వాడీ ఉద్యోగులను పార్ట్ టైమ్ ఉద్యోగులా పరిగణిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అంగన్‌వాడీ సిబ్బంది ప్రతినిధి బృందం కమిషనర్‌ను కలవడం విశేషం.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న భూమేష్, శ్రీనివాస్ తదితరులు

## సుంకరి వ్యవస్థను పాతపద్ధతిలోనే కొనసాగించాలి

### సుంకరి ఇస్సాదారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పిట్టల భూమేష్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సుంకరి వ్యవస్థను పాతపద్ధతి (వాటాబంది)లోనే కొనసాగించాలని సుంకరి ఇస్సాదారుల ఫోరం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడ్‌హక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పిట్టల భూమేష్, కో కన్వీనర్ నీరటి శ్రీనివాసులు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం వాటాబంది పద్ధతి ద్వారా సుంకి దారులను నియమించిందని తెలిపారు. ఈవిధానంతో కుటుంబ పెద్దపట్టేదారుగా ఉంటూ తమ వారసులు, సోదరులు ఇస్సాదారులుగా విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగించేవారని అన్నారు. ఈపద్ధతిని 2005లో అప్పటిప్రభుత్వం జీవో ఎంస్ నెంబర్ 1845ద్వారా వాటాబంధిని తీసేసి అదేసమయంలో విలేజ్ అసిస్టెంట్ సర్వీస్ నిబంధనలను తెచ్చిందన్నారు. దీంతో ఆసమయంలో పట్టేదారులగా విధులు నిర్వహిస్తున్న వారిని విధుల్లోకి తీసుకుని ఇస్సాదారులను గాలికి వదిలేసిందన్నారు. అయితే 2014 వరకు పట్టేదారులు ఇస్సాదారులకు వాటా ఇచ్చారని తదనంతరం గొడవలకు దిగుతున్నారన్నారు.

ఈవిషయంపై టిఆర్ఎస్ ప్రభుత్వానికి గతంలోనే వినతిపత్రం ఇచ్చామని మంత్రి కెటిఆర్‌ను కూడా సిరిసిల్లలో కలిశామన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఈవిషయంపై కలుగజేసుకుని వాటాబంధి పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# ఒయు సమస్యలు పరిష్కరిస్తాం

- ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యా పకుల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి కేటీఆర్ హామి నిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోషియేషన్(ఔటా) ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రొ. సూర్య ధనుంజయ్ ఫ్యానల్ ప్రొఫెసర్లు శనివారం మంత్రి కెటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఓ.యూ అధ్యాపకులు ఎదుర్కొంటున్న దీర్ఘ కాలికంగా ఉన్న పలు సమస్యలను మంత్రికి వివరించారు. ముఖ్యంగా సీపీఎస్ అమలు, పెన్షన్, అధ్యాపకుల పదవీ విరమణ పెంపు, హెల్త్‌కార్డుల జారీ, యూజీసీ వన్ టైం సీఏఎస్ లాంటిల సమస్యలను పరిష్కరించాల్సి ంచవలసిందిగా మంత్రి కేటీఆర్‌కు ప్యానెల్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని, అధ్యాపకుల పూర్వ అనుభవాన్ని, పరిశోధనలను సర్వీలో పరిగణిలోకి తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు ప్యానెల్ సభ్యులు పేర్కొన్నారు. ప్రొ.ధనుంజయ్ ప్యానెల్ ఎన్నికల్లో గెలిచి తమ వద్దకు రావాలని కోరినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ టీచర్స్ ఆసోషియేషన్ ఔటా ప్యానెల్ ప్రసిడెంట్ ప్రొ.సూర్యదనంజయ్, వైస్ ప్రసిడెంట్ గడ్డం మల్లేశం, మహిళా విభాగం వైస్ ప్రసిడెంట్ ప్రొ. సరస్వతమ్మ రెడ్డి, జనరల్ సెక్రటరీ డా. సిహెచ్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రొ.శశికాంత్ కులకర్ణి, జాయింట్ సెక్రటరీ డా. ఎం.రాధా కృష్ణ, కోషాదికారి డా. చలమల్ల వెంకటేశ్వర్లు, డా. సాధన, డా. బి.రవీందర్‌రెడ్డి, డా. బి.శ్రీనివాస్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



ఒయు సమస్యలను మంత్రి కెటిఆర్‌కు వివరిస్తున్న ప్రొఫెసర్లు

# తొలిమ్యాచ్‌లో అఫ్ఘాన్లదే విక్టరీ




## ఎనిమిది వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘనవిజయం

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఫజల్‌హక్ ఫరూఖీ

**దుబాయి:** ఆసియాకప్ 2022 టోర్నీ సంచలన ప్రదర్శనతో షురూ అయింది. దుబాయ్ వేదికగా జరిగిన టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు శ్రీలంకపై ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా టోర్నీలో శుభారంభంచేసింది. గ్రూప్‌బిలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో శ్రీలంకను ముప్పు తిప్పలు పెట్టిన ఆఫ్ఘనిస్తాన్ అద్భుత విజయం అందుకుంది. 106 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘన్ కేవలం 10.1 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి 106 పరుగులుచేసి విజయం సాధించింది. ఆఫ్ఘన్ ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ 18 బంతుల్లో 40 పరుగులుచేసారు. మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లు సాధించాడు. హజ్రతుల్లా జజాయ్ 28 బంతుల్లో 37 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఓపెనర్లు శుభారంభం అందచేసారు. వీరిద్దరూ దొరికిన బంతిని దొరికినట్లుగా బౌండరీకి తరలించారు. ఫలితంగా ఆఫ్ఘన్ స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఆఫ్ఘన్ ఓపెనర్లు బ్యాటింగ్‌చేసిన తర్వాత ఈపిచ్ పైనేనా శ్రీలంక ఆడింది అన్న అనుమానం కలుగుతుంది. హజ్రతుల్లా,దుర్బాజ్ తొలి వికెట్‌కు కేవలం 6.1 ఓవర్లలోనే 83 పరుగులుచేసారు. అయితే గుర్బాజ్ భారీ షాట్‌కు ప్రయత్నించి బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాతజద్రాన్ 15పరుగులతోకలిసి హజ్రతుల్లా ఆఫ్ఘాన్‌ను గెలిపించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక జట్టు 19.4 ఓవర్లలో 105 పరుగులకు ఆలౌట్ అయింది. శ్రీలంక తరపున భానుక రాజపక్స 29 బంతుల్లో 38 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు ఒక సిక్స్‌తో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. చివరిలో చిమక కరుణరత్నే 38 బంతుల్లో 31 పరుగులుచేసాడు. మూడుఫోర్లు ఒక సిక్స్‌తో నిలబడటంతో శ్రీలంక వందపరుగుల మార్కును అందుకోగలిగింది. ఫరూఖీ మూడు వికెట్లు తీసాడు. నవీన్ ఉల్‌హక్, మహ్మద్ నబీ చెరో రెండు వికెట్లు తీసాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు తొలి ఓవర్‌లోనే భారీ షాక్ తగిలింది. మొదటి ఓవర్ వేయడానికి వచ్చిన ఫరూఖీ ఆ ఓవర్‌చివరి రెండు బంతులకు కుశాల్‌మెండీస్ రెండు, చరిత్ అసలంకలను వరుసగా ఔట్‌చేసాడు. మరో ఎండ్‌లో బౌలింగ్‌కు దిగిన నవీన్ ఉల్‌హక్‌కూడా పాతుమ్ నిస్సంకను మూడు పరుగులకే ఔట్‌చేసాడు. దాంతో శ్రీలంక ఐదు పరుగులకే టాపార్డర్ వికెట్లను కోల్పోయింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన భానుక రాజపక్స, దనుష్క గుణతిలకలు జట్టును ఆదుకునే ప్రయత్నం చేసారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 45 పరుగులు జోడించారు. అయితే బౌలింగ్‌కు వచ్చిన ముజీబ్ ఉర్ రహ్మాన్ గుణతిలకను పెవిలియన్‌కు చేర్చాడు. కాసేపటికే హసరంగ రెండు, అనవసర పరుగు కోసం ప్రయత్నించి భానుక రాజపక్స రనౌట్ అయ్యాడు. ఆ తర్వాతకూడా వికెట్లు పడటంతో శ్రీలంక 75 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయింది. 100కూడా చేస్తుందా లేదా అనే తరుణంలో చమికకరుణరత్నే పోరాడటంతో శ్రీలంక 100 మార్కును చేరుకోగలిగింది.



## పేదరికంనుంచి పవర్‌లిఫ్టింగ్‌లోకి

### ఇళ్లలోపనులుచేసే మహిళకు గోల్డ్‌మెడల్

**కోయంబత్తూరు:** ప్రతిభతో వెలుగులోకి రానివారిని మట్టిలో మాణిక్యాలంటారు పెద్దలు. అలాంటి వ్యక్తే కోయంబత్తూరు కునియముత్తూరుసమీపంలో ఉన్న రామానుజనగర్‌లోని మాసిలామణి. ఆమెకు దర్శిని, ధరణి అనే ఇద్దరుకూతులున్నారు. భర్త రమేష్ కూలిపనులుచేస్తేమాసిలామణి రెండిళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని లాక్కొస్తున్నారు. ఇళ్లలోపనిచేసే మాసిలామణి పనితీరునచ్చి ఆమెకు అద్దెభారం లేకుండా ఇంటిని కూడా ఏర్పాటుచేసారు. లావు తగ్గేందుకు జిమ్‌కువెళ్లిన మాసిలామణి పవర్‌లిఫ్టింగ్‌పై ఫోకస్‌పెట్టింది. జిమ్ ఓనర్ శివకుమార్ ఆసియా గోల్డ్‌మెడలిస్టు. ఇంటియజమాని సలహాతో శికుమార్‌జిమ్‌లో చేరిన మాసిలామణి కొద్దిరోజుల్లోనే తన కూతురును కూడా జిమ్‌లో చేర్పించింది. పవర్‌లిఫ్టింగ్ సామగ్రి సులువుగా ఎత్తుతూ ఉన్న వీరిద్దరికి పవర్‌లిఫ్టింగ్‌మెళుకువలు ఉచితంగానే నేర్పించాడు. కోచ్‌స్ఫూర్తితోనే ఈ తల్లికూతుళ్లు ఇద్దరూ తమిళనాడు పవర్‌లిఫ్టింగ్ సంఘం రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మాసిలామణి 63 కిలోల విభాగంలో 77.5 కిలోలు బరువుని అవలీలగా ఎత్తి గోల్డ్‌సాధించింది. 17 ఏళ్ల ధరణి 47 కిలోల విభాగంలో 72.5 కిలోలు బరువు ఎత్తి కాంస్యపతకం సాధించింది. కడుపేదరికంనుంచి ఉద్భవించిన ఈ మాణిక్యాలు ఇపుడు వచ్చేనెల 14నుంచి 19వరకూ చెన్నైలో జరిగే తమిళనాడు పవర్‌లిఫ్టింగ్ అసోసియేసన్‌పోటీల్లో పతకాలకోసం అహరహం శ్రమిస్తుండటం విశేషం. ఒకప్పుడు వారిని చూసిన నవ్వినవాళ్లే ఇపుడు ముక్కున వేలేసుకుంటున్నారు.

## బ్రేక్‌లో బ్యాట్‌ను కూడా టచ్‌చేయని కోహ్లీ!



**దుబాయి:** భారత్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ఫామ్‌కోల్పోయి ఆసియాకప్‌తో మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని అందరూ ఎదురుచూస్తున్నాడు. 2019 నవంబరునుంచి సెంచరీకోసం కోహ్లీ ఫాన్స్ ఎంతో ఆశతో చూస్తున్నారు. గడచిన మూడేళ్లుగా కోల్పోయిన ఫామ్‌ను ఆసియాకప్‌తో మళ్లీ అందుకోవాలని కోహ్లీకూడా పటిష్టమైన ప్రాక్టీస్ చేసాడు. పాక్ మ్యాచ్‌తో మళ్లీ మైదానంలోకి వస్తున్నాడు. ఈ బ్రేక్ టైమ్‌లో కనీసం బ్యాట్‌నికూడా తాను టచ్‌చేయలేదని కోహ్లీ తాజాగా గుర్తుచేసుకున్నాడు. ఈ పదేళ్లలో తొలిసారి ఒకనెలపాటు తాను కనీసం బ్యాట్‌ను కూడా టచ్‌చేయలేదని చెప్పాడు. తాను ఫామ్‌లోకి వచ్చేందుకు ఫేక్‌గా ప్రయత్నిస్తున్నానేమోననిపించింది. కానీ అలాంటిదేమీ లేదని నన్నునేను సమర్థించుకున్నానని అన్నాడు. తనవరకూ తాను సక్రమంగానే ప్రయత్నిస్తున్నట్లు చెప్పాడు. కానీ నాశరీరం ఇక చాలు ఆపు అని చెప్పిందని, అయితే నా మనసు మాత్రం కాస్త విశ్రాంతి తీసుకుని రీఎంట్రీ ఇవ్వాలనిచెప్పిందని కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. జులైలో ముగిసిన ఇంగ్లండ్‌పర్యటనలో కూడా కనీసం ఒక్క అర్థసెంచరీకూడా చేయలేదు. ఒకటెస్టు, రెండు టి20లు రెండు వన్డేల్లో కలిపి మొత్తం 76 పరుగులేచేసాడు. దీనితో కోహ్లీ కొన్నిరోజులు ఆటకు దూరంగా ఉండి మళ్లీ రీఎంట్రీ ఇవ్వాలనిసూచించారు. ఆప్రకారమే ఇపుడు ఆసియాకప్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నాడు.

## చాహల్ కపుల్‌పై పుకార్లు ఎవరివి?

### మీడియాను వేలెత్తి ప్రశ్నించిన రోహిత్



**అబుదాబి:** యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ కొద్దిరోజులుగా వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఈ వార్తలపై తాజాగా భారత్‌కెప్టెన్ రోహిత్‌శర్మకూడా స్పందించాడు. చాహల్ ధనశ్రీవర్మ విడిపోతున్నా రంటూ వదంతులు పుట్టించినవారెవ రంటూ ఆరాతీసాడు. ఈ విషయంపై నేరుగా జర్నలిస్టులనే నిలదీశాడు. బతావో కౌన్‌హై అంటూ ప్రశ్నించాడు. ఆ సమయంలో చాహల్ ఆతని పక్కనే ఉన్నాడు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోప్రాక్టీస్ సందర్భంగా ఈసంఘటన జరిగింది. గ్రౌండ్‌లో రోహిత్, చాహల్, ఫిజియో థెరపిస్టు ఉండటాన్ని చూసిన కొందరు భారత మీడియా ప్రతినిదులు వారిని చుట్టుముట్టారు. భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌కోసం ఎలా సన్నద్ధం అవుతున్నారంటూ ప్రశ్నించారు. రోహిత్ బదులివ్వలేదు కానీ ఎదురుప్రశ్నలువేసాడు. చాహల్ ధనశ్రీవర్మ వ్యక్తిగత జీవితంపై పుకార్లు పుట్టించింది ఎవరంటూ నిలదీసాడు. వేలు ఎత్తిమరీ ప్రశ్నించాడు. ఈ ఘటనతో విలేకరుల బిత్తరపోయారు. ఆవదంతులు పుట్టించిన జర్నలిస్టు ఇక్కడే ఉన్నాండంటూ తోటి వాళ్ల జవాబివ్వడం కూడా విడియోలో రికార్డు అయింద.ఇ ఇతనే పోస్టుచేశాడంటూ ఓ జర్నలిస్టు గురించి చెప్పవడం వినిపించింది. దీనితో ఆతడు తానేమీచేయలేదని, అలాంటిపోస్టులేవీ షేర్‌చేయలేదంటూ సమాధానం ఇచ్చాడు. కొద్దిసేపటి తర్వాత జర్నలిస్టులతో ఆసియాకప్‌విశేషాలేమీ చెప్పకుండానే ముగ్గురు వెళ్లిపోయారు.

## గాయంతో మరో పాక్‌పేసర్ టోర్నీకి దూరం



**దుబాయి:** ఆసియాకప్2022కోసం ప్రకటించిన పాకిస్థాన్ జట్టులో వారం వ్యవధిలోనే రెండో మార్పు జరిగింది. తొలుత అగ్రశ్రేణి ఫాస్ట్‌బౌలర్ షాహీన్ ఆఫ్రిది మోకాలి గాయం కారణంగా టోర్నీకి దూరంకాగా ఇపుడుమరో పేసర్ మహ్మద్ వసీమ్ కూడా గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. పాకిస్థాన్ తన మొదాటి మ్యాచ్‌లోనే భారత్‌తో ఆదివారం రాత్రి దుబాయ్‌లో 7.30 గంటలకు తలపడుతోంది. భారత్‌తో పోరు ముంగిట ఇలా వరుసగా బౌలర్లు జట్టుకు దూరం కావడం ఇపుడు పాకిస్థాన్ టీమ్‌కు ఖంగారు పెంచుతోంది. వసీమ్ దుబాయి ప్రాక్టీస్ మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ గాయపడ్డాడు. బంతి విసిరిన తర్వాత ఆతనికి వెన్నునొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎంఆర్‌ఐ స్కాన్‌తీసిన వైద్యులు గాయం తీవ్రత కారలింగా ఆసియాకప్‌కి దూరంగా ఉండాలని సూచించినట్లు పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు తెలిపింది. దాంతో 21 ఏళ్ల మహ్మద్ వసీమ్‌ని పాక్‌టీమ్‌నుంచి తప్పించారు. ఇప్పటివరకూ 8 వన్డేలు, 11 టి20లు ఆడాడు. ఇపుడు వసీమ్ స్థానంలో మరో పేసర్ హసన్ ఆలీకి పిలుపు వచ్చింది. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు ఇప్పటివరకూ 14 మ్యాచ్‌ల్లో పోటీపడి ఎనిమిది మ్యాచ్‌ల్లో భారత్ గెలిచింది. పాక్ ఐదు మ్యాచ్‌లు గెలిస్తే ఒక మ్యాచ్‌ఫలితం రాలేదు.

## రూ.2లక్షల కోట్లకుపైగా అదానీ అప్పులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ప్రపంచంలో నాలుగో, భారత దేశంలో అత్యంత సంపన్నుడైన గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్‌పై డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. అదానీ గ్రూప్‌కు రూ.2.2 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని ఒక కథనంలో వెల్లడించారు. చాలా అప్పుల్లో ఉన్నప్పటికీ, సంస్థ నిరంతరం విస్తరిస్తుండడం విశేషం. అనేక ఇతర కంపెనీలను కొనుగోలు చేస్తోంది. ఇటీవల అదానీ గ్రూప్ నేతృత్వంలోని కంపెనీ ఎఎంజి మీడియా నెట్‌వర్క్ లిమిటెడ్ ఎన్‌డిటివిలో 29.18 శాతం వాటాను కొనుగోలు చేసిన సంగతి విదితమే. ఇలాంటి పరిస్థితుల్లో కంపెనీ తన విస్తరణను ఆపకపోతే ఆ సంస్థకు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చూడాలి. బిఎస్ఇ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, అదానీ గ్రూప్ మొత్తం మార్కెట్ విలువ రూ.19.47 లక్షల కోట్లతో భారతదేశంలో రెండవ అతిపెద్ద కంపెనీగా నిలిచింది. బిఎస్ఇలో జాబితా మేరకు 7 కంపెనీల మొత్తం మార్కెట్ టర్నోవర్‌ను జోడించడం ద్వారా ఈ డేటా విడుదల చేసింది. అదానీ గ్రూప్‌లో బిఎస్ఇలో నమోదు కానీ అనేక ఇతర కంపెనీలు కూడా ఉన్నాయి. భారతదేశం కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ కంపెనీ విస్తరించిన విషయం విదితమే. అదానీ గ్రూప్ గనులు, పవర్‌ప్లాంట్లు, విమానాశ్రయాలు, డేటా సెంటర్లు, ఓడరేవులు, రక్షణ రంగాలలో కూడా పనిచేస్తోంది. కంపెనీ ప్రస్తుతం పెట్రోకెమికల్స్, టెలికమ్యూనికేషన్స్, అల్యూమినియం ఉత్పత్తితో సహా తనకు అనుభవం లేని అనేక రంగాల్లోని అడుగుపెట్టింది. ఫిచ్ గ్రూప్‌కు చెందిన క్రెడిట్‌సైట్స్ నివేదిక ప్రకారం, అదానీ గ్రూప్ త్వరలో తన రుణాన్ని తగ్గించుకోకపోతే, దానిలోని చాలా కంపెనీలు డిఫాల్ట్ కావచ్చు. స్టాక్ మార్కెట్లో నమోదైన 7 కంపెనీల్లో 6 కంపెనీలకు రూ.2.2 లక్షల కోట్ల అప్పులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో రూ.0.35 లక్షల కోట్లు ప్రమోటర్ల నుంచి వివిధ సంస్థల నుంచి తీసుకోగా, రూ.0.21 లక్షల కోట్లు స్వల్పకాలిక రుణం తీసుకుంది. వీటిని కంపెనీ త్వరలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీ వ్ద దాదాపు రూ.0.27 లక్షల కోట్ల నగదు లేదా దానికి సమానమైన నగదు ఉంది. అంటే కంపెనీ నికర రుణం రూ.1.37 లక్షల కోట్లుగా తేల్చాయి.

## క్రూడాయిల్ ధరల పతనం



**ముంబై, ఆగస్టు 27:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 100.04 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 92.19 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. అయితే అనుకున్నట్లుగానే 100 డాలర్లను దాటేసింది. అక్కడే స్థిరంగా కొనసాగుతోంది. క్రితం ముగింపుతో పోలిస్తే శనివారం 2 నుంచి 3 శాతం మేర తగ్గుదల కనిపించింది. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వాహనదారులకు ఎలాంటి ఊరట కల్పించలేదు. ఈ పరిణామాలు వాహనదారుల్లో అసహనానికి గురిచేస్తోన్నాయి. ఢిల్లీలో పెట్రోల్ లీటరు ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62 గా నమోదైంది. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 తగ్గింది. డీజిల్ ధర రూ.97.28 నుంచి 94.28 రూపాయలకు దిగివచ్చింది. కోల్‌కతాలో రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో లీటరు పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38పైసలుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82 పైసలుగా నమోదైంది. పాట్నాలో లీటరు పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో లీటరు పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదైంది.

## రష్యా ఆయిల్‌పై నియంత్రణకు మా కూటమిలో చేరండి: అమెరికా

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** రష్యన్ ముడిచమురు రేటును నియంత్రించడం ద్వారా ఆ దేశ ఆదాయ మార్గాలను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్న కూటమిలో చేరాలంటూ భారత్‌పై అమెరికా ఒత్తిడి మరింత పెంచుతోంది. భారత్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన అమెరికా ఆర్థిక శాఖ సహాయమంత్రి వాలీ అడెయెమో, ప్రభుత్వ వర్గాలతో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలతో పాటు ఈ అంశంపైనా చర్చించారు. రష్యాచమురు రేట్లకు చెక్ పెట్టడమనేది, దేశీయంగా ఇంధన ధరలను తగ్గించుకోవాలన్న భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని వాలీ తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్‌కు తత్సంబంధ వివరాలు అందిస్తున్నామని, దీనిపై చర్చలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిన రష్యాను ఆర్థికంగా దిగ్బంధం చేసేందుకు అమెరికా తదితర దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగానే రష్యాకు కీలక ఆదాయవనరైన చమురు రేట్లను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకుపైగా పెరిగినప్పటికీ భారత్‌కు రష్యా డిస్కౌంట్ రేటుకే చమురును అందిస్తోంది. దీంతో రష్యా నుంచి భారతన చౌకగా చమురును కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌ను తమవైపు తిప్పుకునేందుకు అమెరికా యత్నిస్తోంది.



## రూ.870 కోట్ల కుంభకోణం, 27యేళ్ల జైలు, భారీ జరిమానా



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** దాదాపు 12యేళ్ల క్రితం జరిగిన ఓ పెద్ద కుంభకోణంలో కంపెనీలకు, వాటి డైరెక్టర్లకు కోర్టు కఠిన శిక్షలు విధించింది. అధిక రిటర్న్లు ఇస్తూ కుంభకోణంకు పాల్పడిన కేసులో రెండు కంపెనీల డైరెక్టర్లకు కోర్టు 27యేళ్ల జైలు శిక్ష విధించింది. కంపెనీలతో సహా డైరెక్టర్లకు దాదాపు 172 కోట్ల రూపాయల జరిమానా విధించింది. ఈ కుంభకోణంలో మొత్తం రూ.870 కోట్లు ప్రజలను మోసం చేసినట్లు సిబిఐ పేర్కొంది. ఈ కుంభకోణంలో ఫారెక్స్ ట్రేడింగ్ పేరుతో అధిక లాభాలు ఇప్పిస్తామంటూ ప్రజలను మభ్యపెట్టారు. సిబిఐ ఇచ్చిన సమాచారం ప్రకారం, తిరుప్పూర్‌లోని పాజీ మార్కెటింగ్ కంపెనీల డైరెక్టర్లు కె.మోహన్ రాజ్, కమలవల్లిలకు కోర్టు 27 యేళ్ల జైలు శిక్ష విధించింది తమిళనాడులోని కోయంబత్తూర్ కోర్టు. ఈ కేసులో ఇద్దరు డైరెక్టర్లలో ఒక్కొక్కరికి రూ.42.76 కోట్లు. 3 ప్రైవేట్ కంపెనీలకు ఒక్కొక్కరికి రూ.28.74 కోట్లు అంటే మొత్తం రూ.172 కోట్ల జరిమానా విధించారు. ఈ కేసులో నిందితులు నకిలీ స్కీమ్‌తో ప్రజలను రూ.870 కోట్ల మేర మోసగించినట్లు రుజువైందని ఏజెన్సీ పేర్కొంది. దోషులు జులై 2008, సెప్టెంబర్ 2009 మధ్య అనేక నకిలీ స్కీమ్‌ల ద్వారా పలువురి నుంచి డబ్బు వసూలు చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ రాబడితో వారిని ఆకర్షించారు. ఈ కేసులో ఫిర్యాదులు స్వీకరించిన సిబి 2011 జూన్‌లో కేసు నమోదు చేసింది. ఈ యేడాది అక్టోబర్‌లో ఏజెన్సీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ తర్వాత ట్రయల్ కోర్టు ఈ కేసులో నిందితులతో పాటు మూడు కంపెనీలను దోషులుగా నిర్ధారించింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |

# వాణిజ్యం

## తగ్గిన జ్యుయెల్లరీ ఎగుమతులు



**ముంబై, ఆగస్టు 27:** భారత్ రత్నాలు, ఆభరణాల ఎగుమతులు జులైలో స్వల్పంగా తగ్గాయి. రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి (జిజెఇపిసి) విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశం ఈ కాలంలో రూ.24,914 కోట్ల విలువైన రత్నాలు, ఆభరణాలను ఎగుమతి చేసింది. జిజెఇపిసి నివేదిక ప్రకారం 2021 ఇదే నెలలో ఈ విలువ రూ.25,158 కోట్లు అంటే 3,376 మిలియన్ డాలర్లు. ఇక ఏప్రిల్ నుంచి జులై మధ్య కాలంలో వీటి ఎగుమతుల పరిమాణం 11 శాతం పెరిగి 1,03,931 కోట్లకు అంటే 13,368 మిలియన్ డాలర్లకు చేరింది. కాగా ఒక్క కట్ అండ్ పాలిష్డ్ డైమండ్స్ స్థూల ఎగుమతులు 8శాతం పెరిగి 15,388 కోట్ల రూపాయలకు పెరిగాయి. ఇక ఏప్రిల్-జులై మధ్య వెండి ఆభరణాల ఎగుమతుల విలువ తొలి అంచనాల ప్రకారం 30శాతం పెరిగి రూ.8,232 కోట్లకు పెరిగింది.

## మూడేళ్లకే దేశమంతా 5జి నెట్‌వర్క్



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** అత్యంత వేగవంతమైన 5జి టెలికం సర్వీసులు వచ్చే రెండు, మూడేళ్లలో దాదాపు దేశమంతటా అందుబాటులోకి రాగలవని కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లో మొబైల్ సేవలు అత్యంత చౌకగా లభిస్తున్నాయని, 5జి వచ్చాక కూడా అదే ధోరణి కొనసాగగలదని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలోకి రూ.2.5-3 లక్షల కోట్ల పెట్టుబడులు రాగలవని అంచనా వేస్తున్నాం. ఉద్యోగాల కల్పనకు కూడా ఇది తోడ్పడుతుంది. వచ్చే రెండు,మూడేళ్లలో దేశ వ్యాప్తంగా చాలా ప్రాంతా ల్లో 5జి సేవలు అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నాం అని వైష్ణవ్ వివరించారు. టెలికం కంపెనీలు 5జికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడంలో నిమగ్న మయ్యాయని చెప్పారు. అక్టోబర్ కల్లా వీటిని ప్రవేశ పెట్టొచ్చని, ఆ తర్వాత అత్యంత వేగంగా విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేబుళ్లు, మొబైల్ టవర్ల ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియకు గతంలో 343 రోజుల పట్టేసేదని, సంస్కరణల ఊతంతో గతేడాది జులై నాటికి ఇది సగటున 16 రోజులకు తగ్గిందని ఆయన చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14